త్రిలోచన కవిరాజు

స్వర్గీయ రవీంద్రనాథ మైత్ర

రచితం

అనువాదం

చక్రపాణి

ప్రకాశకులు

యువ కార్యాలయం

తెనాలి, గుంటూరుజిల్లా.

1937

యు వా ను బం ధం

ఆరు అణాలు

లక్ష్మీ ప్రెస్, తెనాలి.

పరిచయము

ర[illegible] తండ్రి ప్రమథనాథ్ గుప్త. తల్లి ఉమాదేవి. 1891 సంవత్సరాన సెప్టెంబరులో [illegible]ప్రనాథ్ మైత్రి జన్మించాడు. రవివారంనాడు జన్మించడంవల్ల వీరి పేరు రవీంద్రనాథ్ అని పెట్టారు. రవీంద్రుడు చిన్నప్పటినుంచీ గొప్ప మేధావి. పుస్తకాలు అన్నీ రాకముందే రామాయణం చేతబట్టి [illegible] [illegible] చదివేవాడు. ఒత్తులు వచ్చినప్పుడు తల్లి నడిగి ఉచ్చారణ తెలుసుకొనేవాడు. ఒక్కసారి తెలుసుకొన్నది యిక మరచిపోయేవాడు కాదు — అంత జ్ఞాపకశక్తి. ఏడో యేటనే ప్రాథమిక విద్య పూర్తి చేశాడు.

మిడిల్ స్కూలులో చదివేటప్పుడు రవీంద్రుని అన్న ప్రకాశచంద్రుడికి మలేరియా వచ్చింది. చికిత్సకు కలకత్తా తీసుకొచ్చారు. తల్లితోపాటు రవీంద్రుడు కూడా కలకత్తా వచ్చాడు. కలకత్తా డాక్టర్ల సలహా ప్రకారం గాలిమార్పుకు కుటుంబం అంతా దేవఘర్ వెళ్లింది. అక్కడ ఏడుమాసాలు వుండవలసివచ్చింది. రవీంద్రుడు దేవఘర్ హైస్కూలులో చేరాడు. స్కూలు కొత్త. [illegible] కొత్త. సమయం స్వల్పం. అయినా [illegible] పరీక్షల్లో ఫస్టున ప్యాసయ్యాడు. రవీంద్రుని తండ్రికి మాస్టరుని పెట్టి చదువు చెప్పించటం అంటే ఎప్పుడు ఇష్టం ఉండేది కాదు. తానే స్వయంగా తన పిల్లలకేగాక పొరుగు పిల్లలకుకూడా చెపుతుండేవాడు. తండ్రి గుణం కొడుక్కుకూడా అబ్బింది.

అనేకమంది పిల్లలకు నిస్వార్థంగా చదువు చెప్పాడు.

దేవఘర్ ఛోటానాగపూరులోని ఒక కొండ ప్రదేశం. అచ్చట ప్రకృతి దృశ్యాలు చాలా రమణీయంగా ఉంటవి. దేవఘర్‌కు చుట్టూ సంథాలు మొదలైన ఆదిమజాతులవారు నివసిస్తూవుంటారు. అచ్చటనే బాలరవీంద్రునికి ప్రకృతితో పరిచయం అయింది. ఆదిమజాతుల సంపర్కము కూడా లభించింది. తన కర్మజీవితంలో చాలాభాగం రవీంద్రుడు యీ ఆదిమజాతుల సేవకే వినియోగించాడు.

దేవఘర్‌నుండి తిరిగి రవీంద్రుడు సయ్యద్‌పూర్ వచ్చాడు. ప్రకాశచంద్రుడు యిక్కడే చనిపోయాడు. తర్వాత తండ్రి పెన్షన్ తీసుకుని ఫజల్‌పూర్ వెళ్లాడు. రవీంద్రుడు అక్కడ హైస్కూలులో చేరాడు. అప్పుడే వంగవిభజన జరిగింది విభజనకు విరుద్ధంగా బెంగాలులో అంతటా ఆందోళన జరిగింది. బాలరవీంద్రుడుకూడా చుట్టుపట్ల గ్రామాలలో యితరవిద్యార్థులను వెంటబెట్టుకొని సభలుచేసీ, ఉపన్యాసాలు యిచ్చీ, రాష్ట్రీయ గీతాలు పాడీ, తన కర్తవ్యం నెరవేర్చుకున్నాడు. అప్పటినుండే రవీంద్రుని హృదయంలో సాహిత్యప్రేమా సమాజసేవాబీజాలూ నాటుకపోయినవి.

తల్లిపేరుతో రవీంద్రుడు యువకులకు 'ఉమా గ్రంథశాల' అని ఒక గ్రంథాలయం స్థాపించాడు. ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ వుండేవాడు. అతని

స్కూలు జీవితంలోనే మేఘదూత, కుమారసంభవం, భగవద్గీత, రవీంద్రనాథ టాకూరుగారి అనేక గ్రంథాలు చదివి వాటిలో చాలాభాగం కంఠస్థపరిచాడు కూడా. సంస్కృతంలో మంచి జ్ఞానంవుంది. ఒక పుస్తకంకూడా వ్రాశాడు. వీరికి ఇటాలియను ఫ్రెంచిభాషలలోకూడా ప్రవేశమున్నది.

ఫస్టుక్లాసులో మెట్రిక్యులేషన్ ప్యాసయి రవీంద్రుడు కలకత్తా వచ్చాడు. 1917 లో వంగవాసీ కాలేజీనుంచి బి. ఏ. ఆనర్సు పాసయ్యాడు. పరీక్ష అయిన తరువాతనే హరిబాలాదేవిని వివాహమాడాడు. 1918 లో తండ్రి అకస్మాత్తుగా చనిపోయాడు. మృత్యుసమయమున తండ్రిదగ్గర లేనన్న దుఃఖం రవీంద్రుని జీవితం అంతా బాధించింది. తర్వాత M. A., LL. B. చదవటానికి కలకత్తా యూనివర్సిటీలో జాయిను అయ్యాడు. ప్రిలిమినరీ పాసయాడు. ఫైనలు పూర్తికాకముందే చదువుకు స్వస్తి చెప్పి అసహాయోగ ఆందోళనలో (1920) దూకాడు.

రవీంద్రుడు రంగపూరును కార్య క్షేత్రంగా పెట్టుకుని అనేక సంవత్సరాలు పని చేశాడు. అప్పటికి రంగపూరుతో సంబంధం వదలి పది పన్నెండు సంవత్సరాలు అయింది. కాలేజీ నుంచి అప్పుడే వచ్చిన అనుభవము లేని యువకుడు. పెద్దలలో పేరు లేదు. జేబులో పైసాలేదు. అయినా రవీంద్రుని సేవ విశ్వాసము, యువకులను వశపరచుకుంది. కొన్నాళ్ల

తరువాత లోకల్ పోలిటిక్స్‌లోకూడా పాల్గొన్నాడు. చాలా కాలం రంగపూరు మునిసిపల్ కౌన్సిలరుగా ఉన్నాడు.

రవీంద్రుడు విసుగూ విరామం ఎరగడు. కాంగ్రెసు ప్రచారం, విద్యార్థులకు విద్యా వసతులు, సంఘ అత్యాచారానికి బలిఅయిన స్త్రీలకుతోడ్పాటు, ఆదిమ జాతుల ఉన్నతికి ప్లానులు వేయటం, వారిలో సంఘీభావం కలుగ జేయటం, హిందీ ప్రచారం, ఎప్పుడు చూచినా యీపనులలోనే మగ్నుడై యుండేవాడు చాలా కొద్దికాలం సాహిత్య సేవకు వినియోగించాడు. అయినా వీరి రచన చూస్తే యింత ఎప్పుడు వ్రాయ గలిగాడా అని ఆశ్చర్యం కలుగుతుంది.

రవీంద్రుని కర్మజీవితమంతా ఒక తుపానువలె గడిచింది. అతడు స్థావరంగా ఎక్కడా వుండలేదు. రంగపూరులో కొన్నాళ్లు పనిచేసిన తరువాత ఆదిమ జాతుల సమస్య తలపెట్టాడు. రంగపూరు నుంచి కార్య క్షేత్రం సంతాల్ పరగణాకు మార్చాడు. అక్కడ సంతాల్, ఒరావ్ జాతులకు చాలా సేవ చేశాడు. వీరిలో చాలామంది మిషనరీలవల్ల క్రైస్తవులయ్యారు. రవీంద్రుడు వీరిలో చాలామందిని మరల హిందూమతంలోకి మార్చాడు. వాళ్లభాష 'కృఖ్' నేర్చుకున్నాడు. ఆభాషలో మతగ్రంథంకూడా ఒకటి వ్రాయాలనుకున్నాడు. కాని వీరి కోరికను మృత్యువు

నేరవేసీయు లేదు.

కలకత్తాలో విద్యార్థిగా వుంటున్నప్పుడు సుప్రసిద్ధ వంగనాటక కారుడు, స్వర్గీయ ద్విజేంద్రలాల్ రాయ్ గారితో వీరికి పరిచయం కలిగింది. రాయిగారు వీరి ప్రతిభ చూచి వీరిని చాలా ప్రోత్సహించారు. ఆ రోజులలో వీరు రచించిన హామీర్, మొదలగు నాటకాలలో రాయిగారి ప్రభావం స్పష్టంగా కన్పిస్తూ వుంది.

రంగపూరులో వుండేటప్పుడే వీరు 'ఆనందబజారు' 'శనివారేర చిట్టి' మొదలగు పత్రికలలో వ్రాస్తూ వుండేవారు. రంగపూరు మునిసిపల్, డిస్ట్రిక్టుబోర్డు ఎన్నికలప్పుడు రంగపూరునుండి 'వార్త' అనే పత్రికను కూడా ఒకదాన్ని నడిపారు.

రవీంద్రుని ప్రతిభ సర్వతోముఖమైనది. నవలలు, నాటకాలు, కవిత్వము, కథలు, వ్యంగ్యము, హాస్యము— అన్నీ వ్రాశాడు; సాఫల్యం పొందాడు. వీరు వ్రాసిన నాటకాలన్నీ స్టేజీకిపనికివచ్చేవే. 'మానమయీగరల్ స్కూల్' అనే నాటకము టాకీగా కూడా తీశారు. కలకత్తాలో ఈ ఫిల్ము వరుసగా 22 వారములు నడిచింది.

రవీంద్రుని రచనలో ఏదో ఒక విధమైన ఓజస్సు మనకు కనిపిస్తుంది. సాహిత్యం వ్రాయటానికి అవసరమైనవన్నీ వీరికి లభించినవి. ప్రకృతి పరిచయం, సాధారణ జనసంపర్కం, పల్లెటూళ్ళ అనుభవం బాగా

కలిగింది. ఆదిమ జాతులతో వుంటంవల్ల ఆదిమ మానవుని— నాగరికతాడంబరమును ఎరుగని మానవుని— బాగా స్టడీచేయటానికి అవకాశం దొరికింది. నాగరికతా దృష్టితో చూస్తే ఆదిమ జాతులు ఇతర జాతులకంటే చాలా వెనుకపడి వుండవచ్చును గాని మానవుడు–ప్రకృతి, సంబంధాన్ని గురించి చర్చించే వరకు ప్రపంచంలోని అన్ని జాతులకంటే ఆదిమ జాతులే అగ్రస్థానం వహిస్తవి.

రవీంద్రుడు తన పాత్రలతో లీనమైపోతాడు. పాత్రలను సృష్టించేటప్పుడు తనవ్యక్తిత్వాన్ని వాటిలో ఐక్యం చేస్తాడు. తన కథలు మిత్రులకు చదివి వినపించేటప్పుడు పాత్రల కష్టాలకు కళ్ళవెంట నీళ్లు కార్చేవాడట. పాత్రలతో వీరికున్న యీ ఐక్యతే పాత్రల వ్యక్తిత్వానికి ప్రాణం పోస్తున్నది.

ఏసాహిత్యంలోనైనాకానీ, హాస్యరచనలలోని పాత్రలుచాలా కాల్పనికంగా వుంటవి–స్వాభావికత్వం వుండదు. రవీంద్రుని పాత్రలలో యీ దోషము బొత్తుగా లేదనటానికి వీలులేదుకాని చాలాభాగం సహజంగానే వుంటవి. అచ్చటచ్చట పాత్రల చిత్రణ మనలనుండే చేశాడా అన్నట్లువుంటుంది. ఇదే రవీంద్రుని కళాసాఫల్యానికి ప్రమాణము.



త్రిలోచన కవిరాజు

నాకు మరోశబ్దమేదీ వినిపించటంలేదు. నాకాళ్ళకున్న పాదుకలకూ, ఫుట్ పాత్ కూ ఘర్షణవల్ల పుట్టిన టకటక కటకట శబ్దంమాత్రం నానా విధలయలతో మేళవించి నా కర్ణకుహరాల్లో ప్రవేశిస్తోంది. అదే వింటోవింటో నా మనస్సు వికలమైపోయింది. జీవితం వ్యర్థంగా తోచసాగింది. ఉదయం 'జాట్సు రెస్టారెంట్ డిలక్సు' లో కప్పు కానీచేసి తీసుకున్న టీ-మూడు రోజులనాటి మాడిపోయిన టోస్టూ-ఉండుండి అవే తేపుకు వస్తున్నవి. ఇవ్వాళ పగలంతా యింటికి తిరిగి రాకూడదని సంకల్పించుకొని బయలుదేరాను; కాని ఎక్కడ గడుపుదామా అనేది నిర్ణయించుకో లేకపోయాను. నాకు పరిచితులయిన ఒక రిద్దరి స్నేహితుల యిళ్లు సమీపంలోనే వున్నాయి. అక్కడకు పోవచ్చును కూడా. ఎందుకనో అక్కడకు పోవటానికి నాకు మనస్కరించ లేదు. బజారునుంచి వెచ్చం తెచ్చుకొంటున్న వక రిద్దరు దాసీలు నా ప్రక్కగానే వెళ్ళిపోయారు; వాళ్ళవంక నేను కన్నెత్తి కూడా చూడలేదు. అనుక్షణమూ ప్రపంచమంటే వీతరాగిని కాసాగాను. ఈ ప్రపంచమంతా వొక సంతఅయినా శ్మశానమయినా నా ఆటంక మేమీ వుండదు.

పోతూ పోతూ వుండగా ఒక యింట్లో అకస్మాత్తుగా పురుషుల క్రందనధ్వని వినపడింది. నేను అక్కడే

ఆగిపోయి కిటికీగుండా చూచాను. ఇంట్లో చాలా మంది పురుషులు వున్నారు. కొందరు ఏడుస్తున్నారు. కొందరు కళ్ళు తుడుచుకొంటున్నారు. వాకిట్లో పాడె కానీ, వసంతశయనం కానీ లేదు. పైవంక చూచాను. మేడకు యీ కొసనుంచి ఆ కొసవరకు పెద్ద సైను బోర్డు కట్టివుంది. దానిమీద గిల్టు అక్షరాలతో యిలా వ్రాసివుంది—

ప్రేమార్తి హరణ ఔషధాలయము

త్రిలోచన కవిరాజు

ఈ ఔషధాలయమూ, కవిరాజూ కొత్తగా కనిపించటంవల్ల ఏమిటో తెలుసుకుందామను కుతూహలంతో ఆగిపోయాను. కాని మరుక్షణానే ఔషధాలయం కానీ కవిరాజు కానీ కొత్తవారు కారని గ్రహించాను. ఎందుకన సైనుబోర్డుమీద గిల్టు అక్షరాలు బాగా నల్లబడిపోయినై. ఇంతేకాక రోగులు ఏడుస్తున్న గదికి ప్రక్క హాల్లోవున్న ఫర్నిచరు, నాకు కనపడు తున్నంతవరకు, పాతదిగానే వున్నది. క్రింద పరిచిన తివాసీకూడా సిరామరకలతోనూ నూనెడాగులతోనూ నిండివున్నది. గల్లాముందు కూర్చున్న వృద్ధుడు కూడా కొత్తవాడుగా కనపడలేదు. ఇది కవిరాజుగారి డిస్పెన్సరీ అని అప్పుడు గ్రహించాను. గల్లా ముందుకూర్చున్న వృద్ధుడు నన్ను తదేక ధ్యానంతో చూస్తూ అన్నాడు—“దయచేయండి, లోపలికి దయ

చేయండి."

లోపలికిపోయి తివాసీమీద కూర్చున్నాను. గోడ మీద మదన దహన తైల చిత్రం వకటి వున్నది. అదే చూస్తూవుండగా ఆ మహాశయుడు అన్నాడు— "తెలుసండీ, ఇక్కడ రోగనిదానం చేయించుకొన్నం దుకు ఫీజు ఎనిమిది రూపాయలు యియ్యాలి."

"ఫీజు ఎవరికి ?" నేను అడిగాను.

"కవిరాజుగారి ఫీజు. తమ వ్యాధి తప్పకుండా మూడు రోజులలో సమూలంగా నాశన మవుతుంది. కవిరాజు సాక్షాత్తూ ధన్వంతరి."

నేను విరక్తుడనై అన్నాను—"ఇది చెప్పటాని కేనా తమరు పిలిచింది! నాకు రోగం రాగం ఏదీ లేదు !"

వృద్ధుడన్నాడు— "తప్పకుండా వుంది. ఈరోగం లేని స్త్రీపురుషు లెవ్వరూ లేరు. రాజా మహారాజాల దగ్గరనుంచి—"

నే నతనిమాట పూర్తి కానివ్వ లేదు. మధ్యనే వ్యంగ్యంగా అన్నాను — "తమరు అంతర్యామి లాగున్నారే ! "

వృద్ధు డలాగే శాంతంగా అన్నాడు—"చిత్తము. అలా అనుకొన్నా పొరపాటేమీ వుండదండి. మహా శయా ! ఇప్పుడు నాకు అరవైమూడో వసంతం గడు స్తూవుంది. గత పద్దెనిమిది సంవత్సరాలనుంచి కవి రాజుగారి దగ్గర కంపౌండరీ చేస్తున్నాను. నగటున

రోజుకు మూడువందల మందికి మందు లిస్తూవుంటాను. వసంత ఋతువులోనూ వర్షా కాలంలోనూ రోగుల సంఖ్య రెట్టింపవుతుంది. ముప్పైమంది పిల్లకాయలకు పొట్లాలు కట్టటానికి ఫూపిరి ఆడదు. నా అనుభవంమీద తెలుసుకున్నది తమకు చెప్తూవున్నాను—కవిరాజుగారి ఔషధం తీసుకోంది ఎవ్వరికీ జరగదు! తమరేం—"

నేను కొంచెం ఆశ్చర్యంతో అడిగాను—"మీరు ఏజబ్బుసంగతి చెప్పేదీ తెలిస్తే—"

వృద్ధు డన్నాడు— "తమరు సైనుబోర్డు చూడలేదా ఏంటి? యావత్తు ప్రణయజనిత వ్యాధులకు, ఔషధం ద్వారాగానీ, ముష్టియోగంవల్లగానీ చికిత్స చేస్తారు. ఫీజు ఎనిమిదిరూపాయలు—మందు ఉచితం! ఇంతకంటె మీకు మంచి సౌకర్యం ఎక్కడ దొరుకుతుంది!"

తల తిప్పూ, గుండెదడా, మొదలగు ప్రణయ జనిత వ్యాధులపేర్లూ, వాటికి రకరకాల పేటెంటు ఔషధాలూ— పెద్దపెద్ద మాసపత్రికలలోనూ దిన పత్రికలలోనూ ప్రకటింపబడుతూ వుంటం నా చిన్న తనంనుంచి చూస్తూ వస్తున్నాను. కాని వాటి అవసరం నాకెప్పుడూ కలగలేదు. ఇవ్వాళ యీ వృద్ధుడు—ఆలోచిస్తున్నాను.

వృద్ధుడన్నాడు — "ఏమిటి ఆలోచిస్తున్నారు? తమకేమీ రోగంలేదని భావిస్తున్నట్టుగా వున్నదే!

కవిరాజుగారి ఎదుట పడగానే తమకు రోగమున్నదీ లేనిదీ తెలిసిపోతుంది. మహాశయా! ఇప్పుడు తమ ప్రాయం కూడా ఎంత? నన్ను చూడండి, నా పేరు బలరామరసనిధి. అయిదుగురు స్త్రీల అస్థు లిదివరకే గంగలో కలిపాను. ఈ అరవైమూడో యేటకూడా కవిరాజుగారి దగ్గరనుంచి ప్రిస్క్రిప్షన్ రాయించుకో వలసివుంటూవుంటుంది. ”

నేను ఎదురు చెప్పలేకపోయాను. ఈవ్యాధి నాక్కూడా వున్నట్టు తోచసాగింది. భార్యతో పోట్లాడి వచ్చినప్పటినుంచి నా తల చిటపటలాడుతూ వుంది. ఇదికూడా ఏదో ప్రణయసంబంధమైన వ్యాధే కావచ్చునని భావించాను. ఇది ఏజబ్బో అడిగి తెలుసుకోవాలను కొంటూవుండగా రసనిధి మహాశయుడు ఆదుర్దాగా అన్నాడు— “ ఇదుగో ! కవిరాజుగారు వచ్చేశారు ! ”

మరుక్షణం హుక్కా చేతపట్టుకొని, మోహ ముద్గరం వల్లిస్తూ త్రిలోచన కవిరాజుగారు గదిలో ప్రవేశించారు. వయస్సు డెబ్బదికి దాటివుంటుంది. మాడుమీద వెంట్రుకలు బొత్తిగా లేవు. వెనకవున్న నాలుగు వెంట్రుకలు జనపనార పీచువలె తెల్లగా వున్నాయి. వాటిచివర వుమ్మెత్తపూవు కట్టివుంది. కవిరాజుగారి లలాటంమీద, పగటిభాగవతులు శివుని వేషంలో పెట్టుకున్నట్టుగా, ఒక కన్ను—దాని మధ్యను అక్షితారకా చిత్రించివుంది.

తివాసీ మీద కూర్చోగానే కవిరాజుగారు ముందు నావంక చూశారు. ఎందుకో తెలియదు. నాకళ్లు వాటంతటవే మూతపడ్డవి. కవిరాజుగారు నన్ను చూచి ఓదార్పుగా అన్నారు "భయం లేదు. ఆరోగ్యం కలుగుతుందిలే". తర్వాత హుక్కా ఒక్క-పీల్పు పీల్చి కేకవేశారు—"రోగులను తీసుకురా, మాధాయి."

పిలుపు విని కొందరు బాలశిష్యులు హాజరయి కవిరాజుగారికి నమస్కారం చేసి రోగులున్న గదిలోకి వెళ్ళారు. నేను తివాసీమీదనుంచి లేచి ఒక మూలగా వున్న ముక్కాలి పీటమీద కూర్చుని రోగులున్న గదివైపు లోలుపనేత్రాలతో చూడసాగాను.

రోగులున్నగదిలో నుంచి నానావిధ గుంజనాలూ, దీర్ఘశ్వాసలూ, స్ఫుట, అస్ఫుట రోదనాలూ విని పిస్తున్నాయి. తర్వాత కవిరాజుగారి శిష్యుల భుజాల మీద చేతులు మోపి రోగులు హాల్లోకి రా మొదలెట్టారు.

ఇదేమిటి ! దాదాపు అందరూ నేను ఎరిగిన వారే! రసనిధిగారు చెప్పినదానిలో పీసం కూడా అబద్ధం లేదు. రాజకీయ నాయకులదగ్గరనుంచి మాస పత్రికల సంపాదకుల వరకు అన్నితరగతుల వ్యక్తులూ చికిత్సకోసం వచ్చారు. ఇందులో విశేష మేమంటే అందరూ ఏడ్చేవారే. కాని ఒకరివంక ఒకరు మాత్రం చూచుకోడం లేదు. జబ్బు చూపించుకోవడానికి

వచ్చినవారిలో పండు వృద్ధులదగ్గరనుంచి పది సంవత్సరాల పిల్లలవరకూ ఉన్నారు. నామనస్సులో ఒక ప్రశ్న కలిగింది. రసనిధిమహాశయుని వద్దకు వెళ్లి చెవిలో అడిగాను. వారన్నారు—"ఆఁ, స్త్రీలుకూడా వున్నారు—కాని రెండో అంతస్తులో. వీరిని పంపిన తర్వాత వారిని చూస్తారు."

కవిరాజుగారు కేక వేశారు — "ముందు పిల్లలను హాజరు పెట్టు"

ఒక్కమాటే అయిదారుగురు స్కూలుపిల్లలు కళ్ళుతుడుచుకొంటూ తుడుచుకొంటూ వచ్చి తివాసీ మీద కూర్చున్నారు. కవిరాజుగారు గంభీరస్వరంతో ప్రశ్నించారు—"పరీక్ష తప్పారా?"

అందరు—తాళంతప్పకుండా వెక్కి వెక్కి ఏడుస్తూ జవాబిచ్చారు—"ఊఁ."

కవిరాజుగారు యింకేమీ అడగలేదు. రసనిధి వైపు చూచి చెప్పారు—"ఉదయం 'మోహాముద్గర గుటిక' ఒక మాత్ర. పథ్యం ఉపవాసం."

ఫీజు దాఖలుచేసి మందు తీసికొని విద్యార్థులు వెళ్లిపోయారు.

తర్వాత యుక్తవయస్కులు రాసాగారు. మొదట వచ్చినవారిని నేను ఎరగను. వారు కవిరాజుగారి ముందు కూర్చుని భోరున ఏడ్చారు.

కవిరాజుగారు ప్రశ్నించారు—"వృత్తి ఏమిటి?"

వారు ఏడుస్తోనే జవాబిచ్చారు — "పత్రికా

సంపాదకత్వం?"

"హుం! కవిత్వం ప్రకటించావా?"

"చిత్తం, దానిమూలానే—"

"హుం! కవయిత్రికి ప్రత్యుత్తరం వ్రాశావా ?

"చిత్తం, జవాబు చూచినతర్వాతనే—" అంటూనే సంపాదకుడు ఆవురున ఏడ్చాడు.

కవిరాజుగారి పాలిపోవని నిదానము చూచి నేను ఆశ్చర్యపడ్డాను! కవిరాజుగారు రోగినాడిచూచి రసస్థితో చెప్పారు — ఉదయం, సాయంత్రం 'అశ్రుభైరవవటి' మధ్యాహ్నం స్వల్పంగా 'ప్రియాంతకం' " తర్వాత సంపాదకునివంక చూచి అన్నారు—"పత్రికా సంపాదకత్వం వదిలేసేయి."

ఈసమయంలో సన్నని ఆర్తనాదం ఒకటి విన్నాను. మరుక్షణంలోనే మాధాయి వచ్చి, రెండో అంతస్తులో ఒకరోగిణి మూర్ఛపోయిందని చెప్పాడు. కవిరాజుగారు లేచారు. ఒకచిటికెడు నస్యం తీసి నాసికాపుటాల్లో కుక్కుకొంటూ కుక్కుకొంటూ పై అంతస్తుకు వెళ్ళారు. నేనీకాళీలో రసనిధి మహాశయునివద్దకు వెళ్లి అన్నాను—"తమరు వేరుగ భావించకపోతే—"

రసనిధి అన్నాడు— "అలా ఎప్పటికీ భావించను. తమకు కావలసింది ఏదో అడగండి."

కవిరాజుగారి వృత్తాంతము తెలుసుకోవాలని నా మనస్సు తహతహ లాడుతూ వుంది. అడిగాను—

"తమరు కవిరాజుగారిని చాలారోజుల్నుంచి ఎరుగుదురు. వారి విషయం—"

రసనిధి ఆశ్చర్యంతో అన్నాడు— "కవిరాజుగారి చరిత్ర తెలియదూ మీకు? అలాగయితే క్లుప్తంగా చెప్తాను వినండి.— యాభై సంవత్సరాల క్రితం సంగతి. అప్పుడు కవిరాజుగారు సిద్ధాంత కౌముదీ మేము ముగ్ధబోధా చదువుతున్నాము. హఠాత్తుగా ఒకరోజున గ్రామంలోవుండే రజక నందిని ధైర్యమయి, త్రిలోచనబాబు తన కొంగు తాకాడని ఆచార్యులవారి దగ్గర ఫిర్యాదు చేసింది. ఆచార్యులవారు నిండా కోపించి వీరిని చతుష్పాఠిశ్రేణి నుంచి వెళ్లకొట్టారు. ఆ క్షణానే త్రిలోచనబాబు సంసారాన్ని త్యజించి, ఆ దేశమూ ఈ దేశమూ తిరిగి జగత్తులో ప్రేమ వ్యాధే అన్నిటి కంటే ప్రాణాంతకమైనదని గ్రహించారు. అప్పుడు జీవ హితం కోసం ఔషధం వెదుకుతూ వెదుకుతూ తిన్నగా హిమాలయం వెళ్ళారు. అక్కడ సిద్ధులైన మదనమథనస్వామిని ఆశ్రయించి, వారి దగ్గర దీక్ష పొందారు. వారే వీరి ప్రేమ వ్యాధిని పోగొట్టారు. తదుపరి గురువుగారి ఆదేశానుసారం — లోకహితం కోసం —గురు ప్రదత్తమైన మూలికలు తీసుకుని, మరల ప్రపంచంలోకి వచ్చి యీ డిస్పెన్సరీ తెరచారు. వీరి శిష్యులెవ్వరూ పెళ్లిచేసుకో కూడదనే నియమ మొకటున్నది; నాకు మాత్రం — నా పైతృకవృత్తి యిదే కావడంవల్ల—ఆ

నిబంధన తొలగించారు. కవిరాజుగారి కృపవల్ల కానీండి, నా అదృష్టంవల్ల కానీండి—ఇప్పటికి అయి గుగుతు స్త్రీల చేతుల్లోంచి ఉద్ధరింప బడ్డాను. హేగురు, మీరే తారకం! ” అని రసనిధి రెండు చేతులూ ఎత్తి కవిరాజుగారి నుద్దేశించి నమస్కరిం చాడు.

ఈ సమయంలో కవిరాజుగారు మరల వచ్చి తివాసీమీద కూర్చున్నారు. ఈ తఫా నేనుకూడా భక్తితో కవిరాజుగారి పాదధూళి తీసుకున్నాను. కవిరాజుగారు నా తల స్పృశించి ఆశీర్వదించారు.

రోగులింకా యేడుస్తూనే ఉన్నారు. కవిరాజు గారు గద్దించారు— “ఖామోష్ !” కరిందనధ్వని అగి పోయింది. ఇంకా ఎక్కిళ్లూ ముక్కుళ్లూ మాత్రం విన పడుతు న్నై.

రెండవ రోగివచ్చి కూర్చున్నాడు. వయస్సు పాతిక సంవత్సరా లుంటుంది. వొంటిమీద గులాబి రంగు పంజాబు లాల్చీ వుంది. ఏడ్వటం మూలాన కళ్లు ఎర్రగా వున్నయి. క్రాపు చిక్కరు బొక్కరుగా లేగి వుంది.

తివాసీ మీద కూర్చోగానే నాలుగు బారల నిట్టూర్పొకటి విడిచాడు. కవిరాజుగారి తెరచివున్న పొడుము డబ్బా నుంచి కొంచెం నస్యం ఎగిరి క్రింద పడింది. కవిరాజుగారు యిది గమనించారు. తర్వాత చేయిచాచి రోగి నాడి చూచి అడిగారు—“రోగ వివ

రాలు చెప్పా?"

పక్కయింటి పిట్టగోడమీద ఆరవేసిన చీరె చూచి మొదట ఇతనికి ఏవిధంగా రోగముత్పన్నమైందీ, తర్వాత క్రమంగా అనుబంధ, అరుచీ దీర్ఘ శ్వాసలూ—మొదలగు యితర లక్షణాలు (symptoms) ఎలా కనపడిందీ...అతను వర్ణించాడు. ఆఖరుకు నిన్న సాయంత్రం ఆ చీరె ఆవిడ మిద్దె నుంచి కూరగాయ తొక్కలు యితని నెత్తిమీద పడవేసినందువల్ల ఇంకా చాలా లక్షణాలు వృద్ధికొచ్చినవని చెప్పి జేబులోనుంచి అరటికాయ తోలుతీసి కవిరాజు గారికి చూపిస్తో చెప్పసాగాడు—

" ఆమె స్మృతి చిహ్నం అట్టేపెట్టాను— ఇది తోలుకాదు—పూలు!"

కవిరాజుగారు అతని చేతినుంచి తోలు తీసుకొని పరీక్షించి—ప్రశ్నించారు—"హుఁ! నిన్ను యీ జార్ఝూటంలో యిరికించి నావిడ ప్రాయం ఎంత?"

రోగి చీత్కారం చేశాడు— "పదహారు!— పదహారు!— sweet six—"

కవిరాజుగారు గద్దించారు— "ఖామోష్!— మందు, ఉదయం 'కిశోరీకాలానలం' లోపలకు, సాయంత్రం 'దీర్ఘశ్వాసారి ఘృతం' రొమ్ముమీద పూతకు. హో, దక్షిణంవైపు కిటికీమీద మానపు పరదా వొకటి వేయి."

తర్వాత చాలామంది రోగులు వచ్చారు. ఇం

దులో ఆశ్చర్యమేముంటే—అందరూ సంకోచం లేకుండా అందరి యెదుట గూఢవిషయాలను కూడా వెల్లడిస్తున్నారు. అణుమాత్రం సిగ్గుకూడా ఎవ్వరూ పడటం లేదు. వృద్ధ అనుకూలాల చక్రవర్తిని నేను ఎరుగుదును. అతనికీ అతని నాలుగో సంబంధం భార్యకీ కలవక పోవటంచేత, ప్రస్తుతం పొరుగింటి విశ్వంభరబాబు ప్రౌఢపత్నిని చూచి రోగగ్రస్తు డయ్యాడు. ఇటు విశ్వంభరబాబు కూడా అనుకూలబాబు నాలుగో భార్యను కాస్త తీర్థాటనం చేయించుకు రావాలని సంకల్పించు కున్నాడు. ఈ సంకల్పానికి ఫలితంగా అతనికి శిరోపీడా, అరుచీ—ఆదిలక్షణాలు కనపడ సాగినవి. ఈ యిద్దరూ తమ తమ రోగాలనూ, కుటుంబ రహస్యాలనూ, ఒకరి ఎదుట ఒకరు చెప్పారు. లవలేశంకూడా వారు సంకోచించలేదు. త్రిలోచన కవిరాజుగారిలో వున్న ఆధ్యాత్మిక శక్తిని చూచి, నాకు వారియెడల భక్తి మరీ ఎక్కువ కాసాగింది.

ఒకరి తర్వాత ఒకరు రోగులు వస్తున్నారు; మందు తీసు కొంటున్నారు; పోతున్నారు. కాస్త కూడా విరామం లేదు. ఇటు వేళకూడా చాలా మిగిలి పోయింది.

నేను లేవాలనుకొంటూ వుండగా, తుపానువలె ఒక వ్యక్తి గదిలోకి పరుగెత్తుకొచ్చి చీత్కారం చేశాడు—"ప్రాణాలు పోతున్నాయి! పోతున్నాయి!!"

నేను భయంతో రోమాంచితుడ నయాను. అరే!

ఇతడు వాస్తవిక సమితి అనన్యతమ సభ్యుడు రాతులరాహోయే! రాహోమహోశయుడు స్వప్న రాజ్యంలోంచి వాస్తవిక ప్రపంచంలోకి ఎలా వచ్చాడు?...గదిలోవున్న వాళ్ళంతా స్తబ్ధులయారు ఒక్కక్షణంక్రింద ముక్కుతూ మూలుగుతూ దీర్ఘ శ్వాసలు విడుస్తూవున్న రోగులంతా కొత్త రోగి స్థితిని చూసి, కౌతూహలంవల్ల కావచ్చు—శ్వాస పీల్చడమే మరిచిపోయారు. కవిరాజుగారు ఒకమాటు రాహోవంక చూచారు. తర్వాత లేచి అల్మారీనుంచి బిల్వకాస్టపు స్టెతిస్కోపు తీసుకువచ్చి రాహో హృదయంమీద పెట్టారు.

రోగి చీత్కారం చేశాడు— "బాధ! బాధ! హృదయం జల్లెడయిపోయింది, కవిరాజుగారూ, జల్లెడ!"

కవిరాజుగారు గద్దించారు. రోగి స్తబ్ధుడయాడు. నాడిచూచి కవిరాజుగారు అన్నారు— "హుఁ! రోగం కష్టసాధ్యము."

రాహో హాతాశుడై అడిగాడు—"నయమవుతుందా? లేక పురిగ్రతాడు—"

కవిరాజుగారు దిలాసాయిస్తూ అన్నారు—"ఏమీ భయంలేదు. ముందు, సంగతేమిటో చెప్పు."

రోగి అన్నాడు—"ఇంకా ఏమి సంగతి కవిరాజుగారూ! హృదయం ఆగిపోటానికి సిద్ధంగావుంది."

కవిరాజుగారు కళ్ళు మూసుకొని అన్నారు—

"హుం! చెప్పాకు పద."

రాహో చెప్పసాగాడు—"ప్రేమ నా హృదయంలో గూడు కట్టుకుంది — చిన్నప్పటినుంచీ! ఆ గూటి నుంచి, వందలకొలది ప్రేమ పక్షులు—గుడ్లు పగల గొట్టుకొని బయటపడ్డై. ప్రపంచమంతా తిరిగి మళ్లీ అప్పుడు హృదయ పంజరంలోకి రావాలని చూస్తు న్నాయి; కాని చోటులేదు! చోటులేదు!—లేదు!"

బొమలు చిట్లించి కవిరాజుగారు అడిగారు— "స్పష్టంగా చెప్పు"

తర్వాత రాహో చెప్పినదానికి భావార్థమిది:— ఇతను ఒకరి తర్వాత ఒకరి చొప్పున పందొమ్మిది మంది కుమారికలకు తన ప్రేమ నివేదించాడు. ఆ నివేదితల గార్డియన్లు రాహో మహాశయుని అడ్రసు తెలుసుకొని, వాస్తవిక సమితినుండి వీరిని పట్టుకు వచ్చి ఆ కుమారికల ప్రేమార్ఘ్యము స్వీకరించమని వత్తిడిచేయ నారంభించారు! రాహో తలిదండ్రులకు యీ సంగతి తెలిసి చాలా వ్యాకులపడ్డారు. 'రాహో ముత్తాత ఒక్క సంవత్సరంలో యిరవైయొక్క వివా హాలు చేసుకొని, ప్రచురధనంతోపాటు యథోచిత మర్యాదకూడా పొందా'డని ఘటకులు చెప్తూను న్నారు. ఇది విని పురోహితులు వుబ్బితబ్బిబ్బై దగ్గ రలో సుతహిబుకయోగం ఏదన్నా వున్నదేమోనని పంచాంగాలు తిరగవేస్తున్నారు.

కవిరాజుగారు కొంచెంసేపు ధ్యానమగ్నులై

అన్నారు—“రోగం జటిలమైనది. దీనికి నియమంగా చికిత్స జరగాలి.” తర్వాత కళ్లుమూసుకొని ప్రిస్క్రిప్షన్ చెప్పారు—“ఉదయం ‘బృహత్ ప్రేమగాంధర్వ లౌహం’ నిండుమాత్ర; ‘పురోహిత నిసూదనవటి’ అరమాత్ర; మధ్యాహ్నం ‘విరహాగ్ని నిద్రాహార నాశిని’ సాయంత్రం ‘ఘటకాశనీ’ ‘క్షిప్రాంగావలేహ్యం’ — పథ్యం మొదటి మూడురోజులూ లంఘనం—తర్వాత జబ్బునుబట్టి.”

ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందు తీసుకొని రాజేశ్ బయలు దేరాడు. నేను అతని స్థితిగతులు కను క్కుందామనే వుద్దేశముతో, పోవటానికి లేచి నిల బడ్డాను. కవిరాజుగారు వెనకనుంచి కేకవేశారు—“కొంచెం ఆగు!” తిరిగి చూశాను. కవిరాజుగారు మరలఅన్నారు—“నీతో కొంత పనివుంది.”

నేను కూర్చున్నాను. రోగులంతా వెళ్లిపోయాక కవిరాజుగారు నాతో అన్నారు—“నిన్ను చూట్టం యిదే ప్రథమం, కాని ఎందువల్లనో నీవంటే నాకు కొంచెం మమకారం కలుగుతూవుంది. బహుశ నీలో యీజబ్బు లేనికారణంవల్లనే కావచ్చు. బుద్ధివంతు లూ, ఖ్యాతివంతులూ, విద్యావంతులూ, ధనికులూ, దరిద్రులూ—ఎవ్వరుకూడా యీ ప్రేమవ్యాధిపాశాల నుంచి తప్పించుకోలేకుండా వున్నారు. ఇది నీవిప్పుడు స్వయంగా చూచావు. ఈపట్టణంలో చికిత్సాలయం పెట్టకపోతే వీరిగతి ఏమయ్యేదో నేను వూహించ

లేకుండావున్నాను. యౌవనారంభంలో నన్ను యీ వ్యాధి మహాభయంకరంగా పీడించింది. గురు దీక్ష పొంది తరించాను. మీరు వ్రాసేకథలూ కవిత్వాలూ చదువుతూవుంటే, ఇప్పుడుకూడా ఒకటి రెండు రోగ లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల అవి చదవటం బొత్తిగా మానేశాను. నేను ఎంతగా ప్రయత్నిస్తున్నా యీ భయంకరమైన అంటువ్యాధి నలువైపులా వ్యాపిస్తోంది. ఇది విచారకరమేకాదు—విచారణీయ ముకూడా. పుష్టికరమైన ఆహారం దొరకనందువల్ల మీరంతా దుర్బలులై పోతున్నారు. రోగం యింత త్వరగా ఆక్రమించటానికి యిదికూడా ఒక కారణం కావచ్చు. పూర్వం కంఠాశ్లేషం మినహా యీ వ్యాధి వచ్చేదికాదు. ఇప్పుడో కటాక్షమే చాలు! ఇక స్కూలూ కాలేజీలనుంచి చీరచెరగులూ తాళపు చెవుల గుత్తులవరకు యీ రోగ కీటాణువులను వెద జల్లుతున్నాయి. భవిష్యత్తులో కేవలం పదధ్వని వింటేనే మీకు మూర్ఛ రావచ్చు."

సిగ్గుచే నాముఖం కందిపోయింది. జేబులో డబ్బు లేనప్పుడు భార్య పదధ్వనివింటే నాకూ్కడా మూర్ఛ వచ్చే పర్యంత మవుతుంది. కాని యీమాట కవి రాజుగారితో చెప్పలేకపోయాను.

కవిరాజుగారు అన్నారు— "సరే, నీవిక పోవ చ్చును. ఇంతవరకూ నీవు రోగగ్రస్తుడవు కానందుకు నాకు చాలా సంతోషంగా వుంది. కాని యీ వ్యాధి

సంకుల నగరంలో—ఆడపిల్లలను స్కూళ్లకు తీసుకెళ్లే బస్సులు మొదలుకొని, సినిమా పోస్టర్లువరకు – ఈ అపాయకరమైన రోగ కీటాణువులను వెదజల్లుతూ వుంటే నీవు మాత్రం రోగగ్రస్తుడవు కాకుండా యింకెన్నాళ్లు వుండగలవు? జాగ్రత్తగా ప్రసన్నంగా వుంటే నష్టం వుండదు. ఈ రోగానికి విరుగుడు (antidote)గా 'మదన మర్దనవటి' 'కటాక్షారి అంజనం' ఇస్తున్నాను; తీసుకుపో. వాటానికి ఒకస్పూను చన్నీళ్ల అనుపానంతో మదనమర్దనవటి వేసుకో. ప్రతి రోజూ వుదయం ముఖం కడుక్కోగానే కనురెప్పలకు కటాక్షారి అంజనం రాసుకో. నేను యింకా ఎక్కువసేపు వుండటానికి వీల్లేదు. పైన రోగిణులు నాకోసం ఎదురు చూస్తూ వుంటారు."

నేను నమస్కారం చేశాను. త్రిలోచన కవిరాజు గారు పునః మోహాముద్గరం వల్లిస్తూ పైకి పోయారు.

నేను బయటకి వచ్చి పెద్దపెద్ద అంగలేసుకుంటూ తిన్నగా గంగవొడ్డుకు వెళ్ళాను. పుడిసెడు గంగా జలం తీసుకొని కవిరాజుగారిచ్చిన మాత్ర ఒకటి గొంతులో వేసుకున్నాను. గొంతు దిగిందో లేదో స్త్రీలద్వారా (infection) ఉత్పన్నమయ్యే రోగాలన్నీ దూరమైయాయి! భార్యను మరచి పోయాను. ఈ జగత్తులో నేను ఏకాకిగా వున్నట్టు నాకు తోచసాగింది. నాకు ఎవ్వరూ లేరు!—ఎవ్వరూ లేరు!! లేరు!!!

ఎదుట భాగీరథి కిలకిల నవ్వుతూ ప్రవహిస్తోంది.

ఆల్ స్టార్ ట్రాజెడీ

"ఆయితే మీరు చెప్పేది పోలానెగ్రీ పతివ్రత కాదనేగా?" అంటూ చటక్ అకస్మాత్తుగా యింట్లోకి వచ్చాడు.

ఒక్కసారిగా అందరు ఉలిక్కిపడ్డారు. సర్వేశ్వర ఘోషు కళ్ళజోడు ముక్కుకొనవరకు జారివచ్చింది. ఒక్కక్షణం క్రిందట గోలచేసేవారంతా నోరు మూసుకు కూర్చున్నారు....

చటక్ తనప్రశ్నను రెట్టిస్తూ నడుముపైన చేతులు వేసుకొని మేకువలె నిలబడ్డాడు.

అసలుసంగతి యిది. చాలా రోజులనుండి గోడల మీద పెద్దపెద్ద పోస్టర్లూ, పత్రికలలో ప్రకటనలూ చూస్తూ విహ్వాలులయి, పేటలోవున్న ముసలివాళ్లు నెత్తిన ముసుకు వేసుకొనీ, పడుచువాళ్లు సిగరెట్లు తగలేసుకొంటూ, క్రిందటి రాత్రి మాడల్ సినిమాలో దిగంబర, అర్ధదిగంబర యువతుల నాట్యం చూచి వచ్చారు. ఇవాళ్ళ ఉదయం దానినే సర్వేశ్వరబాబు యింట్లో, విమర్శిస్తూ వున్నారు. విమర్శన క్రమంగా చిత్రపటంనుంచి బయలుదేరి అభినేత్రిణుల వయసూ, రూపం, వృత్తీ, తర్వాత నడత వరకూ వచ్చింది. ఆఖరుకు నడతనే కేంద్రం చేసుకొని పరిక్రమం చేయ నారంభించింది. నిన్నరాత్రి అధికంగా చప్పట్లు కొట్టిన వారే యివ్వాళ అభినేత్రిణుల నిర్లజ్జతకు మండి

పోతూ, వాళ్ళ సతీత్వాన్ని సందేహిస్తున్నారు. దౌర్భాగ్యంచేత, చటక్ ఆదోవనుపోతూ, సర్వేశ్వర బాబు యింట్లో గోలవిని, నిలబడ్డాడు. ఒక్కనిమిషం వరకు విని, ఇక సహించలేక, లోపలకు జొరబడ్డాడు. తర్వాత సంగతి పాఠకులకు తెల్సును.

మీటింగ్ ఆగిపోవటానికి కారణంవుంది. స్వర్గీయ చక్రపాణి చాకీ సుపుత్రుడు, మిష్టర్ చటక్‌చాకీ. పేటలో అందరికంటే గొప్ప విద్వాంసుడు. అంటే బి. ఏ. ప్యాసయ్యాడు. అందరికంటె ధనవంతుడు. అంటే యీ పేటలో నూటికె డెభ్భయైదు యిళ్ళకు యజమాని. ప్రస్తుతం అవివాహితుడు. మంచనాట్యం అంటే థియేటర్, ఛాయానాట్యం అంటే సినిమా విషయంలో యీయనకున్న జ్ఞానం అపారం. తండ్రిఆస్తి అంతా ట్రస్టీలకువప్పజెప్పిపోయాడు, అందువల్లే యింత వరకు ఫిల్ముకంపెనీ పెట్టలేదు. లేకపోతే, యిప్పటికి ప్రతిపట్టణంలోనూఇతనిఫిల్ములంటే గోలపుట్టిపోయేవి. కంపెనీ పెట్టకపోతేయేం, ప్రతిరోజూ సినిమాచూస్తూ హాలీవుడ్‌లో వున్న ప్రతినటికీ ఉత్తరం వ్రాస్తూ వుంటాడు. మూడో అంతస్తులో, అంటే, చదివే గదిలో పెద్దపెద్దదాలు పెట్టేశాడు. వాటిలోచూస్తూ, 'వేలంటినో' 'నోవేరో'ల యాక్టింగు నేర్చుకొని, ఇంటి యజమానురాలు, అంటే ఇతని పినతల్లి కోడలు యెదుట పరీక్ష యిస్తూవుంటాడు. ఒకరోజున, ఒకే ఆటను వరుసగా మూడుసార్లు చూసి యింటికివచ్చి

తలుపు వేసుకొని 'రూడోల్ఫ్' మాదిరిగా కళ్ళు త్రిప్పడం, అనుకరించ మొదలెట్టాడు. ఒక ఘంట తంటాలు పడేవరకు కొంతఫలితం కనపడింది. వెంటనే వంటయింటి వాకిటి దగ్గరకు వెళ్లి కేకేశాడు "వదినే!"

వదినె చేతిలో తెడ్డుతోసహా వాకిట్లోకివచ్చి నిలబడింది.

"నేడు మహా పరీక్షాదినం—వదినే! ముఖ్యంగా నీకు. నేను నీవైపు చూస్తాను. నీ మనస్సులో కలిగిన భావాలు దాచకుండా చెప్పాలి, నాతో—చెప్పు తావా ?" చటక్ అడిగాడు.

"ఆఁ. చెపుతాను" వదినె అన్నది.

"అయితే సరిగ్గా నిలబడు" అని పెదవులు బిగించి మదిరస్థిమిత నేత్రాలతోచూచి, అడిగాడు "చెప్పు— గుండెలు ఏమైనా పీచుపీచు మన్నాయా, లేదా ?"

వదిన పమిటచెంగు నోటికి అడ్డం పెట్టుకొంటూ అన్నది—"లేదే, నవ్వొస్తోంది."

చటక్ మొహంమీద నిరాశ తాండవమాడింది. ఆ రోజునుంచే అతనికి భారతీయ స్త్రీలమీద ఉండే శ్రద్ధ ఎగిరి పోయింది. పెళ్ళి చేసుకోకూడదని ప్రతిజ్ఞ చేసుకొన్నాడు. ఒకవేళ చేసుకొన్నా భారతీయ స్త్రీని మాత్రం చేసుకో నని గట్టిగా ఒట్టు వేసుకొన్నాడు. కాని దీంట్లోకూడా చిన్నపేచీ వుంది. స్వర్గీయ 'చక్రపాణి చాకీ' తనవిల్లులో, కొడుకు మ్లేచ్ఛ స్త్రీని పెండ్లి చేసుకొన్నా, వాళ్ళ అన్నం తిన్నా, తన

ఆస్తి కుమారుడికి చెందకూడదని ఒక షర్తు పెట్టిపో యాడు. అందువల్లే చటక్ హాలీవుడ్‌లో వున్న అభి నేత్రిణుల నందరిని మనసులో పెళ్ళి చేసుకొన్నాడు. తన మానస భార్యల ఫోటోలు, 'చక్రపాణి నివాసం' లో క్రింద వరండానుండి, మూడో అంతస్తుకు పోయే మెట్లవరకూ తగిలించాడు.

ఇతనికొక శిష్యుడున్నాడు. పేరు సోమేంద్రుడు. చటక్‌తో చాలరోజులు స్నేహముచేసి, చటక్ మాది రిగా తన యిల్లుకూడా, హాలీవుడ్ చేశాడు. కాని ఒక రోజున యితన్ని నట్టేట్లో ముంచేశాడు! ముఖాన బాసికం కట్టుకొని హిందూ స్త్రీని పెండ్లి చేసుకోడానికి కారులో పోతూ వుండటం చటక్ చూసి మండి పోయాడు. కాని ఏంచేస్తాడు? సోమేంద్రుడు పైత్రుక భవనము లోనే వుంటున్నాడు. అద్దె పెంచటానికి కూడా వీలులేదు. తన కోపాన్ని స్నేహితుల దగ్గర వెళ్ళ బోసుకొని తృప్తిపడ్డాడు. అసలు సంగతి యిదే—అద్దె పెంచుతాడనే భయంతోనే సమాధా నాలన్నీ దిగమింగి, ప్రశ్నకు ఎవ్వరూ జవాబు చెప్పలేదు. కేవలం ఒకాయనమాత్రం కొంచెం వూగులాడాడు, జవాబు చెప్పటానికి. ఆయన పేరు వ్యోమకేశబాబు. గత రెండు సంవత్సరాలనుంచి, ఏదో ఒక మంచిపిల్లకోసం వెదుకుతూ వున్నాడు. సంవత్సరానికి మూడువందల అరవైరోజులు పిల్లల యిళ్ళల్లోనే పూరీ, మిఠాయీలు సద్వినియోగం

చేస్తున్నాను. నేటికి మూడుదినాలనుండి, సర్వేశ్వర బాబుకు అతిథి. ఇతరులను చూడడంవల్ల యిలగాటికి కూడా చటక్ అంటే మొదట కొంచెం ఆదరం కలిగింది. కాని అదెక్కువసేపు నిలవలేదు. చటక్ ప్రశ్నకు జవాబు ఎవ్వరు యివ్వలేక పోయేసరకు తానే యిచ్చాడు— చటక్ దర్పంచూచి, అతనికి కోపం వచ్చింది. వ్యోమకేశబాబు ఘాట పూర్తికాక ముందే చటక్ టక్కున జవాబిచ్చాడు. నిముషాల లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు ఆఖరి కంఠాయములో ప్రవేశించినవి. సతిని గురించీ, సతీత్వాన్ని గురించీ గొప్ప తర్కయుద్ధం ప్రారంభమయింది. సూర్జహాన్ పతివ్రతా లేక కేథరిన్— ఈ సంగతి తేలకముందే ముందు గాజులతో అలంకరించబడ్డ గుండ్రని చేయీ తరువాత నొక్కులవెంట్రుకలూ అటుపిమ్మట చక్కని ముఖం, తలుపు సందులోనుంచి కనుపించినై. దానితో పాటు వినపడింది: "నాన్నా, నా టెస్టు—"

చటక్, తర్కమాపేసి, యువతివైపు చూచి, తల వంచుకొన్నాడు — చూపు యెవరిమీదిరెగా చూడాలో నిశ్చయించుకోలేక పోయాడు. వ్యోమకేశబాబు తర్కసూత్రాన్నే మర్చిపోయి, ముక్కు తుడుచుకో సాగాడు. సర్వేశ్వరబాబు కొంచెం విచలితుడై అన్నాడు "ఆఁ, అలాగే! ఇక లేస్తున్నాములే." తర్వాత చటక్ వైపు చూచి అన్నాడు. "అమ్మాయి, బి.ఏ. పరీక్షలో కూర్చుంటున్నది కాదూ?"

చటక్ గద్గదకంఠంతో "నాతప్పును క్షమిస్తారని నమ్ముతున్నాను" అని ప్రార్థనాపూర్వకమైన దృష్టితో యువతివైపు చూశాడు. కాని, అక్కడ ఎవరూ లేరు—తలుపు మూసివుంది.

సాయంత్రం సినిమాకు వెళ్లుతూ చటక్ అనవసరముగా సర్వేశ్వరబాబు మేడముందు నిలబడ్డాడు. తలుపు మూసి వుండి. మేడపైకి చూపులు పరుగెత్తించాడు. వరండాలో సేవకులను వ్యోమకేశ బాబు నిలబడి వున్నాడు. ఒక్కసారి మూసివున్న కిటికీలు, దర్వాజాలు అన్నీ మూతపడి—మూసినవి తెరచినవి కూడా. వ్యోమకేశుని విషయమై యిది వరకే కనుగొన్నాను. వెళ్లేటప్పుడు పెదవి కొరుక్కుంటూ అని పోయాడు—"లోఫర!"

రాత్రి భోజనం చేసేటప్పుడు యితర సంగతులతో పాటు జారి వచ్చింది–"ఇవ్వాళ్ల ఒక అమ్మాయిని చూశాను." అని.

వదినె ఎప్పటి మాదిరిగానే అన్నది "ఎవరు? మేడం ఫ్యారరా?" రోజూ వింటూ వింటూ వదినెకు చాలా నేర్పు [illegible]

చటక్ అన్నాడు—"కాదు. బెంగాలీ."

మనదిలో మార్పు చూచి వదినె సంతోషించింది.

"చూట్టానికి బాగా అందంగా వుంటుంది కాదూ" అడిగింది.

"కళ్ళల్లో నలుసల్లే మెరమెరలాడే టంత చక్కంది కాదు, కాని చూట్టానికి బాగానే వుంటుంది, సరే" అంటూ చేయి కడుక్కొని లేచాడు.

"ఘుటకుల్ని పంపేదా?" వదినె వెంటనే అడిగింది.

చటక్, మెడ రెండున్నర మూడంగుళాల వారగా పెట్టి అన్నాడు. "ఉఁహూఁ! ఇంకంత దూరం గాలేదు."

వదినె యిక ముందుకు పోలేదు; మరది హిందూ స్త్రీల వైపుకు దృష్టి మళ్లించాడని గ్రహించింది.

రెండవ రోజు కూడా చటక్ అనవసరంగానే సర్వేశ్వరబాబు యింటికి వెళ్లి నిలబడ్డాడు. లోపల యెవరో పాడుతున్నారు. హార్మోనియం శబ్దం పాడే వాళ్ళ గొంతును అణచి వేసింది. అందువల్ల లోపల యెవరు పాడేది తెలియలేదు. పాట బాగా వుంది. నోరు తెరుచుకొని వినసాగాడు.

"మలయ పవను కౌగిలిలోనె పులకరించి
హాయిగా గంతమెత్తు ప్రాయంపు వంశి
విశ్వ మోహాను జిలిబిలి పెదవులంటి
యవశమైపోయి యేమి చేయంగలేదు" (దే.కృ)

పాట పూర్తికాగానే- "సర్వేశ్వరబాబున్నాడా" అంటూ చటక్ యింట్లో ప్రవేశించాడు. కార్పెట్ మీద హార్మోనియం కెదురుగా వ్యోమకేశబాబు కూర్చొని వున్నాడు. ప్రక్కనే వేడి వేడి వంకాయ బజ్జీ, ఒక టీకప్పూ పెట్టి వున్నాయి. చటక్ శత్రుపురిలో ప్రవేశించినట్లుగా భావించాడు. అలవాటు

ప్రకారం జేబులో చెయ్యి పెట్టాడు. పిస్తోలుకు బదులు బ్లూపెన్సిలు చిక్కింది. దాన్ని గుప్పెట్లో పట్టుకొని, వ్యోమకేశబాబు వంకకొర కొర చూస్తూ అన్నాడు "ఇంకా మీరు ఇక్కడే వున్నారా?"

వ్యోమకేశ బాబు స్ప్రింగ్ మాదిరిగా లేచి మూడడుగులు వెనక్కు వేశాడు. టీకప్పు తిరగ పడింది. చటక్ దొర్లాడే టీకప్పువంక వేలు చూపిస్తూ అన్నాడు —"అది సరిగ్గా నిల బెట్టండి."

వ్యోమకేశబాబు తత్తరబిత్తర లాడుతూ వెనక్కు పోవడం, టీకప్పు దొర్లటం, బహుశా యింట్లో వినప డొచ్చు. నిన్నటి మాదిరిగానే తలుపు తెరచుకొని, నిన్నటావిడే ప్రవేశించింది. చటక్ ఒకకన్ను కొద్దిగా మూసుకొని రెండోకన్ను బాగావిప్పుకొని చూశాడు.

యువతి అన్నది. "నాన్నగారు ఇంట్లోలేరు."

చటక్ చేతిలో పెన్సిలు వణకింది. చాలా మృదు స్వరముతో అడిగాడు."అయితే కూర్చోమంటారా?"

యువతి అన్నది. "నాకు యగ్జామినేషన్ వుంది."

చటక్ కళ్లు నిప్పులు కక్కినై. మనసులో గొణు క్కొన్నాడు 'వ్యోమకేశబాబుకు వంకాయ బజ్జీలు, టీ,—నాకేమో యగ్జామినేషన్!' పైకన్నాడు "సరే!"

యువతి వెళ్లిపోయింది.

చటక్ వ్యోమకేశునివంక చూచి అడిగాడు. "ఇంకెన్నాళ్లుంటారు?"

"సర్వేశ్వరబాబు ఏదో తేల్చేవరకు," వ్యోమ

కేశవబాబు యింకోసారి అలాగే వెకిలిగా నవ్వేస్తూ అన్నాడు.

చటక్ యిక ఆగలేక, త్వరగా వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి శోభా దా, గృహనంక మాని సర్వేశ్వర బాబు కూతురు కూడా, చాలా భాగము యిక్కడే వుంటుందని తెలిసికొని పట్టున లైటు ఆర్పివేశాడు.

మర్నాడో రోజు హృదయనేమి వ్యాసకేశవుడు అమలతో అన్నాడు "నేను వెళ్ళాల్సి వచ్చేట్టుంది." అమల అన్నది "సరే, నాన్నగారితో చెప్పి వెళ్ళండి."

సర్వేశ్వరబాబుతో యిదివరకే చెప్పాడు. పిల్ల కూడా అంగీకరిస్తుందన్నాడు సర్వేశ్వర బాబు సంతోషించి పిల్ల అనుమతి కోరడానికి అనుమతించాడుకూడా.

వ్యాసకేశబాబు అన్నాడు "నేను వెళ్ళేవాణ్ణి కాదు కానీ—"

అమల యింగ్లీషు హేండ్‌లెట్ తిప్పి పెడుతూ అడిగింది "కానీ ఏంటిదీ?"

"చటక్ బాబుకు నే నుండటం ఇష్టంలేదు." అని దీర్ఘ శ్వాస వొకటి విడిచాడు.

"చటక్‌తో మీకేమి సంబంధం? ఈయింటి యజమాని అతనేనా?" అమల అడిగింది.

"కాకపోయినా మీ మిత్రుడేగా!"

అమలకు కోపము వచ్చింది. "మాకు మిత్రుడూ గిత్రుడూ ఏమీ కాడు. ఉండండి మీరు; నేను చూస్తాను" అన్నది.

వ్యోమకేశబాబు సంతోషం పట్టలేక వుబ్బిపోయి హాల్లోవున్న తలుపులు, కిటికీలు, అన్నీ బిగించేశాడు.

అరఘంట అయాక తలుపు దగ్గర చటక్ గొంతు మాదిరిగా వినిపించింది. "సర్వేశ్వర బాబున్నాడా?"

వ్యోమకేశబాబు తలుపు గడియ వంక చూస్తూ జవాబిచ్చాడు—"లేడు. అసలు య్యాగ్జామినేషన—"

బయట కోపంతో గర్జించినట్టు అస్ఫుటంగా వినపడింది. తర్వాత ప్రశ్న—"తమరు యీ వ్యాళకూడా వున్నారా?"

వ్యోమకేశబాబు వెనుక వాకిలివంక చూశాడు. అమల తలుపు కానుకొని చదువుతూ వుంది. కొంచెం దర్పంగా జవాబిచ్చాడు- "ఆఁ. వున్నాను."

"బయటకు వస్తారా?"

"రాను" అని హార్మోనియంతీసి పాట ఎత్తుకున్నాడు—"మలయ పవను—"

తర్వాత హార్మోనియం ఆపేసి తలుపు దగ్గరగా చెవిపెట్టేడు, కాని బయట ఏ శబ్దమూ వినిపించలేదు.

అబ్బాయి యిష్టపడ్డాడు. ఇక అంతా అమ్మాయి యిష్టంమీదే ఆధారపడి వుంది. వ్యోమకేశబాబు అమ్మాయి వంక చూశాడు. కాని, ఆమె ముఖంలో ప్రణయ భావంగానీ, లజ్జ భావంగానీ, ఏమీ కనిపించలేదు.

*　　　*　　　*

మొగల్ థియేటర్‌లో ఆవాళ 'హేంమ్‌లెట్' టాకీ. సర్వేశ్వర బాబుకు ఏదో పని వుండటం చేత అమల వెంట వెళ్ళలేకపోయాడు. వ్యోమకేశ బాబు అమల షేక్స్ పియర్ నోటుబుక్కు చంక బెట్టుకొని, అమలతో ట్రాం ఎక్కాడు.

ఇంటర్వెల్లో అకస్మాత్తుగా వ్యోమకేశబాబు భుజం మీద ఎవరో చేయి వేశారు. వ్యోమకేశ బాబు గాభరాపడి వెనక్కు చూశాడు — చటక్! చటక్ అన్నాడు—"బయటకు రండి" అమల నోటుబుక్కు చంకలో గట్టిగా అదుముకొంటూ వ్యోమకేశబాబు అన్నాడు—"ఇక్కడే చెప్పండి."

"ఇక్కడ చెప్పేమాటకాదు." అంటూ వ్యోమ కేశబాబు చెయ్యిపట్టుకొని లాగాడు.

"బయటికి వెళ్ళరాదూ?" అమల అంది.

ఏంచేస్తాడు! బయటికి వెళ్ళి నిలబడ్డాడు. చటక్ అన్నాడు—"యింకా కొంచెం ముందుకు, ఆ లెదర్ గోడౌన్సు వెనకకు." మంత్ర ముగ్ధునివలె వ్యోమ కేశబాబు చటక్‌ను అనుసరించాడు. చటక్ ఎడమ చేతిలోవున్న ఆక్స్ఫర్డ్ యెడిషన్ షేక్స్పియర్ కుడి చేతిలోకి తీసికొంటూ అన్నాడు—"విను, వ్యోమ కేశ్! ఈప్రపంచంలో అమలను ప్రేమించేవా రిద్ద రుండటానికి వీలులేదు. నీవన్నా వుండాలి; నేనన్నా వుండాలి. ఈచీకటిరాత్రిలో, ఈనిశ్శబ్దమైన గల్లీలో— పహారావాడు కూడాలేడు. నీతో డ్యూయల్ ఫైట్

(ద్వంద్వయుద్ధం) చేస్తాను. గెలిచినవారిది అమల!”

వ్యోమకేశుడు కంపిస్తూ అన్నాడు— “నేను చేయలేను.”

“చేయాలి నీవు, కవర్డ్! గల్లీ కటువైపు నిలబడు. నీ చేతిలో నోటుబుక్కుంది; నా చేతిలో షేక్స్పియర్; ఇవే పిస్తోళ్లు. వదలేసెయ్ గుండు! ఒక్, టూ, త్రీ!”

బఁయ్ మంటూ రెండు వైపులనుంచీ పుస్తకాలు వచ్చేస్తున్నాయి. కాని లక్ష్యమువరకు చేరకముందే, సైకిలు ముందు చక్రానికి వచ్చి కొట్టుకున్నాయి. సైకిల్ వాలా దిగాడు. వ్యోమకేశుడు ఉత్తరపువైపు పరుగెత్తాడు. చటక్ దక్షిణావైపుకు క్లైవ్ బ్రూక్స్ మాదిరి పెద్దపెద్ద అంగలు వేసికొంటూ, జారుకొన్నాడు. సైకిల్ వ్యక్తి అటు యిటూ చూశాడు. ఎక్కడా పోలీసులు లేరు.

పుస్తకాలు రెండూ భుక్తం చేసుకున్నాడు.

వాస్తవంగా యిది కథగాదు, నవల. కాబట్టి పాఠక, పాఠికలు సహజంగానే అడగ వచ్చు—అమల గతి ఏమైందని ?

ఏమీ కాలేదు. అమల యింటికివచ్చి టీ తయారు చేసి త్రాగింది. తర్వాత “వ్యోమకేశబాబు ఎక్కడున్నాడు ?” అని అడిగింది. కాని ఎవ్వరూ జవాబు చెప్పలేదు.

రెండవరోజున చూచింది—వ్యోమకేశ బాబుకై

వుంచిన పూరీ కూరా అలాగే మూత పెట్టివున్నది. వ్యోమకేశుని జాడలేదు. "నా నోటుబుక్కు—" అని అమల తండ్రిని అడిగింది.

"నేను చూడలేదు. వ్యోమకేశబాబు యిచ్చి పోలేదా ?" సర్వేశ్వరు డన్నాడు.

"నా యగ్జామినేషన్—చటక్‌బాబు యింటికి వెళ్లు నాన్నా, వ్యోమకేశబాబు అక్కడ వుంటాడేమో !" అమల అన్నది.

సర్వేశ్వరబాబు వెళ్ళాడు. చటక్ మంచముమీద పడివున్నాడు. గళ్ళీలోనుంచి పారిపోయేటప్పుడు కిల్లీ కొట్టువాడు దొంగఅనుకొని వెంటపడితే డగ్లస్ ఫైర్ బ్యాంక్సు స్టైల్లో ఎగిరి రిక్షా ఎక్కబోయి చార్లీచాప్లిన్ స్టైల్‌లో వెనక్కి పడ్డాడు. పెద్దదెబ్బ తగిలింది. ఈ సంగతి సర్వేశ్వర బాబుకు తెలియలేదు. వ్యోమకేశ బాబుకానీ, నోటుబుక్కుగానీ లేదనిమాత్రం తెలుసు కొన్నాడు.

అమల పాపం ఏడ్పుమొఖం పెట్టింది. వ్యోమకేశ బాబు కోసం కాదు, నోటుబుక్కు కోసం. రేపే ఆమె టెస్టు.

ఇంతలో బయట యెవరో తలుపుకొట్టారు. సర్వే శ్వరబాబు వెళ్ళి తలుపు తెరిచాడు. ఒక యువకుడు హాలులో ప్రవేశించి అడిగాడు. "మిస్ అమలాఘోష్ యిక్కడ—"

అమల లేచి నిలబడుతూ అన్నది. "నేనే."

"ఇదిగో మీ నోటుబుక్కు. నిన్న రోడ్డుమీద దొరికింది" యువకుడు అన్నాడు.

అమల ముసిముసి నవ్వు నవ్వుతూ అంది. "మీరు నన్ను రక్షించారు. పుస్తకంకోసం వెదకి వెదకి ఏడ్పు వచ్చింది. మీకు ఎక్కడ దొరికింది?"

ఆగంతకుడు వీరేశదాసు నవ్వుతూ అన్నాడు. "అసంగతి అడుగబోకండి. మీ నోటుబుక్కుతో పాటు యిదికూడ తీసికోండి. నానోట్సు. స్టీఫెన్ దొర గారు చెప్పింది, ఉపయోగించవచ్చు."

అమల అన్నది— "థాంక్సు! టీ పుచ్చుకోండి" టీ అయింది.

ప్రొఫెసర్ వీరేశదాసు ఆరోజు క్లాసుకు ఫస్టు పీరియడు అటెండు కాలేక పోయాడు.

చటక్ తిరిగి ఆరోగ్యం పొందాడు.

మళ్ళీ ఒకరోజున అనవసరంగానే సర్వేశ్వరబాబు యింటి కిటికీ వద్దకువచ్చి నిలబడ్డాడు. లోపలకుచూచి ఆంటోనియో మూర్ఖో మాదిరిగా కనుబొమ్మలు చిట్లించు కొన్నాడు. ప్రొఫెసర్ వీరేశదాసుకు చాలా దగ్గరగా కూర్చొని, అమల షేక్స్పియర్ చదువుతూ ఉన్నది. ఛిక్!

చటక్ యింటికి తిరిగివచ్చేటప్పుడు త్రోవలో వ్యోమకేశబాబు కారపు శనగలు తింటూ పోవడం చూశాడు. చటక్ వాడియెదుటకు పోయి డగ్లస్

ఫైర్ బ్యాంక్సు స్టైలులో నిలబడి అన్నాడు "ఇప్పుడు?"

గొంతులో శెనగలపొడి అడ్డపడింది; కొంచం దగ్గి గొంతు సవరించుకొని వ్యోమకేశబాబు అన్నాడు "అమల యింటికి మళ్ళీ నే నెప్పుడెళ్ళేనూ ?"

చటక్ ఆమాట వినకుండానే మళ్ళీ రెట్టించాడు— "ఇప్పుడు ?"

"గ్రేస్ట్రీటుకు పోతున్నా—అక్కడ ఒక అమ్మాయి వుంది" అంటూ వ్యోమకేశబాబు ఆగివున్న ట్రాం ఎగిరి ఎక్కాడు.

చటక్ కదలిపోయే ట్రాం వంకచూచి రోనాల్డు కోల్మను మాదిరి వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు— "కవర్డ్ !"



నారీద్వేషి

ఇంతకుపూర్వం చటక్ శిష్యుని ప్రసంగం కొంత వచ్చింది. అతన్నిగురించి సవిస్తారంగా వ్రాయటం అవసరం. అయినా అతి సంక్షేపంగానూ, అవలీలగానూ వ్రాస్తున్నాను. ఇది కథ కావచ్చును, నవల కావచ్చును. ఇతిహాసం అయినప్పటికీ ఆశ్చర్యంలేదు.

సోమేశ్ సమద్దార్ హ్రస్వనామధేయం సోమూ. యూనివర్సిటీలో ఫిఫ్త్‌యియర్ స్టూడెంటు (మొదటి సంవత్సరం ఎం. ఏ). జీవనాంకసంఘానికి ప్రెసిడెంటు కూడాను. ఈ సంఘాన్ని సృష్టించినవారు సోమూ, చటక్‌లు. చటక్ దీనికి పాట్రన్ (patron). కొద్ది ధన సహాయం కూడా చేశాడు.

ఈ సంఘము యొక్క క్రీడ్ (creed) ఏమంటే 'జీవిత మొక మహా నాటకం; ప్రతి ఒక్క రోజూ దానిలోని ఒక్కొక్క కొత్త దృశ్యం. ఆహారంలో, విహారంలో, ప్రతీహారంలో, వ్యతీహారంలో—అన్నిటిలో యీ నాటకపు అనుభూతిని పొందటమే మానవజీవితానికి చరమలక్ష్యం.'

కాని హఠాత్తుగా సోమూ యీ సంఘనీతికి విరుద్ధమైన గర్హితకార్యం ఒకటి చేశాడు.ఫలితం, జీవనాంక సంఘానికి జీవనాంత మయింది. చటక్, సోమూలకు స్నేహావిచ్ఛేద మయింది. భవిష్యత్తులో సోమూ ఈ దుష్కర్మానికి ఫలం ఏమనుభవిస్తాడో ఎవరు చెప్ప గలరు? జరగబోయేదేమిటో జరిగి తీరుతుంది. దాన్ని

గురించి తల పగలగొట్టుకోవటం వ్యర్థం. కాన ఇక్కడ జరిగింది మాత్రమే వ్రాస్తున్నాను.

సోమూ చటక్‌కు భావదాస్యుడు. థర్డ్ క్లాసులో ఇద్దరూ కలిసినప్పటినుంచీ వదలకుండా సినిమాలూ, థియేటర్లూ చూస్తూవస్తున్నారు. వివాహం చేసుకోమని ప్రతిజ్ఞ కూడా చేసుకున్నారు. హాలీవుడ్ అందగత్తె వచ్చి తమ్ము చేపట్టమని ప్రార్థించినా చేసుకోరు !

సోమూ నాయనమ్మా, వదినా యిద్దరూ తిరుపతి వెంకన్నకు ముడుపులుకూడా కట్టారు. ఏం లాభం? సోమూమతి మాత్రం మారలేదు. అయినా ఒకసారి వదినా నాయనమ్మలు సోమూను బలవంతపెట్టి ఒక పిల్లను చూడటానికి పంపారు. దానికి ఫలితంకూడా వికటంగానే పరిణమించింది.

అది ఈ విధంగా జరిగింది.

శివరాత్రి నాటిరాత్రి అనార్కలీ నాటకం చూసి సోమూ ప్రొద్దుపోయి యింటికి తిరిగివచ్చాడు. వరండాలో దాసీది పండుకొని ఉంది. దాని పేరుకూడా అనార్కలీ—అనార్ అనే పిలుస్తూ ఉంటారు.

నిద్రపోయే అనార్‌ను చూడగానే సోమూలో జహాంగీర్ ప్రవేశించాడు. రెయిలింగ్ ఆనుకుని, కుడిచేయి పైకెత్తి, "ఈమె ఆ అనార్కలీయేనా? బాల్యకాలంలో ఎవరినైతే—అనార్కలీ—అ—" అని అభినయ సహితంగా చెప్పసాగాడు.

అనార్ హఠాత్తుగా మేలుకొని చీత్కారం చేసింది. నాయనమ్మ జపమాల వదలి పరుగిడి వచ్చింది. వదినె లబలబ లాడుతూవచ్చి సోమూ నెత్తిన కడివెడు చన్నీళ్లు కుమ్మరించింది.

మరుదినం వదిన నాయనమ్మ లిద్దరూ కూడబలుక్కొని ఉపవాసం చేయసాగారు. సోముం విధిలేక పాల్పాడాలో ఉండే విశ్వాసబాబు యింటికి పెళ్ళి కుమార్తెను చూడబోయాడు. ఇదివరలో చాటుగా పెళ్ళివిషయమై ప్రస్తావన జరుగుతూనే ఉంది. ఎక్కువ ఆలస్యం చెయ్యకుండానే పిల్ల సింగారించుకొని ఎదుటికి వచ్చింది. సోమూ ఆ అమ్మాయి ఎడమచెయ్యి గట్టిగా పట్టుకొని 'కచదేవయాని' లోని కచునిమాదిరిగా చదివాడు.

"పతికి యోగ్యుడను గాను కుమారీ,
బ్రహ్మచర్యవ్రతధారిని నేనూ—"

పిల్ల గడగడా వణకసాగింది. భయంతో నయిందీ తెలీదు—సిగ్గుతో నయిందీ తెలీదు. ఆపిల్ల అన్న అవినాశుడు, "ఆఁ! ఆఁ!" అంటూ పరుగెత్తుకొచ్చాడు. కాని ఫస్టుక్లాసులో ఫస్టున పాసయిన సోమేశ్ సమద్దార్ వంటిమీద చెయ్యి వెయ్యటానికి సెకండు యియర్ తప్పిన కుర్రవాడికి సాహసం చాలక పోయింది. సోమూ బంతివలె లేచి ట్రామెక్కి ఇంటికి చేరాడు.

ఇక తన వివాహ విషయమై ఆలాప విలాపా

లేమైనా జరిగాయంటే కాలువ ఒడ్డున ఉన్న నిష్క్రియానంద మఠంలోకి వెళ్ళి సన్న్యాసం పుచ్చుకొంటానని, — పిల్ల నచ్చిందో లేదో తెలుసుకోవాలని వచ్చిన వదినె నాయనమ్మలను సోమూ భయపెట్టాడు.

ముప్ఫై రెండు పళ్ళలో మిగిలిఉన్న ముందు రెండు పళ్ళతో నాలుక కొరుక్కుని నాయనమ్మ అంది— “శివ, శివ! అలా అనకూడదు నాయనా!”

సోమూ తన చదివేగది తలుపు తాక్కున వేసుకొని అన్నాడు—“అంటాను! లక్షమాట్లు అంటాను! ఆకాశంలో చంద్రతారలు సాక్షి! స్వర్గంలో మందాకిని సాక్షి!” తరవాత ఇక వినపళ్ళేదు. కిటికీ తలుపులు కూడా బిగించుకున్నాడు.

వంటయింట్లో కూర్చుని ‘దుర్గేశనందని’ చదువుకుంటున్న వదినె పుస్తకంలో మొహం పెట్టి వెక్కి వెక్కి ఏడవసాగింది. ఇక వివాహప్రసంగం ఎవ్వరూ ఎత్తలేదు.

ఇది భూమిక.

ఇక కథారంభం.

ఆషాఢస్య ప్రథమదివసే — నవమేఘభారంతో ఆచ్ఛన్నమైవున్న నీలాకాశం ఒక తరుణి సర్వాంగాలూ చుట్టుకొన్న నీలిరంగు చీరె చెరగు వలె వుంది. మెరుపులు కూడా మెరుస్తున్నాయి—ఆ చెరగున కుట్టిన బుటేదారీపనివలె. ఆకాశంలో మేఘ

గర్జన, క్రింద ట్రాం గరగర. ప్రతి గల్లీమూలనూ కారపు శనగలు అమ్మేవాళ్ళ విరామంలేని కేకలు.

సోమూ ఒక పొట్లం కారపుశనగలు కొని బస్సు యెక్కాడు. పది గంటల బస్సు కావటంవల్ల ప్రయాణీకులు నిండుగా ఉన్నారు. వెనుక సీట్లలో ఒక మూల కాస్త చోటుంది. సోమూ పుస్తకాలు ప్రక్కన పెట్టుకొని కూర్చున్నాడు.

బస్సు పోతూ పోతూ ఆగింది. చేతుల్లో పుస్తకాలూ, నోటుబుక్కులూ పట్టుకొని ఒక విద్యార్థిని వచ్చి ఎక్కింది. బస్సులో ఉన్నవాళ్ళంతా ఒక్కమాటు మెడ చాచి చూచారు. అందులో సోమూ ఒక్కడు మాత్రమే నిర్వికారభావంతో చూచాడు.

బస్సు కదిలింది. యువతి ఒక్కసారి బస్సంతా చూచి సోమూ వద్దకు వచ్చి నిలబడి లోలుప దృష్టితో సోమూ ప్రక్కన వున్న పుస్తకాలవంక చూడసాగింది. పుస్తకాలు తీస్తే ఆమె కూర్చోటానికి చోటు దొరుకుతుంది. కాని అంత దగ్గరగానా ! సోమూ సర్వాంగాలూ సూదులతో పొడిచినట్లయింది. ఏవగింపుతో అతను పుస్తకాలు తీసుకొని లేచి నిలబడ్డాడు.

యువతి అవలీలగా కూర్చుని అంది—"థాంక్స్ ! ఎక్కడకు పోతున్నారు ?"

సోమూ చేతులోని పుస్తకాలను నిర్దయగా తలుపుతూ అన్నాడు—"పట్నానికి!"

యువతి అంది—"అవి దర్భాంగా బిల్డింగ్స్ * కావుగదా ?"

సోమూ అదేవిధంగా నిర్వికార భావంతో అన్నాడు—"ఆఁ!"

యువతి అంది—"పదండి నే కూడా వస్తాను."

సోమూ అన్నాడు—"థాంక్స్!"

ఇద్దరూ ఒక క్లాసులోనే చదువుతున్నారు. ఒకరి మొహం ఒకరు ఇదివరకే ఎరుగుదురు. సంభాషణకు మాత్రం ఇదే మొదలు.

కమలకూడా ఫస్టుక్లాసులోనే పాసయింది, సోమూకు రెండుమెట్లు దిగువగా. అతనితో మాట్లాడాలని చాలారోజులనుంచీ ఆమెకోరిక—చదువులో సహాయంగా ఉంటాడని. కాని సోమూ స్వభావం సంగతి విన్నాక దగ్గరకు పోవటానికే భయపడ్డది. దైవయోగంవల్ల ఇవాళ పరిచయం అయినందుకు చాలా సంతోషించింది. అతని స్వభావాన్ని కూడా బాగా గుర్తించింది.

బస్సు దిగి టకటకా సోమూ మూడో అంతస్తుకు ఎక్కేవరకు వాకిట్లోనే కమల ప్రత్యక్షమయింది. ఆమె లిఫ్ట్ ద్వారా ఎక్కింది. సోమూను చూడగానే కారపుశనగలపొట్లం అందిస్తూ అంది—"తీసుకోండి. బస్సులో వదలెట్టి వచ్చారు."

ఇలా అసంగతంగా స్నేహితం చేసుకోబోవటం

---

* యూనివర్సిటీ భవనాల్లో కొన్ని భవనాలు.

చూచి సోముూకు నొత్తుముంశిుచి. "అక్కర్లేదు. టిఫిన్ తీసుకోండి" అన్నాడు.

కమల అంది—"థాంక్స్!"

అయిదు నిమిషాలు గడిచాక.

సోమూ తదేకధ్యానంతో ఏదో రాసుకుంటున్నాడు. కమల వెనగ్గావచ్చి అడిగింది—"పెన్సలు కాస్త యిప్పిస్తారా?"

సోమూ తలతిప్పి చూచాడు. లోలోపల పళ్లు నూరుతూ జేబులోనుంచి కానీ బయటకు తీసి డస్కుమీాద పెట్టి అన్నాడు—"తీసుకుపోయి కొనుక్కోండి."

కమల కానీ తీసుకొని అంది—"థాంక్స్!"

తరువాత, నాలుగు గంటలకు.

సోమూ లైబ్రరీలో కూర్చుని 'అపాలోజియా' (Apologia) నూతన సంస్కరణంమీాద నోట్సు రాసుకుంటున్నాడు. కమల వచ్చి తెరచిఉన్న పుస్తకం మీాద కానీ వేస్తూ అంది—"కారపు శనగలకానీ—"

పుస్తకంమీాద ఒకగుద్దు గుద్ది పెదవి కొరుకుతూ సోమూ అనబోయాడు—"డా—" ఇంతలో ఎదుట ప్రొఫెసరు గోపాల బాబును చూచి "—ంక్స్!" అని పూర్తి చేశాడు.

కమల వెనుకనుంచి మృదుస్వరంతో "డాంక్స్" అని ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

సోమూ ముందున్న ఇంగ్లీషు పుస్తకంలోని అక్షరాలు పార్సీ అక్షరాల మాదిరిగా అలుక్కుపోయినై.

ఇక ఆ రోజుకు నోట్సు రాయటం పడలేదు.

సాయంకాలం నాయనమ్మతో పాటు వదినె మిద్దె మీదికి వచ్చేటప్పటికి సోమూ కారాబద్ధ జగత్సింహుని వలె అటూ యిటూ పచారుచేస్తూ గొణుక్కుంటున్నాడు — కమలా, చపలా, తబలా — హూఁ ,హూఁ—"

ఈఅస్థిరతకు కారణం ప్రాస కుదరక పోవటం అని లేఖకుడు ఊహిస్తున్నాడు. మనమడి మనస్సు కమలాఫలాల మీదికి పోయిందని నాయనమ్మ అనుకుంది. కమల అనేది ఒకపిల్లపేరు కావచ్చుని వదినె అంచనా వేసుకుంది. వదినె, నాయనమ్మలు చప్పుడు చెయ్యకుండా వచ్చినవారు వచ్చినట్టుగానే వెళ్లిపోయారు. నేను మాత్రం లేఖకుణ్ణి కావటంవల్ల కథ పూర్తి చెయ్యటం కోసం అదృశ్య రూపంతో సోమూతో పాటు ఉండిపోయాను.

ఒక గంట కష్టపడి 'లా' చివర గల చెడు శబ్దాలన్నీ కూర్చి ఒక కవిత్వం తయారు చేసి పగతీర్చుకున్న సంతోషంతో వాలు కుర్చీమీద జారగిలబడి నిట్టూర్చాడు.

మర్నాడు.

ప్రొఫెసర్లు రావటాని కింకా వ్యవధానం ఉంది. సోమూ కోపంతో కమలా, ఆమె సహాధ్యాయినులూ కూర్చునే బెంచీవేపు అప్రియత్నంగా చూస్తు

న్నాడు. ఇంతలో వెనుకనుంచి ప్రశ్న వినపడింది—
"ఇవాళ టెంపర్ ఎలా ఉంది సమద్దార్‌జీ ? "

సోమూ తిరిగి చూచాడు—కమల! క్లాసు నిండా పిల్లలు. వచ్చిన కోపాన్నంతా దిగమింగి నిన్న సాయంత్రం రచించిన కవిత్వం అందిస్తూ అన్నాడు—"ఇది తమదే, తీసుకు పోండి."

కమల కాగితం తీసుకొని "థాంక్స్ !" అంటూ వెళ్లిపోయింది.

సోమూ లోలోపల గుర్రు పెట్టాడు.

కమల చేసిన పరిహాసానికి చక్కని జవాబు ఇచ్చా నన్న ఆనందంలో సాయంత్రం సినిమా చూచి సోమూ ఇంటికి వచ్చేటప్పటికి వదినె పెద్దకవరు ఒకటి యిచ్చింది. సోమూ మూడో అంతస్తుకు వెళ్లి విప్పి చూచాడు. అందులో యిలా వ్రాసి ఉంది:

'థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్. నాకు చిత్రం గీయటం తెలుసు కాని కవిత్వం వ్రాయటం చేతకాదు. అందువల్లనే—

ఇట్లు,
క మ ల.'

దళసరిగా వున్న చదరపు ఆర్టుపేపరుమీద యీ నాలుగు పంక్తులూ వ్రాసి ఉంది. కాగితం తిప్పిచూచే వరకు అచ్చంగా సోమూ మాదిరి చిత్రం ఒకటి గీసి ఉంది. కారపు శనగల పొట్లం ఒకటి మాత్రం అధి

కంగా నెత్తిమీద ఉంది. క్రింద పేరు—"కారపు శనగల సమద్దార్!"

ఎగ్గూ సిగ్గూ లేనిపిల్ల! చేతికందితే జుట్టు పట్టుకొని వీపుమీద నాలుగు వేసేవాడు! సోమూ పిడికిలి బిగపట్టి చేతులు విసర సాగాడు.

ఉత్తరం ఎక్కణ్ణించి వచ్చిందో కనుక్కోవాలని వచ్చిన వదినె కిటికీగుండా ఇదంతా చూచి అడిగింది-"అదేమిటి, మరిదీ! ఎవరినీ కొడుతున్నావు?"

ఎత్తిన చేతిని కోటుజేబులో పెట్టుకుంటూ సోమూ జవాబిచ్చాడు—"వేధించబోకు! ఎక్సర్‌సైజ్ చేసుకుంటున్నా."

వదినె మళ్ళీ ప్రశ్నించింది—"డంబెల్స్ ఏవీ?"

జేబులో పెట్టిన చెయ్యి తీసి పిడికిలి విప్పుతూ సోమూ అన్నాడు—"ఇక డంబెల్సు అక్కర్లా. ముద్గరాలు కావాలి!"

సోమూకళ్ళు చూసేవరకు వదినెకు భయం వేసి తత్తరబిత్తర లాడుతూ దిగిపోయింది. సోమూ మళ్లీ చిత్రంవంక చూచాడు. ఈచిత్రంముందు అతనికవిత్వం పధూపానికీరాదు. ముల్లుతీసి కొర్రుపెట్టుకొన్నట్టయింది.

ఇంతలో నాయనమ్మ వచ్చి అడిగింది—"త్రిఫల కషాయం తెచ్చేదా, నాయనా?"

సోమూ తీవ్రస్వరంతో అన్నాడు—"త్రిఫలకషాయం లాభంలేదు—షట్ఫలకషాయం కావాలి."

త్రిఫలకషాయానికి బదులు షట్ఫలకషాయం ఇవ్వ

వచ్చునేమో కనుక్కురమ్మని నాయనమ్మ దాసీ దాన్ని వైద్యునియింటికి పంపింది.

త్రి) ఫలకషాయం త్రాగినా ఆరాత్రి సోమూకు నిద్ర పట్టలేదు. రాత్రంతా మేలుకొని కమల చేసిన యీ పరాభవానికి ప్రతిక్రియ ఏమిటా అని ఆలోచించాడు. ఇక కవిత్వంతో కుదరదు. కమలఫొటో కనక ఒకటి దొరికితే గొప్పచిత్రకారునివద్దకు వెళ్ళి వ్యంగ్యచిత్రం (cartoon) ఒకటి గీయించవచ్చు. ఇది బాగానే ఉంది. కాని ఫొటో దొరికే దెలా? ఆమె నడిగితే గుట్టంతా బయటబడుతుంది! అయితే—

ఉపాయం తట్టకపూర్వమే తెల్లవారింది. కొన్సేపు అటలాంటా, కాన్సేపు కమలా, కొన్సేపు మిల్టన్—యీ విచిత్రవిషయాల తాకుడుకు అతని మనస్సు అవసన్నమై పోసాగింది. ఇంతలో పదిగంటలయింది. సోమూ పుస్తకాలు చాతబట్టి ట్రాం ఎక్కాడు. ట్రాం కొంచెం దూరం పోయిందో లేదో కమల ఒక సహాధ్యాయినితోవచ్చి ఎక్కింది. సోమూ పుస్తకాలు చేత పట్టుకొని దిగటానికి ఉపక్రమించాడు. కమల ప్రశ్నించింది—"ఎక్కడకు వెళుతున్నారు?"

"కారపుశనగలు కొనుక్కోటానికి."

కమల ముసిముసినవ్వు నవ్వుతూ అంది—"నాక్కూడా తెచ్చిపెట్టండి—థాంక్స్!" వెంటఉన్న సఖి కిలకిల నవ్వింది. సోమూ గుడ్లురుముతూ దిగిపోయాడు.

ఒక గంట అయాక కమల డెస్కు మీదికి ఒక పొట్లం వచ్చింది. విప్పిచూస్తే కారపుశనగలకు బదులు అరటిపండు తొక్క లున్నవి. కమల నవ్వుకుంది.

కమలకు కోపం రాకపోవటం తను కూర్చున్న చోటినుంచి సోమూ చూస్తూనే వున్నాడు. తను ప్రయోగించిన అస్త్రం యిలా పారకపోవటం చూచి మొహం మాడ్చుకున్నాడు.

బడివదిలాక గోల్ దీఖివద్ద నిలబడి సోమూ బస్సు కోసం నిరీక్షిస్తున్నాడు. కమల సహపాఠినులతో సహా వెనుక నిలబడి నోటిమీద జేబురుమాలు పెట్టుకొని నవ్వుతో వుండటం అతను చూడలేదు. బస్సు ఎక్కిన తరువాత కమలను చూచాడు.

"తమకు ప్రియతమమైన వస్తువు నాకు పంపారు—అందుకు థాంక్స్ !" కమల కౌతుకంగా అన్నది.

సోమూ ముఖం త్రిప్పుకున్నాడు. ఆ పిల్లను పళ్ళతో పీకి, గోళ్ళతో రక్కి——ముక్కలు ముక్కలు చెయ్యాలన్నంత కోపం వచ్చింది.

మరుదినం సోమూ కాలేజీ టైముకు ఒక గంట ముందుగా బయలుదేరి బడి వదలక పూర్వమే యింటికి తిరిగి వచ్చాడు. కాలేజీలో తనకు తెలియకుండానే కమలవంక గంభీరంగా చూచాడు. కమల కూడా అతని వంక కౌతుకంగానూ, వెటకారం గానూ చూచింది !

ఈవిధంగా దాదాపు పదిహేను దినాలు గడిచినై.

ఈమధ్య వీరిద్దరికీ ఏవిధమైన సంభాషణా జరగక పోయినప్పటికీ పగ తీర్చుకోవాలనే సంకల్పం సోమూ బుర్రలో గూడు కట్టుకుంది. ఒక తుచ్ఛ స్త్రీ తనను పరాజితుని చేసి తన కళ్ళముందు యిలా స్వేచ్ఛగా తిరుగుతూ ఉండటం సోమూ సహించలేక పోయాడు! వదినెకు యీ సంగతంతా చెబితే దీనికి ప్రతిక్రియ చెయ్యటానికి ఏదైనా సదుపాయం చేసేదే. కాని ఒక స్త్రీని అణచటానికి ఇంకో స్త్రీని ఆశ్రయించటం సోమూకు సుతరామూ యిష్టం లేదు.

ప్రతిక్రియ చెయ్యక తప్పేదీ లేదు. రోజూ అతన్ని చూచి కమల కౌతుకంగా నవ్వుతూ ఉంది. పైగా బస్సులో ఎక్కడ కలుస్తుందో అనే భయం మూలాన క్రమంగా క్లాసులో సోమూ నాగాలు పెడుతున్నాడు. ఏ విధంగానైనా కానీ కమలను మాత్రం ఎప్పటికీ నోరెత్తకుండా చేయాలి.

ఆవాళ సమయం చిక్కింది.

కాలేజీ వొదిలారు. కమల మరిద్దరు సహాధ్యాయినులతో కలిసి కారెక్కి టాక్సీవానితో బొటానికల్ గార్డెన్సుకు పోనిమ్మని చెప్తాతోంది. సోమూవిన్నాడు. అయిదారు నిమిషాలు ఆలోచించి దారినపోయే టాక్సీని ఆపి డ్రైవరును హెచ్చరించాడు—"బొటానికల్ గార్డెన్సు."

బొటానికల్ గార్డెన్సు. సాయంకాలం స్నేహితురాండ్రు చెట్లూ చామలూ నిరీక్షిస్తూ తిరుగుతు

న్నారు. కమల మాత్రం ఒక బెంచీకి చేరగిలబడి కూర్చుంది. దాపున ఎవరూ లేరు. సోమూ ఒక పొద చాటున నక్కి పీలుకోసం వేచివున్నాడు. కమలసఖులు కొంచెం దూరంగా పోగానే సోమూ ఎదుటపడి అన్నాడు—"కారపు శనగలు తింటూరా ?"

కమల చకితురాలయింది. పూర్వం మాదిరిగా నవ్వలేకపోయింది. కాని అభ్యాసంవల్ల అనేసింది "థాంక్స్ ! ఇవ్వండి—"

సోమూ కళ్ళు నిప్పులు కక్కినై. కమల కుడిచేయి గుప్పెట్లో బిగించి అన్నాడు— "నీ జుట్టు పట్టుకుని—"

అంటూనే సోమూ చకితుడయ్యాడు. కమల జడ వచ్చి అతని వక్షస్థలం దగ్గర పడింది. కమల ముఖాన నెత్తురుచుక్క లేదు.

హతాశుడై సోమూ బెంచిమీద కూలబడ్డాడు. కమల తన కళ్ళమీద చీరచెరగు పెట్టుకుంది.

కమల ఏడుస్తోందని సోము గ్రహించి తనగుప్పెట్లో ఉన్న చేతిని వదలి ఆదుర్దాగా అడిగాడు— "చెయ్యి నొప్పి పట్టిందా ?"

కమల చెయ్యి తీసుకోకుండానే అంది "ఉఁహుఁ!"

సోమూకు ఏమీ అర్థం కాలేదు. మళ్ళీ అడిగాడు —"మరెందుకు—"

కమల కళ్ళమీది చెరగు తియ్యకుండానే అంది— "ఆ చిత్రం చించి పారేసి నన్ను క్షమిం—"

సోమూకు నోరు లేవలేదు. బెల్లంకొట్టిన రాయి

వలె కూర్చున్నాడు. ఉన్నట్టుండి దూరాన నవ్వులు విని తలయెత్తి చూచాడు. కమల సహోధ్యాయినులు నవ్వుకుంటున్నారు.

సోమూ దడబిడగా లేచి అన్నాడు—"చేయి ఒరుసుకుపోయింది. టించెర్ అయొడిన్ పట్టీ—"అని, చుట్టమన్నట్టు చేయి త్రిప్పుతూ మెల్లగా జారుకున్నాడు.

కొంతదూరం పోయాక సోమూ ఒకమాటు తిరిగి చూచాడు. కమల తలవంచుకు నిలబడి ఉంది.

* *

సోమూ మూడో అంతస్తు ఎక్కి చూచాడు—వదినె కమల గీసిన చిత్తరువు చూస్తూ నవ్వుతూంది. సోమూ అన్నాడు—"వదినా, సర్వనాశన మయింది!"

వదినె గాభరాపడి అడిగింది—"ఏమయింది?"

సోము పక్కమీద చిత్తుగా పడుకొని అన్నాడు—"నారీ నిర్యాతనం."

వదినె భయంతో అడిగింది—"నీ నటన చాలించి, అర్థం అయేటట్టు చెప్పు, మరిదీ!"

సోమూ కళ్లు మూసుకొని చెప్పసాగాడు—"అయితే వింటావా? విను! సోమూ అనే పేరుగల కుర్రవాడొకడున్నాడు—" తరువాత కథంతా వినిపించాడు.

వదినె అంతా విన్నాక అంది—"చిత్రం వచ్చిన నాడే చెబితే, మరిదీ, లిల్లికి చక్కని జవాబు ఇచ్చేదాన్ని. ఇప్పుడైనా ఏమీ మించిపోలేదు. నేనా పిల్ల తిక్క అణుస్తాలే"

మరునాడు సోమూ సరిగా పదింటికి స్కూలుకు వెళ్ళాడు. కమల కనపళ్లేదు. కమల సఖులిద్దరు మాత్రం సోమూను చూచి నవ్వారు. చేయెత్తి నమస్కారం కూడా చేశారు.

ఆ మర్నాడు కూడా కమల రాలేదు.

ఈ మధ్యలో భార్య తంతి చూచుకొని సోమూ అన్న చత్రానుండి వచ్చాడు. కమల ఉత్తరంలో ఉన్న చిరునామాను బట్టి వదినె నాయనమ్మలు ఒకసారి కమల యింటికి కూడా పోయివచ్చారు.

ఫలితం, సోమూఅన్నా కమలమామా యాదృచ్ఛికంగా బజారులో కలుసుకుని గంటన్నరసేపు మాట్లాడారు.

తరువాత ఒక రోజున కాలేజీలో కమలసోమూకు కనపడి చీరచెరగు నెత్తిమీదికి లాక్కోబోయింది. బ్రూచ్ పెట్టి ఉండటంవల్ల చెరగు నెత్తిమీదికి రాలేదు. విధిలేక ముఖం మాత్రం క్రిందికి వంచుకొని అత్యంత నిరీహ ప్రాణివలె కూలబడింది. సోమూ చూడనట్టుగా పెన్సలు చెక్కుకుంటున్నాడు.

ఆఖరుకు, ఒక సామాన్య స్త్రీని వశపరచుకోవటానికై ఒకనాటి సాయంకాలం టాక్సీ ఎక్కి, దుర్యోధన వేషంతో (పెళ్ళికొడుకై) బంధుమిత్రాది సైన్యాలను సమకూర్చుకొని, కమలమామ హారాణ ముజుమ్‌దారు యింటిని శ్రీయుత సోమేశ చంద్ర సమద్దార్ ముట్టడించాడు.

వెల్లువ

కాకి అరిస్తే కోయిల కూసిందని భ్రమపడే ప్రాయాన—అంటేఇరవైరెండోయేట బేచారాంబాబు లవంగమంజరిని వివాహంచేసుకున్నాడు.

అప్పుడు భవిష్యత్తును గురించి ఎవ్వరూ ఆలోచించలేదు. వరవధువులూ, వారి చుట్టపక్కాలూ, అందరిదృష్టీ వర్తమానముమీదే వున్నది. బేచారాంబాబు చూసింది—ఆలిచిప్పలవంటి రెండుకళ్ళూ, ముత్యపు ముక్కెరా, తాంబూల సేవనమువల్ల కొంచెంగా ఎర్రబడ్డ మొక్కజొన్న గింజలవంటి పలువరుసా. లవంగమంజరి చూసింది—పాలూపెరుగూ కొంచెం అధికంగా సేవించటంవల్ల బొద్దుగా పెరిగిన దేహమూ, ఈగవాలితే జారిపోయే టట్టుగావున్న మెడా, వర్షాకాలపు కారుమేఘమువలె శ్యామలముగావున్న ఒక దేవమూర్తిని. మంజరి తల్లి చూసింది—అడిగికూడా పెట్టించుకు తింటంచేతకాని గంగిగోవువంటి పిల్లవానిని. ఇక లవంగమంజరి తండ్రి చూచింది—బేచారాంబాబు తండ్రి కేనారాంబాబు కలకత్తాలో అద్దెకు యిచ్చిన మూడు మేడలూ, సుందరవనంలోవున్న మూడువందల యెకరాల మాగాని భూమీ.

వివాహం మహావైభవంగా జరిగిపోయింది—ఆ రోజు జ్ఞాపకంవస్తే ఇప్పుడుకూడా బేచారాంబాబు

గ్రామఫోనుమీద ఫీలురాగపు సన్నాయి రికార్డు పెట్టి స్వఖుడై వింటోవుంటే—వంటయింటి వరండాలో కూర్చొని పంకాయు తిరుగుతూవున్న లవంగ మంజరి వేలు కోసుకొంటుంది.

నదిలో వెల్లువ తగ్గింది. నీగుకూడా ఇంకినట్లు తీసింది. రెండువైపులా సోపానపురాళ్ళు వూడిపోయి అస్థిపంజరము వలె కనపడుతూ ఒకటి తర్వాత ఒకటి మెట్లన్నీ బయటపడ్డవి. కాని ఇలా ఎందుకయింది?

దీన్నిగురించి ఎక్కువ వివరాలు చెప్పటం ఈ కథకు సంబంధించిన విషయం కానప్పటికీ, కొంచెంగా సూచించి వదలితే—ఈ నశ్వర జగత్తులోని నశ్వర తర ప్రేమ ఎరీచికలనుంచి పాఠక పాఠికలు ముందు సావధానులు అవుతారని చెప్పుతున్నాను.

సారె గదినుంచే ఆరంభిద్దాము!

వెన్నెల రాత్రి. ఇంటి ముంగిలిలో వున్న వేప చెట్టు కొమ్మమీద కూర్చుని, నిశాచరి గుడ్లగూబ పక్షి భాషలో తన ప్రేయసిని పిలుస్తోంది. బేచారాం బాబు మేనత్త వరండాలో నిలబడి 'ధూత్—ధూత్' అంటూ దానిని వెళ్ళగొట్టటానికి ప్రయత్నిస్తోంది. మేడ మూడో అంతస్థు గదిలో పుష్పశయ్య మీద పండుకొనివున్న బేచారాంబాబు వీపు గోక్కుంటూ నవవధువు రాకకోసం ఎదురు చూస్తున్నాడు. మెట్ల మీద అణచుకొంటూన్న నవ్వూ, తేల్చి వేస్తున్నట్టుగా అడుగుల చప్పుడూ, తాళపుచెవుల ఝుంకా

రమూ వినపడుతూవుంది. క్రమంగా అన్నిశబ్దాలూ శాంతించినవి. రెండు నిముషాల లోపలనే మెట్ల వాకిలిదగ్గర గాజులు గలగలమన్నవి. తర్వాత చేత్తో మల్లెపూలదండ పట్టుకొని నవవధువు లవంగ మంజరి గదిలో ప్రవేశించింది; ఆ క్షణంలోనే బేచారంబాబు నిద్రపోయి గురక పెట్టసాగాడు! భర్త నిద్రపోవటం చూచి లవంగ మంజరి చప్పున లైటు ఆర్పి వేసింది.

"ఇదేమిటి! దీపం ఎందుకు తీసేశా?" బేచారం బాబు ఆదుర్దాగా అడిగాడు.

"మీరు నిద్రపోతున్నారుగా?" మంజరి అంది.

బేచారంబాబు పాపం చిక్కులోపడ్డాడు—"నిద్ర కాదు, కాస్త మత్తువచ్చింది. దీపం వెలిగించూ, కాస్త నిన్ను చూడాలి!" అన్నాడు.

మంజరికి అప్పుడు పదిహేడో యేడు. Lamb's *Tales from Shakespeare* చదివి పూర్తిచేసింది. మందహాసం చేస్తూ అన్నది—"ఇప్పుడు యింకా ఏమి చూస్తారు? పగలంతా కిటికీలోంచి తొంగిచి తొంగిచి చూసింది చాలదూ!"

- బేచారం అన్నాడు—"ఇంకోసారి చూస్తాను!"

"చూడండి!" అంటూ మంజరి స్విచ్ వత్తింది.

ఆ ప్రకాశ వంతమయిన గదిలో పుష్పశయ్య మీద కూర్చుని, ఇద్దరూ ఒకరి కొకరు చెప్పుకు న్నారు—ఈ ప్రపంచంలో యింకేమి లేకపోయినా ఒకరి నొకరము ప్రేమించుకొని జీవిద్దాము. ఇల్లు

లేకపోతే అరణ్యానికి పోయీ, అన్నం లేకపోతే కంద మూలాలు తినీ జీవనం గడుపుదాము. తుండుగుడ్డ లేకపోతే లవంగమంజరి తన కేశజాలంతో బేచారాం పాదాలు తుడుస్తుంది. పారాణి లేకపోతే బేచారాం తన హృదయంనుంచి రక్తంతీసి లవంగమంజరి కాళ్లకు రాస్తాడు. బేచారాంబాబుకు ఒకటే ఆటంకము— ఎమ్. ఏ. పాసు కావాలి. లేకపోతే తండ్రి కూకలు వేస్తాడు. బేచారాంబాబు వంటి భర్తను పొందినందు వల్ల—తన నారీ జీవితం సార్థక మైందని లవంగమం జరి చెప్పింది. తను గనుక మెట్రిక్యులేషను పాస యితే, ఇక యీజీవితంలో తన కేకోరికా వుండదట.

చెట్టునున్న పళ్లన్నీ పక్వానికి రానట్టు, జీవితం లోని కోరికలన్నీ నెరవేరవు. లవంగమంజరీ బేచా రాముల కోరికలు భగవంతుడు నెరవేరనీయ లేదు. మెట్రిక్యులేషను పరీక్ష సరిగ్గా పదిహేను రోజులున్న దనగా బేచారాంబాబు మేనత్త, మేనల్లుని తల చేతితో స్పృశించి, ఆశీర్వదిస్తూ ఈ లోకంతో వున్న సంబంధం తెంచుకుంది. తండ్రి గారింట్లో జామెట్రీ ప్రాబ్లము సాల్వు చేస్తున్న మంజరి యీ కబురు విని భోరున ఏడ్చింది. రెండో రోజున మామ కేనారాం బాబు కోడలిని తీసుకు పోవటానికి వచ్చాడు. లవంగమంజరి పుస్తకాలన్నీ పెట్టెలో సర్ది వేస్తూ మేనత్త వదలిపెట్టి పోయిన స్థానాన్ని ఆక్రమించు కోటానికి అత్తగారింటికి వచ్చింది.

దహనక్రియలూ, శ్రాద్ధమూ, బ్రాహ్మణ భోజనమూ, బీదలకు అన్నదానమూ, చివరకు పరామర్శ చేయటానికి వచ్చిన చుట్టాలను సాగనంపటమూ జరిగిన తరువాత లవంగమంజరికి పరీక్ష సంగతి జ్ఞాపకం వచ్చింది. పరీక్ష లయిపోయి అప్పటికి వారం రోజులకు ఎక్కువైంది. మంజరి తన గదిలో కూర్చుని దుఃఖించ సాగింది. బేచారాంబాబు వెనగ్గావచ్చి అత్యధిక ప్రేమావేశంతో కుర్చీ సమేతంగా కౌగలించుకొని ఓదార్చాడు—"చింతించకు! నేను నిన్ను స్వయంగా చదివించి వచ్చే సంవత్సరం మెట్రిక్యులేషను పరీక్ష పాసు చేయించుతాను."

మంజరి కళ్లు తుడుచుకుంటూ అన్నది—"ఈ సంవత్సరం నాకు స్కాలర్‌షిప్ వచ్చేది."

బేచారాంబాబు అన్నాడు— "వచ్చే సంవత్సరం మెడలు వస్తుంది!"

పతిప్రేమకు ముగ్ధురాలై లవంగమంజరి ఇక పరీక్ష సంగతే మర్చిపోయింది. అనేక రకాల ఆటంకాలవల్ల ఆ సంవత్సరం బేచారాంబాబు కూడా ఎం. ఏ. తప్పాడని వేరుగా చెప్పనక్కరలేదు.

పరీక్షా ఫలితాలు ప్రకటింపబడ్డరోజున బేచారాంబాబు తండ్రియెదుటకు పోలేదు. చల్లగా రిక్షా ఎక్కి తిన్నగా బాగ్ బజారులోవుండే అత్తగారింటికి వెళ్లాడు. లవంగమంజరి అప్పుడు మేడపైన రేలింగ్సు మీద మోచేతులుపెట్టి ప్రక్కయింటి కిటికీవైపు

చూస్తూ ఏదో మాట్లాడుతూ వుంది. భర్త పదశబ్దం విని తలతిప్పి చూచి అడిగింది. "ఫలితాలొచ్చాయా?"

కేనారాంబాబు అన్నాడు—"తప్పాను."

మంజరి ముఖం వాడిపోయింది. అన్నది—"ఎన్ని కష్టాలు వచ్చాయి! లేకపోతే మీలాంటి విద్యార్థి—"

కేనారాంబాబు అన్నాడు—"అది కాదు కారణం. నువ్వు పరీక్షకు కూర్చోనప్పుడు నేనెట్లా పాసవుతాను! మనమిద్దరం అభిన్నులం కదూ? అందుకనే —"

భర్తగారి పత్నీప్రేమకు లవంగమంజరి ముగ్ధురాలయింది. ఆమె చకిత దృష్టితో దగ్గరలోవున్న ఇండ్ల కిటికీలూ, మిద్దెలూ ఒకమాటు తేరిపారచూచి భర్త వక్షస్థలంలో తలవాల్చింది.

తర్వాత ఇద్దరూ మిద్దెపైన కూర్చుని—వచ్చే సంవత్సరం ఇద్దరమూ ఒక్కమాటే పాసు అవుదామని ప్రతిజ్ఞ చేసుకున్నారు. ఇందుకోసం కాళికాదేవికి రెండుజోళ్ళ వేటలు బలియివ్వవలసి వచ్చినా యిష్టమే. మంజరి తనసొంత ఖర్చుల్లోంచి డబ్బు మిగిల్చి వేటలు కొంటుంది.

పరీక్షాఫలితం విని కేనారాంబాబు కొడుకును ఏమీ అనలేదు. కోడలునుమాత్రం పిలిచి అన్నాడు—

"నీవు కొంచెం కనిపెట్టివుండు అమ్మాయీ! మూడో అంతస్తులో వాడు చదువుకొంటూ వుంటాడు; నీవు రెండో అంతస్తులో కూర్చుని ఇంటిపనులు చూస్తో కాస్త పహారాకూడా యిస్తూవుండు, తెలిసిందా?"

లవంగమంజరి మునిపళ్లతో పెదవి బిగబట్టి నవ్వును ఆపుకొంటూ తలవూపింది.

*　　　*　　　*

ఇందువల్లనే బేచారాంబాబు గృహస్తుడై కూడా సన్యాసిగా వుండవలసి వచ్చింది. ఆయన మూడో అంతస్తులో వానప్రస్థం అవలంబించి అధ్యయనంలో నిమగ్నుడయ్యాడు. కాని స్వభావదోషం ఎక్కడకు పోతుంది? ఒక్క పేజీ చదివాడో లేదో మెట్లవైపు చూసి పిలుస్తాడు—"ఇదిగో! వింటున్నావా?"

లవంగమంజరి రెండో అంతస్తునవుండే జవాబు ఇస్తుంది—"ఆఁ, వింటున్నాను!"

"అరికాళ్ళు కాస్త వత్తిపో, బాగా నిద్రవస్తున్నది."

మంజరి అంటుంది "మామగారింట్లోనే వున్నారు!"

తండ్రి ఇంట్లోనే వున్నాడని వినేవరకు బేచారాం బాబు నిద్ర మాయమైపోతుంది. ఇక తారస్వరంలో పదినిముషాల వరకు చదివి మరల పిలుస్తాడు—"ఇదిగో, వింటున్నావా? నాన్నగారు బయటి కెళ్ళారా?"

భర్తగారితో మాటిమాటికీ అబద్ధం ఆడటం మహా పాపమని లవంగమంజరి అంటుంది "ఆఁ, ఎందుకూ?"

"మేడమీద కాకి ఒకటి మహా గోల చేస్తున్నది. కాస్తవచ్చి తోలిపో రాణీ!"

బేచారాంబాబురాణి రెండో అంతస్తులో వుండే కొల్పనిక కాకాన్నుద్దేశించి 'హుష్, హుష్' అంటుంది. బేచారాంబాబు కాసేపు చెవులు రిక్కించి విని

మరల కేక వేస్తాడు—"ఇదిగో, ఈకిటికీ కాస్త వేసిపో చాలాగాలి వస్తున్నది!"

లవంగమంజరి జవాబిస్తుంది "రావటానికి వీల్లేదు. హిస్టరీ చదువుకొంటున్నా!"

బేచారాంబాబు ఇకేమీ మాట్లాడడు. దిండు హృదయం క్రిందికి లాక్కుని పండుకొంటాడు. ఇటు లవంగమంజరి ఒక చెవి క్రింద కేనారాం కూర్చుండే గది వైపుకూ రెండో చెవి పైన బేచారాంబాబుండే మూడో అంతస్తు గది వైపుకూ పెట్టి, రెండో అంతస్తులో వుండి సిపాయి విద్రోహ కారణాలు కంఠస్థం చేయటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తోవుంటుంది. అఖరుకు విసుకుపుట్టి మెట్రిక్యులేషన్ హిస్టరీ ఆఫ్ ఇండియా పాన్ దానుమీద విసిరికొట్టి క్రిందినుంచి ఎక్కివచ్చే మెట్ల తలుపుకు గొళ్ళెం పెట్టి, మూడో అంతస్తులో ప్రవేశించి బేచారాంబాబు తల నిమరుతూ అడుగుతుంది—"ఏమండీ, కోపం వచ్చిందా?"

బేచారాంబాబు తల ఎత్తకుండానే గంభీరంగా అంటాడు—"పో, హిస్టరీ చదువుకో—చచ్చినవాళ్ళ పేర్లు వల్లించు!"

లవంగమంజరి బేచారాంబాబు దిండుమీద తల పెట్టటానికి మాత్రం చోటు చేసుకొని అంటుంది—"ఇక చేయను. ఈసారికి క్షమించండి!"

బేచారాంబాబు విధిలేక క్షమిస్తాడు. తర్వాత యిద్దరూ ఒక ఝాము వరకూ మాట్లాడుకొంటారు

ఆ సంభాషణ డాక్ట్రిన్ ఆఫ్ లాస్సెకుగానీ కోబాల్డ్ మినిస్ట్రీకిగానీ ఏమాత్రమూ సంబంధించివుండదు. ఈ సంభాషణ తెగీతెగకముందే రెండో అంతస్తు మెట్ల తలుపు కదిలిన చప్పుడూ, మృదుకంఠంతో 'అమ్మాయీ!' అనే పిలుపూ వినపడుతుంది.

లవంగమంజరి దడబిడలాడుతూ దిగివచ్చి, చేతికి అందికలో వున్నవల్లా—అంటే సూదీ-దారం, పాన్ దానూ, నేతి తప్పేలా-వగైరాలు ఎడమచేతితో తీసుకొని కుడిచేతితో గొళ్ళెం తీస్తుంది. కేనారాంబాబు నవ్వుతూ ప్రశ్నిస్తాడు—"బేచూ చదువుతున్నాడా?"

లవంగమంజరి అంటుంది—"ఊఁ."

కేనారాం అంటాడు—"సరే, ఇక స్నానం చేసి భోంచేయమను ! ఎక్కువ చదవటం కూడా మంచిది కాదు ! పోయి కాస్త పిలువూ."

లవంగమంజరి వెళ్ళి బేచార్వాంబాబును పిలుచుకు వస్తుంది. బేచారాంబాబు చేతితో కణతలు పట్టుకొని దిగివస్తాడు. కేనారాం అంటాడు—"తల తప్పకుండా చిటపట లాడుతుంది. ఒక్కసారిగా ఎక్కువసేపు చదువు; చదివితే తలనొప్పి పెట్టదూ? కాసేపు చదువు; కాసేపు అటూ యిటూతిరుగు—మేడమీద."

బేచారాంబాబు 'అలాగే'నని స్నానాగారంలోకి పోతాడు.

* * *

మార్చిలో మెట్రిక్యులేషనుకూ, జులైలో ఎం. ఏ. కూ పరీక్ష జరుగుతుంది. డిశెంబరులో అకస్మాత్తుగా ఒక రోజున మంజరి బేచారాంబాబు వద్దకు వచ్చి అన్నది "ఈసారి కూడా నేను పరీక్షకు కూర్చోలేను."

బేచారాంబాబు సంకుచితుడై అన్నాడు—"ఏవిధంగా నన్నా కూర్చుంటానికి వీలుందేమో చూడూ!"

మంజరి వ్రేళ్ల కనుపులు లెఖ్ఖవేసి అన్నది—"ఎట్లానూ వల్లకాదు!"

బేచారాంబాబు దిక్కుతోచక "అయితే—" అని, తలగోక్కొంటూ పెన్సిలు కొనుక్కోవటం కోసం బజారుకు వెళ్ళాడు.

మెట్రిక్యులేషను పరీక్ష కొద్దిరోజు లున్నదనగానే మంజరికి అడ్డువచ్చింది. పరీక్షలయ్యాక చాలారోజులకు బేచారాంబాబు కరుణాపూరిత మధురస్వరములో మంజరితో అన్నాడు—"ఈసారి పరీక్షకు కూర్చున్నట్టయితే నీకు తప్పకుండా మెడలు వచ్చేది."

లవంగమంజరి పొత్తిళ్ళలో పెట్టివున్న నవజాత కన్యను బేచారాంబాబుకు అందిస్తో—కటుస్వరంతో అన్నది—"ఇచ్చారుగా యీ మెడల్!"

బేచారాంబాబు చాలా తప్పుచేసిన వానివలె తలవంచుకొని తప్పుకుపోయాడు. కొన్నిదినాల వరకు మళ్ళా పరీక్షసంగతి రానేలేదు. ఆరు మాసాలయ్యాక ఒకరోజున బేచారాంబాబు నవ్వుతూ వచ్చి అన్నాడు—"నేను సెకండు క్లాసులో పాసయ్యాను!"

లవంగ మంజరి మొదట చాలా సంతోషించింది. కాని మరుక్షణానే ఆమె పతిభక్తి దెబ్బతిన్నది. బేచారంబాబు మోసగాడు, స్వార్థపరుడూగా ఆమెకు కనుపించసాగాడు. లవంగమంజరిని నారీ జన్మసార్థకం చేసుకోవటానికి నిరాకరించి తాను స్వేచ్ఛగా పరీక్షలు పాసవుతున్నాడు!

లవంగ మంజరి హృదయంలో మొదటిసారి ఈర్ష్య వల్ల కొంచెం గీసుకుపోయింది. మరుసటి సంవత్సరం సరిగ్గా మార్చికి ముందు గుఱ్ఱముమీద నుంచి పడటం చేత కేనారాం బాబు ఆ టిక్కట్టులోటే పరలోక యాత్రచేశాడు. మంజరి హృదయంలో పడివున్న గీతను ఈ ఘటన కొద్దిగా గాయంచేసింది. ఆ మరుసటి సంవత్సరం—సరిగ్గా మార్చికి ముందే—మొదటి సంవత్సరం వచ్చిన ఆటంకమే మళ్లా వచ్చింది. పిల్లవాడు పుట్టిన మరునాడు బేచారంబాబు పిల్లవాణ్ణి అత్తకు అప్పజెప్పి పూరీ వెళ్ళిపోయాడు. నాలుగో సంవత్సరం మార్చిలో అమ్మాయికి ఇన్ఫ్లూయెంజా వచ్చింది. అయిదో సంవత్సరం సరిగ్గా మార్చికిముందు అబ్బాయి టైఫాయిడ్ జ్వరంతో మంచంఎక్కాడు. ఈ విధంగా లవంగ మంజరి వైవాహిక జీవితంలో పద్ధానుగు మార్చిలు గతించిపోయినై. మంజరి హృదయంలో పడ్డ గీత పెద్దదవుతూ అవుతూ పద్ధానుగు అంగుళాల గాయం అయింది. మంజరి మాత్రం మెట్రిక్యులేషన్ పరీక్షకు కూర్చోనేలేదు. కాని మంజరి

కుమార్తె చంకను పుస్తకాలు పెట్టుకొని బ్రాహ్మో గరల్సు స్కూలుకువస్తూ పోతూవుంది.

* * * *

జీవననదికి వెల్లువ తీసే సమయాన మన కథలో ఒక ఘటన జరిగింది.

కిస్‌మిస్ సెలవలు. సిమ్లా, బొంబాయి, వాల్టేరు, ఢిల్లీ, కాన్పూరు మొదలగు పట్టణాలనుంచి లవంగ మంజరి బాల్య స్నేహితురాండ్రు తమ భర్తల వేత నానుసారం మోటూ-తాటా శరీరాలతో కలకత్తా తిరిగి పోవటానికి వచ్చారు. ఆ సంవత్సరం కలకత్తాలో అఖిలభారత శిల్ప ప్రదర్శనం జరుగుతూ వున్నది. పెద్దపెద్ద హోటలుల్సులో 'చోటులేదు' అనే నోటీసులు వ్రేలగట్టి వున్నాయి. కలకత్తా మార్కెట్టులో ముర్షిదాబాదు పట్టుచీరెల ధర, రూపాయికి రెండు అణాలు పెరిగింది.

పైశిల్ప ప్రదర్శనంలో లవంగమంజరి తన అమ్మా యిని వెంటబెట్టుకొని తిరుగుతూవుండగా దాదాపు మంజరి ప్రాయముమేగల స్త్రీ ఎదురుపడి ప్రశ్నించింది— "దీదీ నీవు లవంగమంజరివి కావూ?"

ఆగంతుకి లంగామాదిరి ముడుతలుపడ్డ పార్సీ చీరె కట్టుకొని, కాళ్ళకు స్లిప్పర్లు వేసుకొని వుంది. సామా న్యంగా వేశ్యలే ఈమాదిరి దుస్తులు ధరిస్తూ వుంటారు. మంజరి మొదట ఇలానే ఊహించింది. కాని మరుక్షణానే తనస్మృతిపటము మీదికి ఒక

బాల్యకాలపు మూర్తిని తెచ్చుకొన్నది. ఆమూర్తి చాల చక్కగా వుండేది. ఈ యెదుటవున్న మహిళ బాగా బొద్దుగావుంది. అందుకని మంజరి సందిగ్ధంలో పడి ఏమనాలో నిశ్చయించుకోలేక పోయింది. ఆగంతుకి నవ్వుతూ అన్నది—"దీదీ, నన్ను గుర్తుపట్టలా? నేను మృణాళినిని!"

మంజరికూడా నవ్వుతూ అన్నది—"కాదు చెల్లీ! నీవు చాలా లావు—"

మృణాళిని—"వారుకూడా యిదే అంటున్నారు; నీవే చెప్పు దీదీ, నేనేమిచేసేది?"

తరువాత మృణాళిని పదిపన్నెండు గజాల పట్టు రుమాలతీసి పచ్చిగడ్డిమీద పరిచింది. సఖులిద్దరూ దానిమీద కూర్చుని సంభాషణ ప్రారంభించారు.

కాసేపట్లోనే మృణాళిని సఖి కమలినీ, కమలిని ప్రాణం పుష్కరిణీ, పుష్కరిణికి ఆధారం నిర్ఝరిణీ, నిర్ఝరిణి చెలి పూజారిణీ ఇత్యాదులు అర్ధడజను స్త్రీలు వచ్చి సఖీత్వ సూత్రముతో గుచ్చబడిన మాలవలె మంజరి చుట్టూ కూర్చున్నారు. వారి పతిదేవులు దూరంగావున్న వటవృక్షంక్రింద నిలబడి, ఊర్ధ్వ నేత్రాలతో, కొమ్మలు లెక్కిస్తూ సభాభంగం కోసం ప్రతీక్షిస్తున్నారు అరఘూముర్రాత్రి గడిచాక కిలకిల నవ్వులతో సభ లేచింది. అక్కడ కూడిన సఖులలో లవంగమంజరే కలకత్తావాసిని కావటంచేత మరు దినం మూడోఝామున, సఖుల నందరినీ తనయింటికి

రమ్మన్నా అన్నట్లుంది, [illegible]

ఇంటికి వెళ్ళి [illegible] మంజరి తన స్థితిని గురించి ఆలోచించిన కొద్దీ తన సఖులందరిలోను తానే అభాగినిని అనుకుంటూ ఏడవసాగింది. ఆమె సఖులంతా తమ తమ భర్తల వెంటబెట్టుకొని ప్రతిసంవత్సరం [illegible] వస్తూ ఉంటారు. [illegible] ఆనందంగా [illegible].

లవంగమంజరి మాఘశుక్ల పంచమి పూర్తికాక ముందే ఒక రథం [illegible] వచ్చి ఆగింది. బేచారాంబాబు ఎప్పుడూ చాలా ఆదుర్దాతో ఈగదికీ ఆగదికీ తిరుగుతూ, [illegible] క్షేమీదాసీని కసురుతున్నాడు—అది అమ్మగారి వెంట ఎందుకు వెళ్లలేదని! మంజరిని చూడగానే అతను చాలా సంతోషంతో అన్నాడు—"వచ్చేశావే! నేను చాలా—"

మంజరి తన దుర్భాగ్యం సంగతి యింకా మరచిపోలేదు. మధ్యలోనే అంది—"రాకపోయినా బావుండేది!"

బేచారాంబాబుకు యికే మంటానికీ ధైర్యము చాలలేదు. అమ్మాయిని చాటుకు పిల్చి మెల్లగా అడిగాడు—"మీ అమ్మ వస్తూ మర్చిపోయి వెళ్ళిందనుకుంటా, కాదూ?"

"నాకు తెలియదు"—అని అమ్మాయి తుర్రున పారిపోయింది. బేచారాంబాబు క్రిందకు దిగివచ్చి

బండినాణ్ణి కనుక్కుంటా... [illegible]
[illegible] ఏమీ చేయలేదని తెలిసింది [illegible]
[illegible]త్తుగా యిలా రుద్రరూపం ధరించడానికి [illegible]
[illegible]?... ఎంత ఆలోచించినా [illegible]
[illegible] చక్కని [illegible]

మంజరి [illegible]
[illegible] బేచారాంబాబు [illegible]
[illegible] ప్రత్యక్షమైంది.

బేచారాంబాబు [illegible]న్నాడు. అకస్మాత్తుగా మెట్లమీంచి [illegible] నవ్వులూ, గాజుల గలగలా, పట్టుచీరెల పరపరా, మధుర హాస్యాల కలకలా విని త్రుళ్ళిపడి లేచి మంచంమీద కూర్చున్నాడు. మరుక్షణం—"గా వే చెల్లీ, రావే!" "భలే! ఆ చీరె నీకెంత బాగా అతికింది!" "అది ఎన్ని నవర్సులదీ?" "మజూరి ఎంత తీసుకున్నాడు?" "ఈ రవ్వ ఎన్ని రతులు?" "వీరావారు నిన్ను రానిచ్చారూ?"—ఈమాదిరి విచిత్ర ప్రశ్నలు విని బేచారాంబాబు లవంగమంజరి గదిలో సఖీ సమ్మేళనము జరుగుతున్నదని గ్రహించాడు.

బయటికి వెళ్ళాలంటే మంజరి గదికి ముందుమెట్ల గుండా తిరిగి వెళ్ళాలి. ఇటు బేచారాంబాబు తెరిక చిక్కనందువల్ల అయిదు రోజుల నుంచీ గడ్డం చేసుకోలేదు. అందుకని బయటికి రావడానికి సిగ్గుపడి పక్కమీదే కళ్ళు మూసుకు పండుకొని పక్క—

గదిలో, వివాహమూ-అత్తింటి కాపురమూ-నగలూ-కోకలూ—మొదలగు వాటిమీద జరిగే విమర్శన వినసాగాడు.

వింటూ వింటూనే బేచారాంబాబు ఒక గుడ్డి కునుకు వేశాడు. మంజరి ఉచ్చకంఠస్వరం విని హఠాత్తుగా వారికి మెలకువ వచ్చింది. లవంగమంజరి చెప్తూవుంది—ఇంట్లో మాస్టరును పెట్టి చదువు చెప్పించి, నీ భర్త కనుక నిన్ను పాసు చేయించాడు. నీ అదృష్టం. నాభర్తబోటి వారి పాలిట పడితే నీ చదువుకు పురిట్లోనే సంపు కొట్టేది. నాబోటిది ఇంకా ఏమి పరీక్షలు పాసవుతుంది!

బేచారాంబాబు గౌరవానికి భంగం కలిగింది. కోపంకూడా వచ్చింది. కోపం వచ్చినప్పుడు గ్రీకు వేదాంతి చెప్పిన ప్రకారం నూరువరకూ లెక్ఖపెడతాడు. నేడుకూడా ఆపంథా అనుసరించాడు. కాని, వేయివరకు లెఖ్ఖపెట్టినా వారి కోపం తగ్గకపోయేవరకు యిక మిద్దెమీదకు పోయి పచారుచేయసాగాడు. క్రమంగా సాయంత్రం అయింది. మంజరి అతిథినులు మోటార్లు ఎక్కి సెలవు తీసుకోవటం బేచారాంబాబు రక్తనేత్రాలతో మిద్దెమీద నుండే చూశాడు. తర్వాత నెమ్మదిగా కాళ్లీడ్చుకొంటూ క్రిందకు దిగివచ్చాడు. లవంగమంజరి వచ్చి అడిగింది —"కాస్త భోంచేస్తారా?"

బేచారాంబాబు అన్నాడు "అఖ్ఖర్లా."

తర్వాత క్రిందికిదిగిపోయి ఒక ఉత్తరం వ్రాసి క్షేమంద్వారా లవంగమంజరికి పంపాడు. ఆమె సాహసం చిక్కించుకొని చదివింది—

'నీవు నన్ను అవమానం చేశావు. మాస్టరుని పెట్టి చదువు చెప్పించి నిన్ను పరీక్ష పాసుచేయించాలనేదని స్త్రీలందరిమోసటూ నన్ను రట్టుచేశావు. రేపే యీ సంగతి వాళ్ళభర్తలూ, వాళ్ళభర్తలవల్ల వారి బంధుమిత్రులూ వింటారు. మొదట కలకత్తాలోనూ, తర్వాత ఢిల్లీ, ఆగ్రా, డెహరాడూన్, సిమ్లా, కాన్పూరు, బొంబాయి, మద్రాసు మొదలగు మహా పట్టణాల్లో నాఅపకీర్తి వ్యాపిస్తుంది. నేను భార్యను హింసిస్తున్నాననీ, ఇచ్ఛాపూర్వకంగా ఆమెను బర్బర స్త్రీనిగా తయారు చేశాననీ ప్రజలందరూ తలుస్తారు. ఈలాంటి పరిస్థితులలో నేను నీకు పతిగావుండటానికి ఏమాత్రమూ తగను. కాబట్టి, నేటినుంచి నేను డ్రాయింగురూంలోనే పండుకుంటాను; క్రింది గదిలోనే భోజనాదికాలు నిర్వర్తించుకొంటాను.

ఇట్లు,

శ్రీ బేచారాం.

లవంగమంజరి కళ్ళు ఎర్రబడ్డవి. అన్నది—"ఛేష్!"

భోంచేసినతర్వాత బేచారాంబాబు డ్రాయింగు రూంలో పండుకొని, నల్లులు కుట్టటంవల్ల నిద్రపట్టక అటూయిటూ పొర్లుతున్నాడు. ఇంతలో క్షేమా ఒక ఉత్తరం తీసుకువచ్చి యిచ్చింది. బేచారాంబాబు

చదివాడు—

'తమ పత్రం అందింది. [illegible] తెలిసింది. [illegible] నా జీవితమంతా త్యాగ [illegible] ఇంకే నన్ను కోప్పడకండి [illegible]! నేను రేపటినుంచీ మీ వద్ద వుండను. ఈ వృద్ధాంశపు పిల్లలను ఎలా సంబాళించుకొంటారో చూస్తాను. దంతాలు ప్రస్తుతంవరకూ వాటివిలువ ఎవరికీ తెలియదు. ఇట్లు—
శ్రీమతి లవంగమంజరీదేవి.'

వుత్తరం చదవగానే బేచారాంబాబు తల కొంచెం తిరిగింది. కాని వెంటనే తిప్పు తెలుసుకొని ఫ్రేనితాతో అన్నాడు—"భేష్!"

రాత్రి అంతా నానావిధములైన దుశ్చింతలవల్లనూ, పాపిష్టినల్లుల కాట్లవల్లనూ—నిద్రపట్టక తెల్లవారు ఝామునకు బేచారాంబాబు కన్నంటింది. అంటి కూడా ఎక్కువసేపు కాలేదు, చిన్నబ్బాయి చీత్కారం విని మెలకువ వచ్చింది. చిన్నబ్బాయి వచ్చి చేయి పట్టుకొని లాగుతూ అడుగుతున్నాడు— "ఆకలి అవుతోంది నాన్నా!"

నిద్రచాలక మూసుకుపోయిన కళ్ళను బలవంతాన కొంచెం తెరచి బేచారంబాబు అన్నాడు—"వేధించ బోకురా నన్ను. మీ అమ్మదగ్గరకు పో!"

కుర్రవాడన్నాడు—"అమ్మ లేదుగా."

తేలుకుట్టిన వానివలె ఉలికిపడి బేచారంబాబు

పక్క మీద కూర్చున్నాడు. గత దినం జరిగిన ఘటన లన్నీ అతనికి ఒక్కసారిగా జ్ఞాపకంవచ్చాయి. త్వరగా లేచి రెండో అంతస్థుకు పోయి చూచాడు—ఇంటి ఆవిడ లేదు. పెద్దమ్మాయి మాత్రం కూర్చుని డ్రాయింగు వేసుకొంటూవుంది. పెద్దబ్బాయీ చిన్న మ్మాయీ కలిసి నాయనగారి పాత బూట్లన్నీ పోగు చేసి—మల్లెపూవులవలె తెల్లగావున్న మంజరి శయ్య మీద—వాటితో గోపురం కొట్టటానికి ప్రయత్నిస్తు న్నారు. బేచారాంబాబును చూడగానే పెద్దమ్మాయి అడిగింది— "ఇవ్వాళ స్కూలు ఫీజు యివ్వు నాన్నా! మాటమాటికి అడగటం బాగోలేదు. ఇవ్వాళ జీతం తీసుకోనిగాని కదలను!"

బేచారంబాబు అడిగాడు—"మీ అమ్మ—"

పెద్దమ్మాయి మధ్యలోనే అంది—"అమ్మ యిచ్చి పోలేదు. మీ నాన్నాను అడిగి తీసుకోమని చెప్పింది. ఇదిగో, మీ ఓటిపెట్టె చెవి అట్టే పెట్టి పోయింది." అని ఒక తాళపుచెవి తండ్రిగారి మీదికి విసిరివేసింది.

బేచారాం బాబడిగాడు— "ఎక్కడికి వెళ్ళింది?"

పెద్దబ్బాయి జవాబిచ్చాడు—"బాగ్‌బజార్! మరి చెప్పిపోయిందీ—మీరు గనుక అటు ముఖంపెట్టితే—"

పెద్దమ్మాయి వాణ్ణి బెదరిస్తూ అన్నది—"నోరు మూసుకోరా వెధవా! నాన్నగారికి అటువంటి మాటలు చెప్పవచ్చా?— అదికాదు నాన్నా, అమ్మ చెప్పిపోయిందీ—మీరు గనుక బాగ్‌బజా

రకు వెళ్లేటట్టయితే అమ్మకు చాలా కష్టంగా వుంటుందట. తర్వాత కలకత్తా వదలి ఎక్కడికైనా వెళుతుందట. కాశీ అయినా పోవచ్చు, రామేశ్వరం అయినా పోవచ్చు."

చిన్నమ్మాయి అంది—"అమ్మండీ— నేను యిహ మీ అమ్మను కాను. మీకు ఇంకో కొత్త అమ్మ వస్తుంది. చెప్పు నాన్నా, ఎప్పుడొస్తుంది?"

బేచారాంబాబు అన్నాడు—"హుం! అల్లాగా!"

తర్వాత శాలువా పైన వేసుకొని బజారికి పో బోతూవుండగా పెద్దబ్బాయి అడిగాడు—"మా కే దన్నా తింటానికి తెచ్చిపెట్టు నాన్నా! నాకు పూరీలూ—చిన్నమ్మాయికి బిస్కత్తులూ—"

పెద్దఅమ్మాయీ చిన్న అబ్బాయీ ఏక కంఠంతో అన్నారు—"మాకు వేడి వేడి బజ్జీలు."

బేచారాంబాబు కొంచెం గాభరా పడి అన్నాడు —"క్షేమీని పిలువూ?"

"అదికూడా లేదు నాన్నా!" పెద్దమ్మాయి అంది.

"ఎక్కడికి వెళ్లింది?"

"ఉదయాన్నే అమ్మదగ్గర సెలవు తీసుకొని అమ్మ బండే ఎక్కిపోయింది."

బేచారాంబాబు ఇదంతా ఒక పెద్ద కుట్రని గ్రహించాడు.—"హ్యాం, అందాకా వచ్చిందీ !— ఠాకూర్?" పిలిచాడు.

వంట బ్రాహ్మడు గణపతిఠాకూర్ వచ్చి విన

యంగా అడిగాడు—"కాబేజీ కూరలో మిరపకా యలు వేయమంటారా, వద్దంటారా?"

బేచారాం—"వద్దు—నీవు బజారుకు పోయి పిల్లలకు, ఏమైనా, తింటానికి తీసుకురా."

గణపతి అన్నాడు—"ఇప్పుడింకా ఏమి తింటారు బాబూ ! పది ఘంటలేగా అయింది. ఇదివరకు ఒక సారి తిన్నారు."

బేచారాంబాబు బుభుక్ష చతుష్టయం వైపు కోపంగా చూస్తూ అడిగాడు—"తిన్నారా?"

పెద్దమ్మాయి అంది—"కొద్దిగా."

బేచారాం—"ఇప్పటికి పూరుకోండి, మధ్యాహ్నం బాగా తిందురుగాని!"

ఆరోజునుంచే బేచారాంబాబు గృహకార్యాల్లోకి మనస్సును పోనిచ్చాడు. అన్ని వ్యవహారాలూ చక్క జేసుకొని, అబ్బాయిలూ అమ్మాయిలూ భోంచేసే **సమయం**, వారివారి పరిమాణం—అంతా టైంటేబిలు వ్రాసి వంటయింటి తలుపుకు అంటించాడు. తర్వాత వంటవానినీ, నౌకర్లనూ పిలిచి చెప్పాడు—"పనులన్నీ సక్రమంగా జరగాలి. ఇంటిఆవిడ లేదని కాస్త అతితెలివి చూపించబోతారేమో—నా దగ్గర అవేవీ సాగవు!"

రాత్రి బేచారాంబాబుకు కునుకు పట్టుతూ వుండగా చిన్నబ్బాయి వచ్చి అడిగాడు—"నాన్నా, నాకు యర్రచొక్కా తొడగవూ?"

బేచారాంబాబుకు మత్తు వదిలింది. అన్నాడు—
"రాత్రిళ్లు చొక్కా ఎందుకూ?"

చిన్నబ్బాయి అన్నాడు—"అది లేకపోతే నాకు నిద్రపట్టదు!"

బేచారాంబాబు అమ్మాయిని పిలిచాడు.

అమ్మాయి అంది—"నా చెవి దురదగా వుంది నాన్నా!"

బేచారాంబాబన్నాడు—"సరే."

ప్రొద్దున్నే లేచి డ్రాయింగు రూంలో కూర్చుని వుండగా జగ్గూకోచ్‌వాన్ వచ్చి గుర్రందానా అంటటం లేదని చెప్పాడు.

బేచారాంబాబన్నాడు—"డాక్టరుకు చూపించు."

జగ్గూ వెళ్ళిపోయాడు—సాయంత్రం మళ్లీ వచ్చి గుర్రం గిలగిల తన్నుకొంటున్న దన్నాడు.

బేచారాంబాబు చాకలి దగ్గరనుంచి ఇస్త్రీ గుడ్డలు లెఖ్ఖపెట్టి తీసుకొంటున్నాడు. నిర్వికార భావంతో ఆజ్ఞాపించాడు—"గుర్రాన్ని కసాయి దుకాణానికి తోలు."

మధ్యాహ్నం బేచారాంబాబు నిద్రపోతుండగా ఒక కాన్‌స్టేబులు చిన్నబ్బాయినీ చిన్నమ్మాయినీ చెరి ఒక రెక్కా పట్టుకొని హాజరై అన్నాడు—"ఈ పిల్లలిద్దరూ మెయిన్ రోడ్డుమీద నిలబడి, ఏడుస్తూ బాగ్ బజారుకు దారి అడుగుతున్నారు."

బేచారాంబాబు కాన్‌స్టేబులుకు ఒక సావరిన్ యిచ్చి పంపాడు. అనుకోకుండా మోటార్లూ బగ్గీ

తిరిగే కలకత్తా పట్టణంలో ఈ వృద్ధండపు పిల్లలతో వుంటం చాలా అపాయకరమని భావించి, వెంటనే దర్వాన్ను పిలిచి టైమ్‌టేబిల్ కొనుక్కురమ్మని హారాస్టేషనుకు పంపాడు.

టైంటేబిలుఅంతా తిరగవేసి, రైల్వే రూల్సులన్నీ చదివి బేచారాంబాబు ఏమి నిశ్చయించాడో ఆయనకే తెలియాలి. తక్షణం బజారుకువెళ్ళి హోమియోపతీ మందుపెట్టె, ఒక బుట్ట కమలాలూ, హోమియోపతీ చికిత్సా విజ్ఞానము (Materia Medica) పదకొండు సంపుటాలూ కొని సాయంత్రం యింటికి చేరుకునేవరకు రెండో అంతస్తుమీద గలభాగావుంది. పెద్ద మట్టిపాత్రలో రసగుల్లాలు ముందుపెట్టుకుని వీరి నలుగురుపిల్లలూ గోలచేస్తూ తింటున్నారు. బేచారాం బాబు స్తబ్ధుడై నిలబడిపోయి రసగుల్లాలు ఎక్కువగా తింటంవల్ల కడుపునొప్పివస్తే, నక్స్వామికా యివ్వాలా లేక పల్సెటిలా—అని ఆలోచించసాగాడు.

ఇంతలో అన్నయ్యతో పోటీచేయాలని చిన్నబ్బాయి ఒక్కసారే రెండు రసగుల్లాలు నోట్లో కుక్కుకొని గ్రుడ్లు తేలవేశాడు. పెద్దమ్మాయి అరచింది— "చస్తాడేమిరా—ఊసేయి, ఊసేయి!"

చిన్నబ్బాయి ఊపిరాడనట్టుగా గిలవ్రాసి ఉన్నట్టు తను తేలి ప్రహా వెల్లకిలా పడుకొన్నాడు. పెద్దమ్మాయి [illegible] విస్తరగా చెప్పింది. వెంటనే శ్లేటు వ్రాసి తెలుపు [illegible] చిన్నవాణ్ణి తొందర

మీాద పంచకో బెట్టుకొని, నెన్తైన నీళ్ళుచల్లి, కర్రతో విసరసాగింది.

బేచారాంబాబు అడిగాడు—"నీ వెందుకువ

క్షేమీా అన్నది—"దొరసానిగారు పిల్లల గుల్లాలు పంపారు. అవే—"

బేచారాంఅన్నాడు—"హుఁ! అఖ్ఖర్లా తీసు

రసగుల్లాలు తీసుకుపొమ్మనటం వినగా బ్బాయి బంతివలె లేచి కూర్చుని—"

అవి మావి," అని కుండెడు రసగుల్లాలలో మూాడురసగుల్లాలూ గుప్పిటపట్టి మెట్లదోవ బేచారాంబాబు కుండవంక వేలుచూపిస్తూ క్షే అన్నాడు—"ఊఁ! తీసుకుపో!"

క్షేమీా వెళ్లి పోయింది.

రాత్రి అంతా మేలుకొని బేచారాం చాలా తర్కవితర్కం చేసి—లవంగమంజరి తో ఈకలకత్తా పట్టణంలో, ఈతుంటరి పిల్లలను పె సంసారం నడపటం అపాయకరమని తేల్చుకు భవిష్యత్తును వూహించుకొని అతను చాలా పడ్డాడు.

మర్నాడు ఒక అట్ట చించి నాలుగు ము చేసి—వాటిమీాద పిల్లల పేర్లూ, చిరునామా చయం—వివరంగా వ్రాసి నలుగురు పిల్లల ల్లోనూ కట్టి బేచారంబాబు కేక వేశాడు—"మ టాక్సీ తీసుకురా!"

పెద్దమ్మాయి అడిగింది— "మెళ్ళో అట్టకట్టడం ఎందుకు నాన్నా?"

బేచారాంబాబు అన్నాడు— "యాత్ర చేయటానికి పోతున్నాం కదూ. అక్కడ మీలో ఎవరయినా మారిపోతే మెళ్ళో అట్టముక్క చూచి, మిమ్మల్ని ఈ యింట్లో వదలిపెడతారు. లేక రైల్లు ఢీకొట్టు కొని అంపలో నేను—గ్రహించావా?... అప్పుడు రైల్వేవాళ్ళు నీమెళ్ళో యీ టిక్కెట్టు చూచి నీ వెవ రయిందీ తెలుసుకుంటారు, తెలిసిందా?"

పెద్దపిల్ల తెలివిగలది. అంతా అర్థంచేసుకుంది! యాత్రకుపోతున్నామనే ఉత్సాహంలో చేతికి అడ్డం వచ్చిన గుడ్డలన్నీ మూటకట్టేసింది బేచారాంబాబు జగ్గూ తోడ్పాటుతో ఏడు పరుపులూ పదానుగు కంబళ్ళూ కలిపి ఒక చుట్ట చుట్టాడు. ఒక టాక్సీ మీద సామానూ పరుపులూ వేసి జగ్గూను స్టేషనుకు పం పాడు. తర్వాత తన గదికి తాళంవేసి, మంజరిగడిని అలానే వుంచి మహాదేవదర్వాన్ను ఇంటికి కాపలా పెట్టి, సిద్ధిదాత గణేశుని జపిస్తో పిల్లల చేతులు పట్టు కొని రెండో టాక్సీ ఎక్కాడు.

బేచారాంబాబు టిక్కెట్టుతీసుకున్నది మథురకు కాని బండి బర్ద్వాన్ స్టేషనులో ఆగగానే చేతిలోవున్న న్యూస్ పేపరును గుప్పిటలో బిగించి అన్నాడు— "పెద్దమ్మాయి! ఇకమీరంతా దిగండి!"

చిన్నబ్బాయి అన్నాడు—"దిగరా అన్నాయి.

నాన్న సీతాభోగం కొనిపెడతాడు!"

పెద్దమ్మాయి అడిగింది—"ఇక్కడెందుకు దిగటం నాన్నా?"

బేచారాంబాబు గుప్పిట్లోవున్న పత్రిక పిల్లమీద వేస్తూ అన్నాడు—"చూడరాదూ చదివి. మధుర దగ్గర ఎలుకలు పడుతున్నాయి—అంతాపోయి ప్లేగులో పడి చస్తారా ఏం? దిగండి, దిగండి—"

చిన్నబ్బాయి అదివరకే ప్లాటుఫారంమీద దూకి సీతాభోగం వాడిని పిలుస్తున్నాడు. బేచారాంబాబు మిగిలిన ముగ్గురనూ దించి తాను దిగాడు. ప్లాటుఫారంమీద కాసేపు నిలబడి బావులో ఆరోగ్యకరమైన ప్రదేశం ఏదైనా వున్నదా అని ఆలోచించాడు. ఉత్తరపాడా జ్ఞాపకంవచ్చింది. అక్కడే గంగవడ్డున వీరినాన్నగారు కట్టించిపోయిన బంగళా, చుట్టూ ఆరామవాటికావుంది. ఇంతలో డౌన్ పాసింజరు వచ్చి ఆగింది. తత్తరబిత్తరగా ఒకవీసె సీతాభోగంకొని డౌన్ పాసింజరు ఎక్కాడు. తర్వాత యథాసమయానికి ఉత్తరపాడాలో దిగి కేనారాం ఆరామవాటికలో తిష్టవేశాడు.

*　　*　　*

జగ్గూకోచ్‌వాన్ స్వామిభక్తుడు. యజమానిని కొనిపోయినబండి డిస్టెంట్ సిగ్నల్ దాటగానే టాక్సీ ఎక్కి బాగ్ బజారువెళ్ళి బాబుగారు పిల్లాజల్లాతో మధురయాత్రకు పోయారని యజమానురాలితో

చెప్పారు.

లవంగమంజరి [illegible] [illegible] పోయింది. తెలుసుకున్న నాటి [illegible] [illegible]. అనేక మశ్చింతలు ఆమెను [illegible]. మధుర రాని పండాలు గూండాలని ఆమె [illegible] చిన్నప్పటి నుంచీ చెప్పుతూ వుండేది.

మంజరి వూహించసాగింది ... పండా వచ్చాడు... చిన్నమ్మాయికి మిఠాయి యిచ్చాడు... గొంతు పిసికాడు... మొలలోని గజ్జెలూ... మెడలోని హారమూ... పలాయనమూ...

మంజరి ఇక ఆలోచించ లేకపోయింది. కెవ్వున కేక వేసి, ఏడుస్తో అడిగింది—"నీవు ఎందుకు వెళ్ళలేదూ వెంట?"

జగ్గూ అన్నాడు—"బాబుగారు తీసుకెళ్ళలేదు, ఏంచేసేదీ ? లేకపోతే యీ ముసలితనంలో మధుర దర్శించటం—"

లవంగమంజరి తల్లి వచ్చి సమస్తమూ విని కుమారుని పిలిచి అన్నది—"నీవు పోరా హరీ! ఉద్దండపు పిల్లలను పెట్టుకొని పరదేశంలో వొంటరి కాదు—"

హరికి దేశాటనం చేయాలనే కోరిక మహావుంది. ధనాభావంచేత ఎక్కడకూ పోనిమాట మాత్రం యథార్థం—అయితే ఏం ? భారతదేశంలో వుండే రైల్వే కంపెనీల టైంటేబిల్లన్నీ భట్టీపెట్టివుంచాడు. తల్లిగారి ప్రస్తావన వినగానే వుత్సాహంతో అన్నాడు—

"ఆఁ! వెళ్ళటం చాలా అవుసరం—"

"వారిని చూడగానే మాకు తంతి యివ్వ— జ్ఞాపకం వుంటుందా?" అని లవంగమంజరి వంద రూపాయిల నోటు తీసుకువచ్చి హరికి యిచ్చింది.

హరి సూట్‌కేస్ చేతపట్టుకొని బజారుకు వచ్చి బస్ ఎక్కాడు.

వాకిట్లో బిచ్చగాడొకడు గీతం పాడుతున్నాడు.

'ఏల దుఃఖించెదే బేలరాధమ్మ
వెగటు వేసిందేమొ వ్రేపల్లె విడిచి
ముద్దుల కృష్ణుండు మధురకు తరలె
తిరిగి రాడమ్మకో తిరిగి రాడమ్మ!'

విని లవంగమంజరి కపించిపోయి అన్నది. "ఎంత కులక్షణ గీతం! జగ్గూ దూరంగాకొట్టు దరిద్రుణ్ణి!"

బిచ్చగాడు గొణుక్కొంటూ వెళ్ళిపోయాడు. కాని గీతంలోని అఖరు చరణం లవంగమంజరి హృదయంలో—సమ్మెట పెట్టువలె ప్రతిధ్వనించ సాగింది. చివరకు అధీరయై క్షేమాని వెంటపెట్టుకొని, కళ్ళ నీళ్లు తుడుచుకొంటూ టాక్సీ ఎక్కి పతి గృహానికి బయలుదేరింది.

ఇంటికి వచ్చి చూచుకునే వరకు లవంగమంజరి దుశ్చింత త్రిగుణమైంది. బేచారాంబాబు ఉలెన్ వ్రొవరు కోటు తీసుకువెళ్ళనేలేదు. పిల్లల నలభై జోళ్ళ పట్టు మేజోళ్ళూ వరండానిండా పడివున్నాయి. లవంగమంజరి ఏడుస్తో క్షేమాతో అన్నది—"ఎంత

శాస్త్రి జరిగింది నాకు క్షేమీ? ఈ చలికాలంలో ఉన్ని గుడ్డలన్నీ యిక్కడే వదిలెట్టి పోయారు."

క్షేమీ అంది—"మీ రేమీ దిగులుపడబోకండి. దగ్గర డబ్బుంది—కొనుక్కుంటారు!"

లవంగమంజరి— "అదేమి కలకత్తా పట్టణమా క్షేమీ—డబ్బు పారవేయగానే వస్తువు దొరకటానికి? కోపించినందుకు నే నెంత తాపపడుతున్నాను!"

లవంగమంజరి ఇక నిలబడలేక శయ్యమీద పోయి వాలింది—క్షేమీ ఆమె పాదాలు వత్త సాగింది.

* * *

బంగళాకు ఎదురుగా గంగ వొడ్డున కూర్చుని బేచారాంబాబు తన జీవితం సింహావలోకనం చేసుకొంటున్నాడు—ఎంత నియమహీన దుఃఖమయ జీవనము! ప్రాణాధికురాలైన పత్ని నేడు విముఖురాలైంది. పది సంవత్సరాల క్రితం వెన్నెల రాత్రిలో—ఈ గంగానదిలో—ఇక్కడే వాలలాడాము; స్వరంలో స్వరం కలిపి ప్రేమ గీతాలు పాడాము. ఇవ్వాళో—! పెద్దమ్మాయి వంటచేయటానికి పోతే పొయ్యిదగ్గరే నిద్రపోతుంది. పెద్దబ్బాయి వీలుచిక్కిందంటేచాలు—ఓఢ్రితోటమాలి సహదేవ్ని పారా పలుగూ తీసుకు వెళ్ళి గంగలో కలుపుతాడు. రోజూ ఉదయం రెండణాల నాన్‌రొట్టే, శేరు మిఠాయీ లేకపోతే చిన్న

బ్బాయి చిరుతిండి అంటకు. చిన్నమ్మాయి మిణుగురు పురుగును చూడగానే కీచుమంటుంది. రాత్రంతా దోమల సంగీతం, కప్పల బెకబెకలకూ తెంపు వుండదు. సహదేవ తోటమాలి తన దేశంలో వున్న ప్రేయసిని తలచుకొని ఓఢ్రిభాషలో బిగ్గరగా కలవరిస్తే బేచాబాబు ఉలిక్కిపడి లేస్తాడు. ఇలాంటి విచిత్ర ఉత్పాతాలవల్ల బేచారాం బాబు విసుకెత్తి పోయాడు. ఏకాకిజీవనం అతనికి ఎంతమాత్రమూ సహించటంలేదు. స్టీమరుఎక్కి ఒకమాటు సుందర వనంలోవున్న జమీందారీని చూచిరావాలనుకున్నాడు. అక్కడి ప్రజలలో కొన్నాళ్ళు వుంటే కాస్త మనశ్శాంతి అయినా కలుగుతుందేమోనని అతని నమ్మకం. బాగా యోచించి ఈ సంకల్పాన్నే చాలాభాగం స్థిర పరచుకొంటూ వుండగా వెనుక నుంచి ఎవరో పిల్చారు—"ఎవరు? బేచారాంబాబు గారా? నమస్కారము!"

బేచారాంబాబు తిరిగి చూశాడు. తాల్‌తల్లాలో వుండే విపిన్‌చౌధరి. వీరు పూర్వం సియాల్‌దహాలో టిక్కెటుకలెక్టరుగా వుండేవారు. పాత రిటర్న్ టిక్కెట్లు ఒక్కటి అమ్మినందుకు వీరి నౌకరి వూడింది. ఇప్పుడు వుత్తరపాడాలో గొడ్లను నున్నా తవుడూ కమీషను బేరంచేస్తున్నాడు. వీరిద్దరికీ ఇదివరకే పరిచయం వుంది. బేచారాంబాబు అన్నాడు—"ఆఁ!"

విపినబాబు అన్నాడు—"భలే, చాలాకాలానికి

కనపడ్తారు. ఉద్యానవాటికకు వచ్చారా! పరివారం తోటే?"

బేచారాంబాబు ఉదాసీన ముఖంతో అన్నాడు—"పరివారం లేదు."

విపినబాబు సానుభూతి చూపాడు—"ఇంటికివారు లేరా? ఇది నాకు తెలియనే తెలియదు! ఎంత దుఃఖవార్త."

బేచారాంబాబు వేదాంతి వలె గంభీరంగా అన్నాడు—"దుఃఖమెందుకు? ప్రపంచంలో సంయోగవియోగాలూ దినరాత్రులూ అన్నీ వున్నాయి. అన్నీ మనం సహించ వలసిందే."

విపినబాబు కాస్త ఒక గుటక వేసి అన్నాడు—"మీరు వేరుగా భావించకపోతే ఒక మనవి చేస్తాను. నాకొక మరదలువుంది. ఇరవై ఒకటో సంవత్సరం. రంగు మా ఆవిడమాదిరిగానే ఎరుపు. కాని కళ్లు అంతపెద్దవికావు. ఇక తతిమా విషయాల్లో—గ్రహించారు కదండీ—దేవకన్యక! బీదబ్రాహ్మణ్ణి. మీరు గనుక ఆజ్ఞాపిస్తే—"

బేచారాంబాబు గంగ వైపు చూస్తూ, ఈదే టప్పటి, లవంగమంజరి శరీరచాంచల్యం స్మృతికి తెచ్చుకొని పులకిస్తూవున్నాడు. విపినుని మాటలు అతని చెవికెక్కలేదు. అన్యమనస్కంగా అన్నాడు—"చూద్దాము."

విపినుడు యింటికి తిరిగివచ్చి ముందు భార్యకూ,

తర్వాత అత్తకూ, పిమ్మట అతని మామ జలధర బాబుకూ తానొక పెద్దజంతువును వలలో వేసు కొచ్చానని చెప్పాడు. దీనితోపాటు తన మరదలు బృందరాణిని బుగ్గ గిల్లి కాస్త సరసం ఆడటం కూడా మరచిపోలేదు. బేచారాంబాబుకు రెండో సంబంధానికి యిస్తే పిల్ల ఎంత సుఖపడేదీ మహా రస వంతంగా వర్ణించి కన్యాదారంచే కాతనులై యున్న వృద్ధ దంపతుల అంతరాత్మలను పూరించాడు. వృద్ధ దంపతులు ఆరాత్రి నిద్రపోలేదు ప్రొద్దు పొడవక ముందే జలధరబాబు భార్య, బేచారాంబాబు ఆస్తి పాస్తులు నమ్మకంగా కనుక్కొరమ్మని, భర్తను కల కత్తా పంపించింది

*

అనేక దినాలు హరి తంతియిస్తాడని, తంతిప్యూన్ కోసం ఎదురుచూస్తూ వుండటంవల్ల లవంగమంజరి కళ్ళలోని జ్యోతి తగ్గిపోయింది బేచారాంబాబు మధుర వెళ్ళిన నాటినుంచే నిద్ర మాయమయింది హరి తంతిరానందుచేత ఆకలికూడా అడుగంటింది.

మంజరి ఎల్లప్పుడూ ఏడుస్తూ వుంటుంది ఆరోజు కూడా మధ్యాహ్నం ఏడుస్తూ వుండగా బయట ఎవరో కేకవేశారు—"ఇది బేచారాంబాబు గారి యిల్లేనా?"

మంజరి నిద్రపోయే క్షేమీదాసీని, జుట్టుపట్టు

కొని లాగి, మేల్కొలిపి అంది—"క్షేమీ! చూడు, టెలిగ్రాం వచ్చినట్టుగా—"

క్షేమీ క్రిందికిపోయి వచ్చి అంది—"ఎవరో పెద్దమనిషి. వృద్ధుడు. తంతీగింతీ ఏమీ లేదు."

భర్తగారి కబురు ఏమైనా తెలుస్తుందేమోనని క్షేమీని వెంటపెట్టుకొని లవంగమంజరి క్రిందికి దిగి వచ్చింది. వృద్ధుని కూర్చోబెట్టి ప్రశ్నించింది—"తమరు ఎక్కడనుంచి దయచేశారు?"

జలధరబాబు జవాబిచ్చాడు—"ఉత్తరపాడానుంచి. ఇది బేచారాంబాబుగారి యిల్లేనా? పిత్రార్జితం?"

లవంగమంజరి అన్నది — "ఆఁ."

"దోవతప్పి కాళీఘాటు వెళ్లాను. ఇల్లు బాగానే వుంది!" అని జలధరబాబు అటూఇటూ మెలికలుగా అనేక ప్రశ్నలు వేసి—బేచారాంబాబు చేతిలో పిల్లను పెడితే—బృందరాణి నిజంగా రాణీ అవుతుందని గ్రహించాడు. తర్వాత వెళ్ళిపోయేముందు గొణుగుకొన్నాడు —"ఇక ముడిపడటమే మిగిలింది."

ఈమాట లవంగమంజరి విని అడిగింది—"ఏమిటి మీరు అన్నది?"

జలధరబాబు అన్నాడు — "అంటానికేముంది తల్లీ! పెళ్ళియీడుకు వచ్చిన పిల్ల ఒకటి నెత్తిమీద వుంది. మాఅల్లుడు విపినుడు బేచారాంబాబు రెండో పెళ్ళి చేసుకొంటాడని చెప్పాడు."

క్షేమీ దాసినోరు అలానే తెరుచుకుపోయింది.

లవంగమంజరి జ్యోతిర్మయ నేత్రాలలో తిరిగి కాంతి వచ్చింది ప్రశ్నించింది—"వారెక్కడ వున్నారు?"

"ఉత్తరపాడాలో"—అని పెళ్ళి అయినట్లుగానే భావించుకొని కర్ర రాణికాబోతున్న దర్పంతో సంతోషంతో జలధరబాబు చేతికర్ర టకటక నేలమీద కొట్టుకొంటూ వెళ్ళిపోయాడు.

బేచారాం బాబు మధుర వెళ్ళాలనే మిషతో ఉత్తరపాడా వెళ్ళి చాటుగా పెళ్ళి చేసుకోవటానికి కుట్రపన్నుతున్నాడు! మంజరి బుర్ర కుతకుత ఉడకసాగింది. బేచారాంబాబు ఆదినుంచీ కుట్రదారుడుగానే కనిపించసాగాడు. అనేక విధాల యీ మోసం మెట్రిక్యులేషన్ పరీక్ష పాసు కానీయకుండా చేశాడు. నేటివరకు బేచారాంబాబు మంజరీలమధ్య జరిగిన వ్యవహారాల్లో కాస్తో కూస్తో వంచనా, కుట్రా, కపటమూ ఉన్నది. కర్తవ్య మేమిటో మంజరి ఏమాత్రమూ నిశ్చయించుకోలేకపోయింది.

క్షేమిరా అన్నది—"ఆలోచించి ఇంకా ఏంచేస్తావు? ఇంకేమీ మించిపోలేదు మిమ్మల్ని చూడగానే—"

"వారు నాకక్కరలేదు! నా పిల్లలు నాకు చాలు —మహాదేవ్!"

ఆజ్ఞానుసారము మహాదేవదర్వాను టాక్సీ పిలుచుకు వచ్చాడు.

* *

చలికాలము. ప్రొద్దు క్రుంకుతూ వుంది. ంగాళాలో, బేచారాంబాబు శాలువా కప్పుకొని ఈజీ చైరు మీద పండుకొని వున్నాడు. ఎదురుగా ఒక కుర్చీ మీద విపిన్ చౌధరి కూర్చుని అంటున్నాడు— "అదెట్లాగండి, సార్! వృథాగా ముసలివాడిచేత పద్దాను గణాలు రైలు ఖర్చు పెట్టించి యిప్పుడు—"

బేచారాంబాబు—"పొరపాటున విని వుంటావు. నేను అలా చెప్పలేదు."

విపిన—"నేనంటే పొరపాటున వినేది? ఇన్నాళ్ళ నుంచీ కపిహాషను శేరం చేస్తూ బ్రతుకుతున్నాను— డోకరాలదగ్గరనుంచి జ్ఞాపకం వుంటుంది. నేను పొరపాటున వింటానూ! స్పష్టంగా చెప్పేసేయండి, వివాహం చేసుకుంటారా లేదా?"

బేచారాంబాబు కణతలు వత్తుకొంటూ అన్నాడు —"నన్ను వేధించబోకు మహాశయా! ఇలాంటి సంగతులు నాకు బాగావుండవు. నా భార్య జీవించే వుంది—కన్నవారింటివద్ద వుండటంవల్ల ఇంటివారు లేరని చెప్పాను అసలు ఆవిడె లేకపోయినా రెండో పెళ్ళి చేసుకోను, తెలుసునా? ఆవిడతో పధ్ధానుగు సంవత్సరాల పరిచయం—ఆమెను వదలి ఇంకో అపరిచితను ఎట్లా పెళ్ళాడతాను!"

విపినుడు—"స్త్రీలతో పరిచయం ఏమిటండీ? ఒక్కసారి పరిచయం అయితే అంతా గ్రహించవచ్చు! ఇదంతా మీరు చేసే మోసంలావుంది.

ఒక భార్య వుంటే ఏమయినట్టు ? ఇంకో వివాహం చేసుకొని యిక్కడే వుంచిపోండి. తిండీ తిప్పలకూ డబ్బు పంపిస్తూ వుంటే చాలు.”

బేచారాంబాబు కోపంతో అన్నాడు—“మీకే చెప్పేది. నా తల పగిలిపోతోంది. నే నిక మీతో మాట్లాడలేను.”

ఇంతవరకూ తలుపు చాటున నిలబడి లవంగ మంజరి భర్తమాటలు వింటూ పశ్చాత్తాపముచే తపించిపోతోంది. ఇక తనను ఆవుకోలేక విపినుని ఎదుటకు వచ్చి నిలబడింది.

బేచారాంబాబు “అరే నీవా !” అని లేవటానికి ప్రయత్నించాడు. కాని మరల ఈజీ చైరులోనే పండుకొని కళ్లుమూశాడు. విపినుడు సంగతంతా గ్రహించి చప్పున దోవపుచ్చుకున్నాడు. పాపం, పదు నాలుగణాలు వసూలు చేయలేక పోయాడు. క్షేమీ దాసివల్ల, తల్లి వచ్చిందని విని, పిల్లలు వడ్డించిన పళ్లె లను అవతలపారేసి పరుగెత్తుకొచ్చి ఏడుపుమొహంతో వున్న తల్లిని చుట్టుముట్టారు. మంజరి ఏడుస్తూ అంద రిని ఒక్కసారిగా కౌగలించుకొని పడకకుర్చీలో పండు కొనివున్న బేచారంబాబుగారి వెలవెల బోయిన పెద వులవంక సతృష్ణ నేత్రాలతో చూడసాగింది.

* * *

ఇద్దరి దృష్టులూ అనేకసారులు కలిసినై. కానీ ముందు ఎవరు మాట్లాడేదీ స్థిరం చేసుకోలేకపో

యాను. పూరీలు వడ్డించే నెపంతో—ఇంకా రెండు వేస్తాను—అని సంభాషణ ప్రారంభిస్తే, కార్యం సాను కూలం అవుతుంది—మానహాని కూడా వుండదని ఎంచి లవంగమంజరి పాకశాలలో ప్రవేశించింది... కొంచెం సేపట్లో పూరీలపళ్ళెం చేతపట్టుకు వచ్చి చూచింది— ఈజీచైరులో బేచారాంబాబు లేడు! ఆశంకతో మంజరి హృదయం దడదడా కొట్టుకొంది.

*　　*　　*

గంగ వొడ్డున బేచారాంబాబు నిశ్చింతగా కూర్చుని వున్నాడు— ఇక ఏవిధమైన ఉత్పాతంలేదు— ఈ ప్రపంచం ఇక రసాతలానికి పోయినా వీరికి సంతోషమే. ఇలా ఆలోచించుకొంటూ వుండగా మృదు పదక్షేపంతో ఎవ్వరోవచ్చి వారి ప్రక్కనే చప్పుడు లేకుండా కూర్చున్నారు. ఓరకంటితో చూశాడు— లవంగమంజరి. వారి దేహంలో విద్యుచ్ఛక్తి ప్రవహించింది. అయినా బేచారాంబాబు నోరెత్తలేదు! మంజరి వొంటిమీద షెమీజ్‌గానీ బ్లౌజ్‌గానీ లేదు, అలానే నిశ్శబ్దంగా కూర్చుని పుష్యమాసపు చలిలో గడగడ వణకసాగింది. బేచారాంబాబు కనుగొలకులతో అర్ధాంగి అవస్థ చూచి తన శాలువా కొంచెం ఎత్తాడు కంపిస్తూ వున్న లవంగమంజరి శరీరం అందులోకి వచ్చింది. తర్వాత వారి ఎడమ భుజం మీద మంజరి తలా కుడి భుజం మీద మంజరి చేయ్యీ,

కటంకాలేమీ లేకుండానే చోటు చేసుకున్నవి.

అప్పుడు గంగలో వెల్లువ బాగా వచ్చివుంది. ప్రవాహానికి వాలుగా నావను వదలి చాలామంది నావికులు బిగ్గరగా కోరస్ పాడుతున్నారు.

జాగర్త నావికా జాగర్తరో!
ప్రణయవాహినిలోన వెల్లువా తన్నింది,
ఎటు చూచినా సుళ్ళు దూరంబు పోవాలి;
పడవ గట్టిదికాదు భద్రంబురా అబ్బి,
ఎటుల చేరుస్తావో ఎరుగ లేకున్నాము,
జాగర్త నావికా జాగర్తరో!

విని వొడ్డున వున్న మానవ ప్రాణు లిద్దరు మందహాసం చేశారు. నోటివెంట శబ్దం కూడా వచ్చింది. ఒకరు అశ్రుగద్గద కంఠంతో పిలిచారు—"లవంగ!"

రెండోవారు వెక్కిళ్ళతో జవా బిచ్చారు—"బేచారా!"



[illegible]

[illegible]—

(క) నిన్ను [illegible] ద్వేశము.

(ఖ) వారల [illegible] పడటమే నాజీవిత లక్ష్యము.

(గ) వితంతువుల [illegible] ప్రవేశము.

భగవంతుడు నాకు సహాయము చేయుగాక!

ఈ నాలుగు ముక్కలూ బిగ్గరగా చదివి శ్రీయుత అనాదిచరణ చక్రవర్తి బి. ఏ. నిర్లక్ష్యముగా సంతకం చేసాడు. తండ్రి స్వర్గీయ శ్యామచరణ చక్రవర్తి. సాకీ పడమిా—జిల్లా జస్సోర్.

కళ్ళజోడు ముక్కుకొనవరకు లాగి సమాజ సంస్కార సమితి వృద్ధ అధ్యక్షుడు అన్నాడు—"నేడు గ్రహించిన వ్రతాన్ని ఉద్యాపన చేయగలిగితే, మిా జీవితము సార్థక మవుతుంది. మిారు ఎప్పుడు బయలు దేరబోతున్నారు?"

"ఇవ్వాళే. ఇక ఆలస్యం చేయను. మన జాతి దుర్దశ చూస్తూ, యింకా ఓర్పు వహించివుంటం నాబోటివారిపట్ల అసంభం!"

"పొమ్ము. నీజీవితము వీరందరికీ ఆదర్శముగా ఉండు గాక!" అని అధ్యక్షమహాశయుడు అక్కడ కూర్చొని

వున్న ఇతర యువకులవంక చూశాడు.

అనాది నమస్కారం చేసి బయటకు వచ్చాడు.

ఆరోజులలో సమాజ సంస్కారంకోసం పట్టణ మంతటా పుట్టకొక్కుల వలె సంఘాలు పుట్టుతు న్నాయి. ఇలాటి ఒక సంఘానికి చెందిన కార్యకర్త ప్రచారక పదవులు చిరంజీవి అనాదిచరణ చక్రవర్తి స్వీకరించాడు. క్రిందటిరోజున కాలేజీ స్క్వేయర్‌లో అధ్యక్షమహాశయుని గంభీరోపన్యాసము విని అనాది మనస్సులో జాతిసేవ చేయాలనే భావం ఎగతన్నింది. అదే నేడు ఈపదవీగ్రహణరూపంగా బయటపడింది!

మెస్‌కు తిరిగివచ్చాక అనాదిమిత్రులను పిలిచి అన్నాడు—"నాజీవిత స్వప్నాలను సఫలం చేసుకో టానికి నేను వీలు చిక్కించుకొన్నాను; నేను కర్మ పథములో నడవబోతున్నాను. మీరుకూడా నన్ను అనుసరించండి."

తర్వాత యివ్వాళ సాయంత్రం సంఘటిల్లిన ఘటన లన్నీ వివరంగా మిత్రులకు వినిపించాడు.

మిత్రులందరు ఏకగ్రీవంగా అన్నారు—"భళే, నీవు చాలా మంచిపని చేశావోయి! నీవు తప్పకుండా ఆమార్గాన్నే నడువు!"

ఒకరిద్దరు మిత్రులు లాపరీక్ష పూర్తి చేశాక వారి మార్గమే అనుసరిస్తామని వాగ్దానంకూడా చేశారు.

అనాది నౌకరు హరిచరణుని పిలిచి టీ తీసుకు రమ్మని ఆజ్ఞాపించాడు. నౌకరు సగంమెట్లు దిగాక

అనాది కేకవేసి చెప్పాడు — "మూలకొట్లోనుంచి తీసుకురా హరీ!"

హరిచరణుడు అన్నాడు—"అదేమిటి బాబూ! చాకలి మల్లాయి దుకాణంనుంచా?"

అనాది గంభీరస్వరంతో అన్నాడు— "ఈవిశాల ప్రపంచంలో చాకలీ మంగలీ అనేవారు ఎవ్వరూ లేరు! అంతా సమానులు. ఒకే స్థలంలో పుట్టి— ఒకేజలము..."

హరి ఉపన్యాసం అంతా వినలేదు. 'అచ్ఛా' అని క్రిందకు దిగివచ్చి సణిగాడు— "బాబుగారి మూలాన రాత్రి నేను స్నానంచేయాల్సి వచ్చింది."

టీ వచ్చేసరికి అదివరకువున్న పదకొండుమంది మిత్రులలో కేవలం ముగ్గురుమాత్రం మిగిలారు. మిగతావారందరూ తలావొక అవుసరకార్యం వుండ టంవల్ల టీ రాకపూర్వమే వెళ్లిపోయారు. ఫలితంగా చాకలి మల్లాయి దుకాణంనుంచి తెచ్చిన టీ నాలుగు కప్పులు మినహా మిగతాదంతా సైడు కాలవలోకి పోయింది. భావావిష్టుడైన అనాది యిది చూశాడుకూడా.

మూడు ఘంటలవేళప్పుడు రైలుదిగి సూటుకేసు చేతపట్టుకొని అనాది చార్ఖండీఘాటువద్దకు చేరాడు. రాత్రంతా నావమీద గడపవలసివస్తుందని నావ మొత్తం గుత్తకు తీసుకున్నాడు. నావ చార్ఖండీ ఘాటుకు చేరేవరకు ప్రొద్దుకుంకుతూవుంది. పల్లెకారి

హోరూ వచ్చి అనాదిని అడిగాడు—"బాబుగారూ! రాత్రికి ఫలహారం చేస్తారా, భోంచేస్తారా?"

అనాది ప్రక్కమీద పండుకొని జవాబిచ్చాడు—"అన్నమే తింటాను."

"అయితే నాలుగణాలు యిలా పారవెయ్యండి. బజారుకు వెళ్లి వస్తాను."

డబ్బు తీసుకొని హోరూ వెళ్లిపోయాడు. హోరూ వెళ్లిపోయాక మన్నాయి పల్లెకారికి తంబాకు జ్ఞాపకం వచ్చింది. వాడు అనాదిని కేకవేస్తున్నట్టుగా అడిగాడు—"బాబుగారికి పుగాకు అలవాటుందా?"

అనాది అన్నాడు— "సిగరెట్టు తాగుతాను."

మన్నాయి చట్టున చేయిచాపి అడిగాడు—"బాబుగారూ! ఒక చిగిరెట్టు దయచేత్తారూ?"

అనాది సిగరెట్టు విసిరివేశాడు. సిగరెట్టు ముట్టించి, ఒక దమ్ము వేసి దగ్గుతూ దగ్గుతూ మన్నాయి అడిగాడు— "పొయ్యి యిసుకమీద పెట్టమంటారా బాబూ?"

అనాది అన్నాడు—"ఇసుకమీద ఎందుకూ! మీ పొయ్యి లేదూ?"

మన్నాయి అన్నాడు— "చిత్తం, వుంది కాని మేము పల్లెకారులము కాదూ!"

జాతిభేదాన్ని గురించి తన అభిప్రాయాలు వెల్లడించటానికి చిక్కిన ఈ మొదటి అవకాశాన్ని వదలిపెట్టలేక అనాది ఉపన్యాసం ప్రారంభించాడు—

"పల్లెకారి అయినందువల్ల నష్టమేమిటి ? జాతినిబట్టి ఎవ్వరూ నీచులు కారు భాయీ ! మిమ్మల్ని మీరే హీనంగా చూచుకుంటారు. అందువల్లనే మీరు హీనులయారు. మీ భ్రమ పోగొట్టటానికే నేను వచ్చాను. నేను బ్రాహ్మణ్ణి! అయితేయేం? ఇవ్వాళ మీపాత్రలో భోంచేసి చూపిస్తాను—పల్లెకారుల చేతి అన్నంతింటే బ్రాహ్మల జాతి పోదని!"

మన్నాయి కళ్ళు పెద్దవిచేశాడు. వాడి నోటివెంట యిక మాటే రాలేదు!

తన ఉపన్యాసం మన్నాయికి బాగా నచ్చినదని వూహించి అనాది ఇకేమీ మాట్లాడకుండా ఉపన్యాసం జీర్ణం చేసుకోవటానికి శాబోలు— మన్నాయికి—అవకాశం యిచ్చాడు.

కాసేపటికి హారూవచ్చి మన్నాయిని అడిగాడు— "మట్టిపిడత ఇలాయివ్వరా?"

"ఎందుకూ?" మన్నాయి అడిగాడు.

హారూ—"ఈ రాత్రిపూట ఎవడు తిప్పలు పడతాడు?—అటుకులు ఒక సవాశేరు తెచ్చాను. అవే నానవేసుకు తిందాము."

మన్నాయి తొంగిచూచాడు. అనాది వెల్లకిలగా పండుకొని నిద్రపోతున్నాడు. మెల్లగా హారూతో అన్నాడు—"నావ అంటుకోకు—పిడత యిస్తున్నాను. ఎడంగా తీసుకువెళ్ళి యిసుకమీద పెట్టు."

హారూ ఆశ్చర్యంతో అడిగాడు—"ఎందుకనీ ?"

మన్నాయి హోరూవైపుకు మెడకొంచెం చాచి అన్నాడు—"బాబు కిరస్తానీ!"

హోరూ కళ్లు విప్పుకొంటూ అన్నాడు—"ఎట్లా కనుక్కున్నా? మెడలో జంధెం ఉన్నదిగా!"

"అది ఇతర్లకు చూపించటానికే. బాబుగారు మన పొయ్యిమీద వంటచేసుకు తినాలంటున్నారు!"

ఈ మాట విన్న తర్వాత హోరూ అనాది కిరస్తానీ అని రూఢిచేసుకున్నాడు—"ఇట్లా పడవేయి—ఆ పిడత ఎత్తి నా చేతిమీద" అన్నాడు.

మన్నాయి పిడతయిచ్చి అనాదిని పిలిచాడు. అనాదికి కాస్త కునుకు పట్టుతూవుంది. కేక విని లేచి కూర్చుని అడిగాడు—"పొయ్యి వెలిగించావా?"

హోరూ చాలా చిక్కులో పడిపోయాడు. కిరస్తానీ గనుక పొయ్యిని తాకితే పొయ్యికి జాతి పోతుంది. ఇటు బ్రాహ్మణ్ణి గనుక పొయ్యిమీద వంట చేసుకోనిచ్చామా పాపం చుట్టుకొంటుంది! హోరూ తన బుద్ధి అంతా ఖర్చుచేసి అన్నాడు—"ఈరాత్రికి మేము వంట చేసుకో దలుచుకోలేదు బాబుగారూ! ఈ పూటకు అటుకులే తెచ్చాము."

అనాదికి వంటచేసుకు తినే అలవాటు ఎప్పుడూ లేదు. అటుకులమాట వినగానే అన్నాడు—"సరే, నేను కూడా అటుకులే తింటాను. ఈ రాత్రిపూట చేతులు కాల్చుకునే పని అన్నా తప్పుతుంది!"

ఈవిధంగా పొయ్యి జాతిని రక్షించి, హోరూ

అనాదికోసం తెచ్చిన బియ్యం యిచ్చి అటుకులు తీసుకురావటానికి మళ్లీ బజారు వెళ్లాడు.

* * *

మరునాడు ఝాము ప్రొద్దు ఎక్కేవరకు నావ పదమిాఘాటుకు వచ్చి ఆనింది. అనాది చాలా చిన్న తనంలోనే గ్రామం వదలిపెట్టాడు. తర్వాత ఈ మధ్య కాలం—ఇరవై సంవత్సరాలూ—పట్నాల్లోనే గడ పటంచేత గ్రామంలో అతనికి పరిచితు లెవ్వరూ లేరు.

అనాది తండ్రి శ్యామచరణ చక్రవర్తి ముంగే రులో వకాలతు చేస్తూవున్నప్పుడు, గ్రామస్థులు కొందరు ఆరోగ్యలాభంకోసం వచ్చి నాలుగయిదు మాసాల పాటు తండ్రిగారికి అతిథులుగా ఉంటూ వుండేవారు. కాని అనాదికి వారి పేర్లు బొత్తుగా జ్ఞాపకం లేవు.

చాలాభాగం అడుగుతూ, కొద్దిగా ఊహిస్తూ —ఎలాగయితేనేం అనాది ఇంటికి చేరుకొన్నాడు. దోవను పోయేవారొకరిద్దరు కౌతూహల దృష్టితో యితని వంక చూచి చెవులలో ఏదో గుజగుజ చెప్పు కొన్నారు. అంతేకాని, అనాదిని ఎవరూ ఏవిధమైన ప్రశ్నా వేయలేదు. అనాది వంటిమిాద ఖద్దరు దుస్తులు వున్నవి. ఈ వేషం చూస్తే పల్లెటూరివారు చాలా భయపడుతారు. దీనికి కారణం కూడా వుంది. కొద్దిరోజుల క్రితం గ్రామపంచాయితీ బోర్డు ప్రెసి

డెంటు ఒక నోటీసు జారీచేసి—గాంధిగారి శిష్యులతో మాటా మంతీ జరిపేటట్లయితే సర్కారు బహాదూరు వారికి కోపం వస్తుందని—నిషేధించాడు. గాంధిగారి శిష్యులను కనిపెట్టటానికి కొన్ని కొండ గుర్తులు కూడా యిచ్చాడు.

(అ) వారు నెత్తిమీద తెల్లని ఖద్దరు టోపీ పెట్టుకుంటారు.

(ఆ) వారు ముతక గుడ్డలు ధరిస్తారు. శరీరంమీద ముతక చొక్కాగానీ, ముతక దుప్పటిగానీ వుంటుంది.

(ఇ) వారు హిందువులయితే 'వందేమాతరమ్' అనీ, మహమ్మదీయులైతే 'అల్లాహోఅక్బర్' అనీ కేకలువేస్తారు.

(ఈ) వారు సభలుచేసి ఉపన్యాసాలిస్తారు. అందరిదగ్గరనుంచీ నాలుగు నాలుగణాల చందాకూడ వసూలు చేస్తారు.

పైలక్షణాలన్నీ కలవకపోయినా అనాదిశరీరంమీద ఒక్క లక్షణం మాత్రం స్పష్టంగా కనపడుతూ వుంది. ఇంతేకాక ఈమధ్య భిక్ష (చందా) కోసం వచ్చిన గాంధీగారి శిష్యుల నడకకూడా ఇదేరకంగా వుంది.

ఎలాగయితేనేం, అనాది వారినీ వీరినీ అడుగుతూ ఇంటికి చేరుకొన్నాడు. ఇంటి చుట్టూ వున్న కాళీస్థలంలో చెట్లూ చేమలూ అరణ్యం మాదిరిగా పెనవేసుకపోయినవి. ముందువా ఇంటికి రెండువైపుల గోడలు కూడా పడిపోయినవి. ఊడిపోయిన ఇటుకరాళ్లు

ఎదురింటివారు మెట్లు కట్టుకోవటానికీ, ప్రక్కయింటి వారు గోడ కట్టుకోవటానికీ వినియోగ పడ్డాయి. వంటయింటి పైకప్పు వేసిన టేకు దూలాలు ఒకవైపుది మాత్రం వందల కొలది చిల్లులలో ఇంకా మిగిలి వున్నది. రెండవప్రక్కది వృథాగా పాడయిపోతూ వుంటం చూచి అనాది జ్ఞాతులలోనే ఒకడు తన గోశాలకు ఉపయోగించుకొన్నాడు. ఇంటిచుట్టూ అల వకు మధ్యమధ్యనా వున్న టేకు స్తంభాలలో ఒకటి రెండు స్తంభాలు మాత్రం యింకా జీర్ణావస్థలో మిగిలివున్నాయి. అలవకు వేసిన వెదురు పుల్లలు గొడ్లకాడ పిల్లలు కర్రలుగానూ, పొరుగింటివారు వర్షాకాలంలో వంటచెరకుగానూ ఉపయోగించు కోవడంవల్ల ఇంతకు చాలా పూర్వమే వాటి స్వరూపం లేకుండా పోయింది.

కొన్నిదినాలు ఇక్కడే వుండి ఇంటిని సంస్కరిం చాలని సంకల్పించుకొని, అనాది తుప్పుపట్టిన తాళము తెరచి ఇంటిలో ప్రవేశించి, చాల తంటాలు పడి బల్ల ఒకటి బయటకులాగి, అర్ధగంటసేపు విశ్రాంతి తీసుకొన్నాడు. తర్వాత స్నానాదికాలు నిర్వర్తించు కోవడం కోసం ఇంటికి దక్షిణావైపునున్న చెరువువద్దకు వెళ్లి పళ్లుతోముతూ కూర్చున్నాడు. ఈసమయంలోనే వెనుకనుంచి ఎవరో ప్రశ్నించారు—

"ఎక్కడనుంచి వచ్చారు బాబూ?"

అనాది తలతిప్పి ప్రశ్నకర్తను చూసి సమాధానం

యిచ్చాడు—"కలకత్తానుంచి."

"పేరు?"

"అనాదిచరణ చక్రవర్తి.తండ్రిశ్యామచరణచక్రవర్తి."

ప్రశ్నకర్త నములుతూవున్న వేపపుల్ల ఆవల పార వేసి అన్నాడు—"అరే! మీరు మాశ్యామచరణ అన్నాయిగారి పుత్రులా? స్వగ్రామంవచ్చారా? భలేభలే!"

ఆగంతకుని అనాది ఎరగడు. ఎవరో ఆత్మీయులే కావచ్చునని భావించి వినయంగా అన్నాడు—"చిత్తం. ఇక్కడ కొన్నిదినాలు వుంటాను."

"ఇంకేం! మేమున్నాముగా. మమ్మలను పరాయి వాళ్లుగా ఎంచుకోబోకు...కాని అబ్బాయి! అప్పటి కాలమంతా మారిపోయింది. గ్రామంలోవున్న పెద్ద తలకాయలు ఒక్కొక్కటీ అన్నీ వెళ్లిపోయినై. ఇక ఇప్పుడు వున్నది నేనూ, నటూ కక్కాయీ... మేం కూడా ఇంకా ఎన్నాళ్లు!...మీరింకా నన్ను గుర్తించలా! నాపేరే రసిక ఘోషాల్. మీరు ముంగేరులో వుండేటప్పుడు ఒకటిరెండు మాసాలపాటు మీ ఇంట్లో వుండి వచ్చాను. అప్పుడు మీరెంతా? ఇంకా లాగులుకూడా తొడగటంలేదు!" తర్వాత ఘోషాలు మహాశయుడు అనాది తండ్రి అతిథి సత్కారాలను గురించి మహాఘనంగా వర్ణించాడు.

అనాది స్నానంచేసి ఒడ్డుకువచ్చిన మీదట ఘోషాల్ మరల అన్నాడు — "మధ్యాహ్నం

ఇంట్లోనే వుంటుంబాబూ! నేనువచ్చి గ్రామస్థితి గతు లన్నీ చెప్తాను. ఇక్కడ వుండ దలచుకొంటే చాలా జాగ్రత్తగా మెలగవలసివుంటుంది."

'సరే'నని అనాది ఇంటికి బయలుదేరాడు.

భోంచేసిన తర్వాత కూలీలనుపెట్టి అనాది ఇంటి ముంగిలి శుభ్రంచేయించాడు. గ్రామంలో నిమ్న జాతుల ఇళ్లు ఎన్నివున్నవీ, విధవలసంఖ్య ఎంతవున్నదీ, కూలీలనుంచి ఆరా తీసుకున్నాడు. ఇక తర్వాత కార్యం ప్రారంభించాల్సినవంతు. సంస్కారం ఎటు నుంచి మొదలుపెట్టాలా, అని ఆలోచిస్తూ వుండగా ఘోషాలు మహాశయుడు వచ్చి అన్నాడు— "ఇదే మిటి బాబూ, ఒక్కరోజులోనే అంతా బాగు చే యించారే!"

అనాది వారిని కూర్చోబెట్టి అన్నాడు— "కొ న్నాళ్లు ఇక్కడే ఉండాలనికదూ ప్రయత్నం."

"ఆఁ, తప్పకుండా ఉండాలి. కొన్నాళ్లు ఉండక పోతే అంతా చక్కజేసికోవటం ఎలా? ఇదే చూడ రాదూ, ఘోరము! ఆ గంగరావిచెట్టు పూర్వం మీా హద్దులో వుండేది. ఇప్పుడు నందూ చక్రవర్తి దానిని కలుపుకున్నాడు. ఎక్కువ తకరారుకూడా అక్కర్లా, ఒక్క పిటీషను పారవేస్తే చాలు! వెధవాయి దండాలు దస్కాలు పెట్టి అలవ తీసివేస్తాడు"

అనాది ఏమీా జవాబు యివ్వలేదు.

రసికఘోషాలు మరల ప్రారంభించాడు —

"ఇదేకాదు. చెరువుకు అవతల ఒడ్డునవున్న వెదురు గుమ్మెలకుకూడా అందరు యజమానులే. గ్రామంలో ఎవరికి కాస్త వాసంపుల్ల కావలసివచ్చినా — వాళ్ల తాతసొమ్ము దాచిపెట్టినట్లు— అక్కడికే వెళ్తారు. అటుకూడా ఒక కన్ను వుంచాలి."

అనాది అన్నాడు—"అలాగే."

ఘోషాలు—"వ్యాజ్యం వేయటానికి కూడా ఎక్కువ శ్రమ పడక్కర్లేదు. మా చెల్లెల్లుడు సోమనాథుడు పెద్ద వకీలు దగ్గర గుమాస్తా. రెండు రూపాయలు పారవేస్తే అంతా వాడే సరిచేస్తాడు— మీ కేమీ శ్రమ లేదు. వకాలతునామా మీద సంతకం చేస్తేచాలు. తతిమ్మా తిప్పలు నేనేపడతాను."

అనాది అన్నాడు—"సరే!"

రసికఘోషాలు చెప్పవలసింది ఇంకా చాలా వుంది; ఇంతలో గ్రామస్థులు చాలా మంది రావటం మూలాన కట్టివేయవలసి వచ్చింది.

శ్యామచరణ చక్రవర్తి చాలా ధనం సంపాదించి పోయాడని ప్రతీతి. అతని కుమారుడు అనాది చరణ చక్రవర్తి బి. ఏ, పాసయి స్వగ్రామం వచ్చాడు. అతనికి గార్డియనులు కూడా ఎవరూ లేరు. అందు వల్ల ప్రతివారూ ఆ పదవిని పొందాలనే ప్రయత్నంలో వున్నారు. ఒక రిద్దరు యువకులు మాత్రం ఇతర ఉద్దేశంతో వచ్చారు. వారు కొన్నాళ్ళ క్రిందట ఈ గ్రామంలో 'పదమీ నేషనల్ బ్రిటిష్

డ్రామెటిక్ క్లబ్' అనే పేరుతో ఒక నాట్యమండలి పెట్టారు. దానికి హంగులూ ఆర్భాటాలూ కాస్త లోటు వున్నది. ఆ లోటు భర్తీ చేసుకోవటానికి చందా వేయించుకు పోవాలని ఆ యువకుల ఉద్దేశము. అనాది అందుకూ [illegible] వసనాలు యిచ్చి [illegible]

[illegible] కలుగజేశారు. శ్యామసుందర్ జనంలో అందరికీ చాలా గాఢ మైత్రి వుండేదని అనాది తెలుసుకున్నాడు. ఈ [illegible]నంలో చుట్టపక్కాలకు కొదువ ఏమీ లేదని కూడా అనాది గ్రహించాడు. వచ్చినవారందరితోనూ అనాదికి సంబంధం వున్నది. ఒకాయన మామయ్యా, యింకొకాయన అన్నయ్యా, మరొకాయిన [illegible]య్యా, ఇలానే అంటూ...

ఇంతమంది చుట్టాలు [illegible] అనాది చాలా సంతోషించాడు. కాస్త పరిచయం కాగానే ఒకాయన అడిగాడు—"అబ్బాయ్, నీవు గాంధీగారి శిష్యుడవు కావుగదా?"

ప్రశ్నించిన పద్ధతి, ప్రశ్నకర్త వ్యక్తీ [illegible]. సభ్యుల కౌతూహలం చూచి నిజం [illegible] చెప్పటం బుద్ధిమంతుని లక్షణం కాదని అనాది గ్రహించాడు.

ఇంతేకాక ఈమధ్య ఒక కాంగ్రెసు కార్యకర్త, ఏదో పల్లెటూరిలో ఎన్ని చిక్కులుపడివచ్చినదీ కొన్నాళ్ళ క్రిందట ఒక పత్రికలో చదివాడు. ఈ సంగతి కూడా జ్ఞాపకం రావడంచేత అనాది అన్నాడు—"కాదండి. నా పని అంతా వేరు. నే నొక గొప్ప ఉద్దేశంతో ఏ వచ్చాను."

ఆ గొప్ప ఉద్దేశం ఏమిటో తెలుసుకోవాలని అందరికీ కుతూహలం కలిగింది.

ఒక వృద్ధుడు ప్రశ్నించాడు— "ఆ ఉద్దేశం ఏమిటో చెప్పు బాబూ?"

అనాది చిన్న ఉపన్యాసం ప్రారంభించాడు.— "నిమ్న జాతుల ఉద్ధరణ చూడండి. ఈ గ్రామంలో ఎంతమంది మాల మాదిగలూ, ఎరికెల ఏనాదులూ, బెస్తలూ, బండవాళ్ళూ వున్నారో ? వారల సామాజిక స్థితి ఎంత హీనంగా వుంది ? వారి నందరినీ ఉద్ధరించటమే నా ఉద్దేశము. వారు తాకిన నీరు బ్రాహ్మలు ఉపయోగించి వారు కూడా మనుష్యులే నని రుజువు చేయాలి."

చివరి మాట వినేసరికి అక్కడ కూర్చున్న వారందరు ఉలిక్కిపడ్డారు. కొంతమంది భ్రష్ట హిందూ యువకులు వర్ణాశ్రమ ధర్మాలను ధ్వంసం చేయటానికై ఉపన్యాసాలిస్తూ తిరుగుతున్నారని ఈమధ్యనే ఏదో పత్రికలో చదివి వున్నారు. ఆ చదివినదానికీ ఈ చెప్పిన దానికీ బాగా అతికిపోయింది. కాని

అప్పుడు మాత్రం తమ ఉద్దేశాలు, అనాది ఎవరూ ఎవ్వరూ వెల్లడించలేదు.

దీని తర్వాత అనాది అనేక విషయాలు చెప్పాడు. సాయంకాలం కావటంవల్ల ఒక్కొక్కరుగా అందరూ వెళ్ళిపోయారు. ఇక మిగిలింది చందాకోసం వచ్చిన నాట్యమండలి యువకులు. వారందరూ—అనాదికి పూర్తిగా సహాయం చేస్తామని నమ్మ చెప్పి, అనాది చేత తమ మండలికి ఒక తొక్కుడు హార్మోనియం వాగ్దానం చేయించుకొని—వెళ్లిపోయారు.

అనాది మరుదినంనుంచీ సమాజసంస్కార ప్రయత్నాలు ఆరంభించాడు. ఉదయాన్నే బెస్తలగూడేనికి వెళ్ళి అందులో ముఖ్యులందరినీ పిలిచి వారికి తన ఉద్దేశాలు తెలియ జెప్పాడు. బి. ఏ. డిగ్రీ సంపాదించిన మహావిద్వాంసుని మాట లందరూ ఆమోదించారు. తర్వాత పుప్పరపాలెం, చివరకు మాదిగపల్లెలోనూ ప్రచారం పూర్తిచేసుకొని, అనాది నిమ్నజాతి హిందువులందరినీ కలిపి బ్రహ్మాండమైన సభ ఒకటి ఏర్పాటుచేశాడు.

స్కూల్లో ఎనిమిదోక్లాసు వరకూ చదివి, సరస్వతీదేవిదగ్గర సెలవు తీసుకొని ప్రస్తుతం ఇంట్లో కూర్చుని ఈగలు తోలుతూవున్న యువకులు, ఒకరిద్దరు బెస్తలగూడెంలోనూ పుప్పర పాలెంలోనూ వున్నారు. కుల వృత్తి చేయాలంటే వారికి కష్టమేకాకుండా సిగ్గు చేటుకూడా. అందువల్లనే సమాజాన్ని ఎలాగయినా

ఉన్నతికి తీసుకురావాలనే ఉత్సాహం వారిలో వెల్లి విరుస్తూంది. వారు నియమం తప్పకుండా వారివారి కులపత్రికలు చదువుతూ వుండేవారు. తమతమ జాతి వారు పంచాయితీ కూడినప్పుడు— సమయా సమయాలు గుర్తించకుండా—తమ జాతులను అగ్ర వర్ణాల వారు ఎంత నీచంగా చూస్తున్నదీ వెల్ల డిస్తూ వుండేవారు. కాని ఈ ఉపాయాలద్వారా వారు తమ జాతీయులను ఇంతవరకూ మేల్కొలుప లేకపోయారు. ఇక వీరందరూ అనాది ఉద్దేశము తెలుసుకొని అతనికి భక్తులయారు. సభకు యితర గ్రామాలనుంచి ప్రతినిధులను తీసుకువచ్చే భార మంతా వీరే వహించారు.

సభ కూడటానికి ఇంకా కొన్నాళ్ళు ఆలస్యం వుంది. ఈ మధ్యలో రెండవ కార్యముకూడా సాను కూలము చేసుకోవాలనే ఉద్దేశముతో అనాది నాట్య మండలి మిత్రులను పిలిపించాడు. వారు వచ్చిన మీాదట అందరూ దీర్ఘంగా చర్చించి వచ్చే ఆదివారము కీచకవధ ఆడవలెనని నిశ్చయించుకున్నారు. పౌరాణిక నాటకం కాబట్టి చాలామంది వితంతువులు నాటకం చూడటానికి వస్తారు. ఈ అదను వృథాపోనీయకుండా నాటకం ప్రారంభించక పూర్వమే విధవా వివాహాన్ని గురించి ఉపన్యాసం ఇవ్వాలని అనాది నిశ్చయించుకొన్నాడు.

కీచకవధ నాటకానికి రిహార్సలు ప్రారంభించారు.

ఈ నాటకానికి కావలసిన సామగ్రీ తెరలూ నాట్య మండలివారు ఇదివరకే తయారు చేసుకొని వుంచుకొన్నారు. కీచకుడు కూర్చుని, ద్రౌపతితో ప్రేమ సంభాషణ జరపటానికి తగిన సోఫామాత్రం యింకా సమకూడలేదు. అనాది ఇంట్లో చాలా సోఫాలూ తివాసీలూ వున్నాయి. వాస్తవానికి అవి చూచినవద్ద నుంచే నాట్యమండలివారికి ఈ నాటకం ఆడాలనే కోరిక కలిగింది.

చాలారోజులు పరిశ్రమచేసి అనాది జనన మరణాల రిపోర్టుల సారంతీశాడు. కుమార్తెలుగానీ విధవలుగానీ దొరకనందువల్ల ఎంతమంది యువకులు అవివాహితులై యున్నదీ వార్తాపత్రికలనుంచి ఎత్తి వ్రాసుకున్నాడు. 'నిరామిష భోజనంవల్ల బుద్ధికీ శరీరానికీ ఎంత ముప్పు వాటిల్లుతున్నది' అనే విషయం మీద విదేశ డాక్టర్ల అభిప్రాయాలూ, సమాజ తత్వజ్ఞుల ఉద్దేశాలూ సంగ్రహించాడు. తర్వాత యీ అన్నితథ్యాల సహాయంతో పెద్ద ఉపన్యాసం ఒకటి తయారుచేశాడు.

*   *   *

నాటకం ప్రోగ్రాము ప్రకారము సాయంత్రమే ప్రారంభం కావలసింది. ఊళ్లో సంత ప్రొద్దు కుంకే వరకూ లేవనందువల్ల ప్రేక్షకులు రావటంలో ఆలస్యమైంది. రాత్రి పదకొండు ఘంటలకుగాని స్త్రీలకు

ప్రత్యేకించిన స్థలము నిండలేదు. పురుషులుమాత్రం అంతకుముందే వచ్చేశారు. సైడ్ కర్టెనులకు వెనక రాగంతో కలియటానికోసం కాబోలు ఫిడేలు 'టింగ్ టింగ్' అని గొంతు సవరించుకొంటూ వున్నది. ఇంతలో 'ఫటఫట' చప్పట్లధ్వని విని ప్రేక్షకులు చకితులై చూశారు—అనాది స్టేజీమీదకు వచ్చి నిలబడ్డాడు.

ఉపన్యాసం చదివేటప్పుడు శ్రోతలలో మెల్లగా జరిగే సమాలోచన అనాది బొత్తుగా వినిపించుకోలేదు. కాని, మధ్యమధ్యనా ఒకరిద్దరు పోకిరిపిల్లలు 'ఆర్డర్, ఆర్డర్' అని వేసిన కేకలు మాత్రం అనాది చెవివరకూ చేరినవి. అరవై నిముషాల గంభీరోపన్యాసము పూర్తిచేసి, అనాది కొంచెం తెప్పరిల్లుకునేవరకు గ్రీనురూంలో గోల జరుగుతూ వుంటం విన్నాడు. నాట్యమండలి యువకులతో ఎవరో అంటున్నారు— "ఇక్కడ పోగయిన వెధవలంతా పోకిరీలూ బద్మాషులూ! ఘరానాస్త్రీలను పిలిపించి ఈవిధంగా అవమానం చేయడమా?"

యువకులుకూడా దీనికి ప్రత్యుత్తరము అశిష్టమైన భాషలోనే యిచ్చారు. క్రమంగా ఇంకొక రిద్దరు శ్రోతలు సీట్లను వదిలిపెట్టి ఇందులోవచ్చి కలిశారు. ఇరువైపులనుండీ వాడుకలో లేని భాషలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినై. ఈ సమయంలోనే ఉపన్యాస కాగితాలు చంకనుపెట్టుకొని అనాది హాజర

యాడు. ఇతరిని చూడగానే నాలుగువైపులనుంచీ వచ్చిన వాక్యబాణాల ధోరణికి—సహజంగా ఏ వ్యక్తి అయినా ధైర్యము కోల్పోవలసిందే! అనాది ఏమాత్రమూ విచలితుడు కాలేదు. కాని అతనికి విస్మయంమాత్రం కలిగింది. అతని సారవంతమైన ఉపన్యాసానికి ఫలితం ఇలా పరిణమిస్తుందని అతను కలలోకూడా ఊహించలేదు! క్రమంగా ఏకపక్షపు తిట్లు సమాప్తమైనవి. పాపం, అనాదికి ఇందులో ఒక మాటకు కూడా జవాబివ్వటానికి శబ్దం దొరకలేదు.

ఈ సమయంలోనే బాగ్గురంగు పిల్లవాడొకడు వచ్చి అనాదిని చేయిపట్టుకొని లాగుతూ అన్నాడు—"మిమ్మల్ని పిలుస్తున్నారు."

ఎవరు పిలుస్తున్నదీ తెలుసుకోకుండానే అనాది బయటకు వచ్చాడు. నాట్యశాలకు వెనకాల విశాలమైన చింతచెట్టు ఒకటి వున్నది. దాని క్రీనీడను నిలబడి అనాదికోసం ఎదురు చూస్తున్న స్త్రీ మూర్తి, అనాదిరాగానే సాష్టాంగ ప్రణామముచేసి మొరపెట్టుకొన్నది "దండాలు బాబూ! మమ్మల్ని ఉద్ధరించాలి!"

ఏమి ఉద్ధరించాలో తెలుసుకోకుండానే అనాది అన్నాడు—"నేను చేయగలిగేటట్లయితే తప్పకుండా చేస్తాను."

స్త్రీ అన్నది—" ఈ పని తమవల్ల తప్పకుండా అవుతుంది బాబూ! మా పుట్టుకుంకను ఒకింటిదాన్ని చేయాలి. ఎనిమిదోయేట ముండామోసి ఇప్పుడు

పందొమ్మిదోయేట్లో పాదం పెట్టింది. నే నిక దాన్ని పోషించలేకుండా వున్నాను. ఎవరయినా ఆధారం—"

అనాది అంతా అర్థం చేసుకున్నాడు. అతని ఉపన్యాసం బొత్తుగా వృథా కాకపోవటం చూసి అతనికి సంతోషంకూడా కలిగింది. అన్నాడు— "ఆ పని తప్పకుండా చేయవచ్చు. రేపు తీరికగా వున్నప్పుడు మా ఇంటికి రా—అంతా సరిచేసి వేస్తాను. కాని ఈ వ్యవహారం ఈ వూళ్లో జరుగుతుందా అని నాకు సందేహంగా వుంది. మీ ఎరిగిన మంచి పిల్లవాడెవడన్నా ఉన్నాడా—విధవా వివాహం చేసుకోవటానికి ఇష్టపడేవాడు?"

స్త్రీ అన్నది—"ఇక్కడ ఎవరు చేసుకుంటారు బాబూ? యిదవా వివాహం సాయిబులూ కిరస్తానీలే చేసుకుంటారని భట్టాచారులవారు చెల విత్తున్నారు. హిందువులు చేసుకుంటే పాపమంటగా!"

అనాది వ్యంగ్యంగా నవ్వి అన్నాడు—"నీవు పో, నేను చూస్తానులే!"

స్త్రీ నమస్కారంచేసి వెళ్లిపోయింది. అనాది ఇంటికి తిరిగి వచ్చాడు.

సమాజరక్షకుల కోపమంతా నటకులమీద విరుచుకు పడింది. ఉత్తర వేసే పిల్లవాణ్ణి బక్షీ చెవులు మెలిపెట్టి తీసుకు వెళ్లాడు. అభిమన్యుడు వేసే యువకుడు మేనమామ ఉగ్రనేత్రాలు చూచి ఎప్పుడో తోక ముడిచాడు. ఇంకా యిట్లాంటి అనేక అచాంత

రాలవల్ల నాటకం రాత్రి రెండు ఘంటలకు ప్రారం భించబడి మూడు ఘంటలకు భంగమయింది.

మరుదినం సంధ్యాంధకారంలో అనాది చరణుని సంస్కార ప్రయత్నానికి ప్రథమ ఫలితం క్షేమం కరిని తీసుకొని నిన్నటిరాత్రి స్త్రీ హాజరయింది. సం భాషణలో అనాదివాళ్ళ స్థితి అంతా అవగాహన చేసుకున్నాడు—— ఈ అమ్మాయి చిన్నతనంలోనే విధవ అయి ఇప్పటివరకూ ఎలాగో కాలంగడుపుతూ వచ్చింది. ఇక ఆబిడను సంసారిని చెయ్యాలని తల్లి కోర్కె. అనాది అంతా విని అన్నాడు——"నేను తిరిగి వెళ్లేటప్పుడు నిన్నూ మీ అమ్మనూ నా వెంట తీసుకుపోతాను. అందాకా మీరు మెదలకుండా వుండండి. ఇంత ముదనష్టపు గ్రామం నే నెక్కడా చూడలేదు. కాస్త బయటికి పొక్కిందంటే నేను ఇక ఏమీ చేయలేను."

తల్లి కుమార్తెలు వెళ్ళిపోయారు.

ఈ మధ్యలో అనాది అనుచరులు సంస్కార సభకు శ్రోతలను సమకూర్చటం కోసం తిరుగుతు న్నారు. అనాది ఈ తథా సంహిత సాగరాన్ని మథించి శ్లోకాలు బయటికి తీయటంలో వ్యస్తుడై ఉన్నాడు. పందొమ్మిదో సంహిత కారునితో పరిచ యం పూర్తికాకపూర్వమే——హఠాత్తుగా, ఒక రో జు న ఉదయం కోర్టు అమీనా వచ్చి అనాదిచేతికి సమను యిచ్చాడు. సాక్ష్యం సమను, తనకు తెలియ

కుండానే తాను సాక్షి ఎలాగయిందీ అనాదికి అర్థం కాలేదు. సమను తీసికొని తిన్నగా ఘోషాలు మహాశయుని ఇంటికి వెళ్లాడు. ఘోషాలు మహాశయుడు సమను పైనుంచి క్రిందివరకు చూచి అన్నాడు—
"ఇందులో కష్టమేముంది? చెప్పేసేయి, అది నందూపోద్దారు హద్దులో లేదని."

"అదెట్లా?" అనాది అడిగాడు.

ఘోషాలుమహాశయుడు తెలియ చెప్పాడు—
"దీనూపోద్దారు వాళ్ళింటి దగ్గరగా వున్న పనసచెట్టున కాయ కోయబోతే బక్షీగారు అడ్డువచ్చారు. ఇదే ఈ వ్యాజ్యానికి కారణం. బక్షీగారు నిన్ను సాక్ష్యం వేసుకొన్నారు."

అనాది విరక్తుడై అన్నాడు—"నా కివన్నీ ఏమి తెలుసు! అనవసరంగా నన్ను హైరాను చేస్తున్నారు. నేను మీఅందరకీ మేలుచేయాలని వచ్చాను. ఇక్కడచూస్తే—"

ఘోషాలు అన్నాడు—"హైరాను ఎందుకు? తాలూకా ఇక్కడకు ఆరుక్రోసులుకంటే ఎక్కువ లేదు! ఆరంభంలోనే నీ మంచి మాటలు ఎవడు వింటాడు? రెండుమూడు వ్యవహారాల్లో సాక్ష్యం చెప్పి ఒకటిరెండు దావాలు వేస్తే—అప్పుడూ గ్రామస్థులు నిన్ను గ్రామస్థునిగా ఎంచేది! అప్పుడే వారు నీమాట వింటారు.

అనాది జవాబు యివ్వకుండానే తిరిగి వచ్చాడు.

నాట్యమండలి మిత్రులు సమనుచూచి అసలు రహస్యం బయట పెట్టారు. అనాదిని, సాక్ష్యం ఇచ్చే టప్పుడు చాలా అడ్డుప్రశ్నలువేసి, హైరాను చేయాలని——చండీ మంటపములో ఆలోచన జరుగుతూ వున్నదట. ఈ సభ్యులలోనే ఒకాయన స్వయంగా విని వచ్చాడట. ఇది వినంగానే అనాదికి వళ్లు మండిపోయింది. అన్నాడు——"ముందు బెస్తలనూ వడ్డెవ్వారిని ఒక కట్టడిచేసిగాని, పీరవిచెప్పను."

మహా ఉత్సాహంతో అనాది తాను సంకల్పించిన పనిలో ప్రవేశించాడు. అగ్రవర్ణులు తప్ప మిగతా వారందరూ ఇతని నాయకత్వంక్రింద పనిచేయటానికి సిద్ధమయారు. సభ రేపేకూడుతుంది. సభాస్థలముకూడా యించుమించు అంతా బాగుచేశారు. చాలా గ్రామాలనుంచి, నావమీదా, కాలినడకనూ, చద్దిమూటలు కట్టుకొని ప్రజలు రాసాగారు. అనుచరుల కార్యకౌశలం చూచి అనాదికి ఆశ్చర్యం కలిగింది. ఇంతమంది ప్రజలు వస్తారని అనాది ఎప్పుడూ ఊహించలేదు. అనుచరులలో ముఖ్యుడైన వడ్డె యువకుని పిల్చి అనాది అడిగాడు——"నీవు మాకు చాలా ఉపయోగిస్తావు. నీవు ఇక్కడే ప్రచారంచేస్తూవుండు. నేను కలకత్తానుంచి ప్రతి మాసమూ ఖర్చులు పంపుతూ వుంటాను."

యువకుడు నవ్వి అన్నాడు——"వీరందరినీ ఇక్కడకు ఎలా లాక్కొచ్చానో ఆ బ్రహ్మదేవునికే తెలి

యాలి! సభసంగతి చెప్పితే, రావటానికి ఎవ్వరూ ఇష్టపడలేదు. ఇందువల్ల లాభమేమిటని ప్రతివాడూ అడిగేవాడు. తర్వాత నేనిక అసలు సంగతి చెప్పకుండా, కలకత్తానుంచి గొప్ప పండితుడు వచ్చాడు; పురాణం చేస్తాడు; అని చెప్పితే అందరూ బయలుదేరారు! ఇక మీచేతనైంది మీరు చేసుకోండి.''

సామాజిక ఉన్నతికోసం ఎవ్వరూ రాలేదు. పురాణం వింటానికి అందరూ వచ్చారు; అని తెలిసేవరకు అనాదికి ఆశ్చర్యం కలిగింది. సామాజికఉన్నతి ఎంత అవసరమో ఈ మూర్ఖులకూ అజ్ఞానులకూ అసహాయులకూ ఒక పర్యాయం బాగా నచ్చచెప్పాలని అనాది మనస్సులో భద్రపరచుకొన్నాడు.

మరుదినం నిమ్నజాతుల బ్రహ్మాండమైన సభకూడింది. గ్రామంలోవుండే అగ్రవర్ణస్థు లందరూ సభ చూట్టానికి తమాషాగా వచ్చారు. అనాది సభదగ్గర అంతా చక్క పెట్టుకొని దుస్తులు మార్చటానికి ఇంటికి వెళ్ళాడు. ఈ సమయాన గ్రామంలోవుండే మహా పండితుడు మాధవ భట్టాచార్యులవారు సభకు దయ చేశారు. వారిని చూడగానే బెస్తలకులపెద్ద సితాయాచాంద్ గాభరాపడుతూ లేచి వినయంగా నమస్కారం చేశాడు. పండిత మహాశయుడు వెటకారంగా నవ్వుతూ అన్నాడు—"ఏమోయి పెత్తనగాడా ? బ్రాహ్మడివి కాబోతున్నట్లుగా వుందే ?"

సితాయాచాంద్ నాలుక కొరుక్కొని , అన్నా

డు—"అదేమిటి స్వామీ, మీరుకూడా ఇలా పరాసిక మాడతారు!"

పండితుడు అన్నాడు—"అయితే బ్రహ్మ సమాజికులలో ఎందుకు కలిశా?"

బ్రహ్మ సమాజంపేరు వినేసరికే నితాయీచాంద్ ముఖం వాడిపోయింది. ప్రార్థించాడు— "చిత్తగించండి బాబూ! నాకే మీ తెలియదు. ఇదంతా మా కుర్రవెధవలు చేసినపని."

తర్వాత చేసిన అపరాధానికి క్షమాభిక్ష యాచించి నితాయీచాంద్ మళ్ళీ వెళ్ళి కూర్చున్నాడు. అరఘంట గడిచాక అనాది వచ్చాడు. అతని తల మీద కావిరంగు సిల్కు తలపాగా, వొంటిమీద కావిరంగు సిల్కు అంగరఖా వుంది. అతని వక్షస్థలాన వున్న యెర్రరంగు పుష్పము మీద తెల్లని దారంతో 'యతో ధర్మ స్తతో జయః' అని కుట్టి వుంది. వీణ్ని చూడగానే ఇతని అనుచరులు బిగ్గరగా జయధ్వని చేశారు—"వందేమాతరం."

శ్రోతలకు ఈశబ్దం ఉచ్చరించే అభ్యాసంలేదు. అందుచేత అందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. అనుచరులలో ముఖ్యయువకుడు ఏదిచేతకూడా అనిపించాలనే ఉద్దేశంతో అన్నాడు— "అందరూ అనండి భాయీ"

ఈమాట పూర్తిఅయిందో లేదో జనులందరూ ఏక కంఠంతో చీత్కారం చేశారు—"శ్రీమద్ రమా

రమణ గోవిందోహరి, శ్రీఆంజనేయ వరద గోవిందో హరి!''

తర్వాత అనాది వేదికపెక్కి, మూడుదస్తాల కాగితాలు బయటకుతీసి శ్రోతలకు బాగా నచ్చచెప్ప సాగాడు. ఉత్తేజితుడు కావటంవల్ల ఏమేమో చెప్పేశాడు: నిమ్నజాతులను ఉన్నతికి తీసుకురావటం ముఖ్యఅవసరం—బ్రాహ్మల మూలానే మనజాతి ఇంత అధోగతిపాలయింది—శాస్త్రకారులు చాల అన్యాయం చేశారు—ఇత్యాదులు—

పురాణం వింటానికి వచ్చినవారు చకితులయ్యారు. ఒకరిద్దరు లేచికూడా పోయారు. మిగతా వారంతా హస్కు వేసుకున్నారు.

రెండుఘంటల దీర్ఘోపన్యాసం పూర్తిచేసి అనాది కుర్చీలో కూర్చుని అన్నాడు—"నేను చెప్పాలిసిందేమో చెప్పేశాను. ఇక ఉన్నతి పొందటం మీచేతిలో వుంది. మనం ఉన్నతి పొందిన మీదట చిన్నా పెద్దా భేదాలు వాటంతటవే పోతవి. ముందు అన్నపానీయాలలో అస్పృశ్యత తీసివేయాలి. ఇది తొలగించటమే ముఖ్యం."

సభమధ్యలో నుంచి ఒకడు అన్నాడు—"ముందు బ్రాహ్మలూ, బాబులూ ఆ పని చేస్తే మేము కూడా చేస్తాము."

అనాది లేచి కుర్చీ మీద నిలబడి అన్నాడు—"సోదరులారా ! వినండి. నేను బ్రాహ్మణ్ణి, నేను

చేసేది మీరు కూడా చేస్తారా?"

అనాది అనుచరులు ఏకగ్రీవంగా అన్నారు—"ఆఁ."

ఏర్పాట్లు అన్నీ ఇదివరకే జరిగివున్నవి. అనాది అన్నాడు—"నీరు తీసుకురా లోచన్!"

లోచనుడనే పేరు గల వడ్డె పిల్లవాడు నీళ్ళగ్లాసు తీసుకువచ్చి అనాదికి యిచ్చాడు. అనాది ఒక్క గుక్కను నీరంతా త్రాగి అన్నాడు—"నాకు నీ రిచ్చిన అబ్బాయి జాతికి వడ్డెరి. నేను దోవ చూపించాను. ఇక మీ రందరూ నన్ను అనుసరించండి."

ఒక్క క్షణంలో సభ అంతా గందరగోళం అయి పోయింది. వెనుకనుంచి భట్టాచార్యులవారు కేక వేశారు—"మ్లేచ్ఛుడు—కిరస్తానీ!"

సభలో చాలా మంది ఏకకంఠంతో కేక వేశారు—"మోసపుచ్చి జాతి పోగొట్టాలని చూస్తున్నాడు. కిరస్తానీ—బెహ్మజ్ఞానీ!"

అనాది వాళ్ళకు నచ్చచెప్పాలని చాలా ప్రయత్నించాడు. కాని అంతా వ్యర్థమైంది. ఇక విధిలేక సభ వదలి బయటకు వచ్చాడు. అతని బుర్రలో నిప్పుకణాలు భగభగ మండుతున్నాయి. సంకల్పం భంగం కావటంవల్ల హతాశుడై ఇంటికి వచ్చాడు. తరువాత సభలో ఏమి జరిగిందీ తెలుసుకోవాలనే కోరిక కూడా అతనికి కలుగలేదు.

సాయంకాలం లోచనుడు నెత్తుటితో ముద్దఅయి కళ్ళవెంట నీరుకారుస్తూ అనాది ఎదుటకు వచ్చి నిల

బడ్డాడు. అనాదికి నీరు ఇచ్చిన నేరానికి వాడు చెప్పు లతో పావుకోళ్ళతో బెత్తాలతో అనుభవించిన శిక్షకు గుర్తులు చూపిస్తూ ఏడువ సాగాడు. అనాది వాడికి అయిదు రూపాయలు యిచ్చి పంపివేసి—పెట్టే బేడా సర్దుకో నారంభించాడు. ఇంత పరిశ్రమా, ఇంత ప్రియత్నమూ, ఇన్ని ఉదార సంకల్పాలూ వడ్డరిలో చను ఒక లోటా నీటిలో కలిపి—మరుదినం అనాది గ్రామం వదిలిపెట్టాడు.

అనాది ఎక్కిన నావ గ్రామం తూర్పు ప్రక్కకు రాగానే, అకస్మాత్తుగా ఎవరో కేకలు వేయటం విని—నావపైకి వచ్చి అనాది చూచాడు. చేతితో మూటలు పట్టుకొని క్షేమంకరీ, క్షేమంకరి తల్లీ నిల బడి వున్నారు.

క్షేమంకరి తల్లి అంది—"మమ్మల్ను ముంచి మీా రొక్కరే ఎక్కడికి వెళ్ళుతున్నారు బాబూ?"

అనాది అన్నాడు—"ఈతఫా వచ్చినప్పుడు తీసుకు వెళ్తాను."

"మీా మాటలు నమ్మి మేము మా కున్నది కాస్తా అయినకాడికి తెగనమ్మి..."

తల్లిమాటకు అడ్డు వచ్చి క్షేమంకరి అన్నది— "అమ్మా! నీకు తెలియదచే, భావిలో దించి తాడు తెంపుకోం అంటే యిదేకాదూ! ఇంత ప్రపంచం చూశాను. ఇంకా బుద్ధి రాకపోతే ఎలా?"

ఈ కుత్సిత పరిహాసం విని అనాది స్తబ్ధుడయాడు

వెంటనే నావలోకి పోయి నావికునితో అన్నాడు—
"నావ పోనీండి!"

కఠిన స్వరంతో ఒడ్డునుంచి వచ్చే మాటలను అతను చెవి దూరనీయలేదు. నావ కొంచెం దూరం పోయాక అనాది బయటకు వచ్చి నావికుణ్ణి అడిగాడు. "ఈ అమ్మాయి ఎవరో తెలుసునా?"

నావికుడు [illegible] చేస్తూ అన్నాడు— 'తమరు [illegible] బాబుగారూ! [illegible] [illegible] అమ్మాయి.'

అనాది చకితుడై అడిగాడు—"ఎవరు?"

"దాని అమ్మ భట్టాచార్యులవారి దగ్గరే పని చేస్తూ వుండేది. వద్దైది."

అనాది మాట్లాడకుండా అలానే కూలబడ్డాడు.

అనాది యిప్పుడు మాస్టరీ చేస్తున్నాడు కాని సమాజ సంస్కారం చేయాలనే పిచ్చి అతనికి యింకా పోలేదు. అందువల్లనే అతను ప్రతి ఆదివారమూ కలకత్తాలో ఏదో ఒక పార్కులో ఉపన్యసిస్తూ కనపడతాడు!

[illegible] చేసుకోవడంవల్ల వాళ్ళ [illegible] సంస్కార సమితే అంతరించి పోయింది.

ఆఖరు పేజీ

సరిగ్గా జ్ఞాపకం రావటంలేదు కాని, ఆ రోజున ఉదయం లేవగానే మా ప్రక్కఇంటి నౌకరు గోపీవల్లభుని ముఖం చూచినట్టుగా గుర్తు. గోపీవల్లభుడు ప్రేమజీవి అని నాకు తెలుసు. వాడు ప్రతి రోజూ రాత్రి పన్నెండుఘంటలకు తన ఆఖరు డ్యూటీ— అంటే ప్రభువు పాదాలు వత్తి నిద్రపుచ్చే పని తీర్చుకొని—మాగల్లీకి చివరనున్న పాడుబడ్డ ఇంటి అరుగుమీద కూర్చుని భైరవిలో ఎత్తుకుంటాడు—

'ప్రణయమున మతిచెడిన బైరాగినైతి—'

బహుశః ఈకారణంవల్లనే కావచ్చు—లేక దీనికి తత్సమమైన ఇంకోకారణమైనా వుండాలి—ఏదీ లేకపోతే ఆరోజున నేను నాల్గు ఝాములూ ప్రేమ సంబంధమైన విషయాల్లో చిక్కుపడవలసివచ్చేదికాదు.

మొదటి ఝామున మా మిత్రుడు యామినీ కాంతుని దగ్గరనుంచి వుత్తరం వచ్చింది — అతని భార్యను రెండు మూడు రోజులలోపలే తీసుకు రావాలట. ఎందుకంటే— పుష్యమాసం మంచిది కాదు, మాఖంవరకూ ఆగలేదు. అంతవరకూ హోటలు తిండితింటే శరీరంకూడా చెడుతుంది. ఇంతే కాక— పోసీండి ఆసంగతి అనవసరం — అసలు సంగతి పైసాకావాలి.

యామినీకాంతుని భార్యను తీసుకురావటానికి

ఖర్చులు కనీసం యాభైరూపాయలన్నా తంతిద్వారా పంపాలి. చాలా జరూరుపని కాబట్టి నేనే స్వయంగా పోస్టాఫీసుకు బయలుదేరాను. మూలతిరగంగానే రిక్షా వానితో ఢీకొని—వాక్యవ్యయం లేకుండా నేలమీద బోర్లగా పడ్డాను. కాలిచర్మమూ, బూటుతాటూ, కొద్దిగా తెగిపోయింది.

రెండోఝామున టెలిఫోనుద్వారా 'దీపశిఖ' సంపాదకుడు నాకి పత్రికకు ఒక ప్రేమకవిత్వం పంపమని ఆదేశించాడు. దక్షిణపువైపు కిటికీ తెరచి, కొన్ని పుష్పించిన పూలతొట్లు వరండాలో అలంకరించు కొని, కలం కొరుకుతూ అటువైపు చూస్తున్నాను. మనస్సులో ఏమాత్రమూ రససంచారము కలగ లేదు. చాలాసేపు వ్యర్థప్రయత్నంచేసి ఆఖరుకు కోపం వచ్చి వ్రాశాను—

"చిన్ననాటినుండి ప్రేమతో నెవనికి
ఎలుకపిల్లి స్నేహ మరసిచూడ,
అట్టివానినుండి ప్రణయకవిత్వంబు
గోరువారుమూఢ—"

గీతం పూర్తిచేయటానికి మంచి శబ్దంకోసం ఆలో చిస్తూవుండగా, వాకిట్లో టకటక బూట్ల చప్పుడూ తర్వాత పిలుపూ వినబడింది. వరండాలోకి వెళ్లి చూచాను — మా పేటలోవున్న 'యంగ్‌మెన్సు క్లాజికో రొమేంటిక్ డిబేటింగ్ క్లబ్' జంట శక్రిట రీలు, కన్నాయీ శశధరుడూ! కూర్చోమంటే వాళ్ళు

ఉపన్యాసం వినవలసి వస్తుందనే భయంతో వరండాలో నుంచే ప్రశ్నించాను—"ఇంత హఠాత్తుగా?"

కన్నాయిఅన్నాడు— "క్లిష్టసమస్య. మీమాంస కోసం వచ్చాను."

వారానికి రెండు మూడుసార్లు వీరికి క్లిష్టసమస్యలు రావటం, దానికి ఫలితంగా నేను ప్రతివారమూ హాం లైబ్రరీ పుస్తకాలు తిరగవేయటం జరుగుతూ వుంటుంది. అందువల్ల సమస్యసంగతి వినగానే నేను కొంచెం ఉద్విగ్నుడనై, భయపడుతూ ప్రశ్నించాను- "ఏరకం సమస్య, రాజనైతికమా?"

కన్నాయి అన్నాడు—"ఉహుం, ప్రేమనైతికం!"

నాప్రాణాలు కుదుటబడ్డాయి. ప్రేమసంబంధంలో నేను విశేషజ్ఞుడనుకాను— దీనికి సంబంధించిన గ్రంథాలుకూడా నాదగ్గరలేవు. అందుకని సాహసించి అన్నాను—"భేష్! సమస్య ఏమిటో కానీయండి."

"ప్రేమఉన్నదా లేదా? ఉంటే దానికి పాత్రాపాత్రిలు ఉన్నవా లేవా? ప్రేమకు గడువెంతకాలం? అంటే—"కన్నాయి చెప్పుకుపోతున్నాడు.

ప్రశ్న ఇలా రబ్బరుమాదిరిగా సాగిపోతుందని గ్రహించి మధ్యనే అడ్డుతూ అన్నాను—"ఇందులో సమస్య ఎక్కడ? తిన్నగా భవకాంతదాదా దగ్గరకు వెళ్లి అడగండి."

కన్నాయి— "చూడండి, రేపే మా డిబేట్—"

"నిజమే; ప్రేమసంబంధంలో భవకాంతదా మాదిరి

అథారిటీ ఈపేటలో ఎవ్వరూ లేరే! [illegible] కన్నాయి—"ఆసంగతి తెలుసు. [illegible] సమాధానమే చెప్పరుగా!"

"సమాధానం చెప్పించటంకూడా నేర్చుకోవాలి. మీరికపోండి. సాయంత్రం అందరమూ కలసి [illegible]ంటికి వెళదాము. ప్రశ్నలుకూడా రాసుకురండి." అని [illegible] కన్నాయీ శశధరుడూ వెళ్ళిపోయారు.

* *

సాయంకాలము [illegible] భవకాంతదా [illegible] రష్మని ఆహ్వానం వచ్చింది.

ఇంట్లో ప్రవేశించాము. భవకాంతదా పడక కుర్చీలో వెల్లకిలాపడుకొని హుక్కా-గొట్టము నోట్లో పెట్టుకొని కునికిపాట్లు పడుతున్నాడు. కళ్లు తెరచి మా వంక చూచి అన్నాడు—"హఠాత్తుగా?"

"అవసరంకూడా హఠాత్తుగానే కలిగింది." నేను జవాబిచ్చాను. భవకాంతదా ఈజీచైరులో తిన్నగా కూర్చుని అన్నాడు—"అంత జరూరిపని కాకపోతే చెప్పండి—దాసీది నాలుగు కప్పులు టీ తీసుకొస్తుంది."

కన్నాయీ శశధరుడూ ఏకగ్రీవంగా అన్నారు—"అంతహఠాత్తుగా అవసరంలేదు. మేము కొన్ని ప్రశ్నలు రాసుకొచ్చాము, వాటికి జవాబులు చెప్పించుకొని వెళ్ళాలి."

భవకాంతదా తిరిగి ఈజీ చైరులో వెల్లకిలాపడు

కొని నావైపుచూస్తో అన్నాడు—"ఇది ప్రశ్నలకు జవాబిచ్చే సమయంకాదు—స్వప్నాలుచూచేది!"

"వేళగానివేళను వచ్చి మిమ్మల్ని ఇబ్బందిపెట్టుతున్నందుకు నాకూ చాలా కష్టంగానేవుంది. కాని ఏమి చేయను? రేపే యీ పిల్లలసభ—అందులో ప్రేమకు సంబంధించిన చాలా గూఢ విషయాల మీద చర్చజరుగుతుంది. అనేక విషయాల్లో మీ అభిప్రాయం తెలుసుకోవడం అవుసరం. కారణం—" అని నేను నచ్చుకొట్టాను.

భవకాంతదా అందుకున్నాడు— "కారణం, ప్రేమ సంబంధంలో నేనొక స్పెషలిస్టుననే నమ్మకం మీకు వున్నది. మీకేకాదు అనుకూల తాతయ్యకు కూడా యిదే నమ్మకం! ఆరోజున అవ్వతో పోట్లాడి—పోనీండి, ఆగోలఎందుకు—ముందుప్రశ్న లేమిటో చెప్పండి, విందాము."

శశధరుడు కాగితంతీసి చేతికిచ్చాడు. భవకాంతదా చదివి అన్నాడు— "ప్రశ్నలు ఏమాత్రమూ క్లిష్టమైనవికావు! కాని నేనొకమాట అడుగుతాను అబ్బాయిూ! మీబోటి పసికాయలు ఇటువంటి గూఢ విషయాలు తీసుకొని బుర్రలు చెడగొట్టుకోవడం ఎందుకు?"

శశధరుడు అన్నాడు—"ఏదో ఒక సబ్జక్టువుండాలిగా? ఏదీ లేకపోతే డిబేటింగ్ క్లబ్బే ఎగిరిపోతుంది! పాలిటిక్సు చర్చిద్దామా—ఆర్డినెన్సు! లాఁ, కుస్తీ,

కత్తి, సాములనుగురించి వాదిద్దామా—సి. ఐ. డి! అస్పృశ్యతను గురించి గానీ, శాస్త్రిలను గురించి గానీ తర్కిద్దామా సంస్కృతం తెలిసి వుండాలి! అందుక నే—"

ముఖంమీద కాగితం పెట్టుకొని భవకాంతదా అర్ధశయనావస్థలో వున్నాడు. శశధరుని మాటలు విని తిన్నగా లేచికూర్చుని గద్దిస్తూ అన్నాడు—"ఇక ఏమీ చర్చించటానికి వీలులేకపోతే ప్రేమను తీసుకొని లాగులాడతారా? ప్రేమ మీరనుకొన్నంత చౌకరకం వస్తువుగాదు! ఇదొగొప్ప సార్వజనిక విషయము—"

శశధరుడు అడ్డుతూ అన్నాడు:— "కొంచెం ఆగండి, మేము నోటు చేసుకుంటున్నాము. కన్నాయీ—"

కన్నాయి నోటుబుక్ తీశాడు. నేను అడిగాను— "భవకాంతదాగారి అభిప్రాయం—"

భవకాంతదా చెప్పసాగాడు— "ప్రేమఉన్నది. కాని అదొకనిషా! గంజాయీ, నల్లమందూ, మద్దత్తులవలే యిది కాస్తె తేలిక రకపు మత్తుద్రవ్యము. పై వస్తువుల మాదిరిగా ప్రేమనుకూడా సేవించినట్లయితే మత్తు కలుగుతుంది. గాడిద గుర్రం లాగానూ, పెంకుటికొంప తాజ్‌మహల్ మాదిరిగానూ, మురుగు కాలువ భాగీరథివలెనూ కనిపిస్తుంది."

ఇంతవరకూ చెప్పి భవకాంతదా మళ్ళీ వాలుడు

కుర్చీలో [illegible] పండుకున్నాడు. ఇక పేరు చెప్పే ధోరణిలో తేపసి గ్రహించాను. శశిభూషుడు హఠాత్తుగా [illegible]. భువనకాంతరావుగారి మాటలే [illegible] నుంచి ఏమీ మాటా మనము లాగ [illegible] తెలుసు. అందువల్లనే శశిభూషుని [illegible] అన్నాను—"భువనకాంతరావు చెప్ప[illegible] [illegible] నిస్సంకోచంగా [illegible] సన్నిహితమే కలగటం [illegible]"

"నిజంగా?"— అంటూ భువనకాంతరావు మర్యాల కుర్చీలో నిన్నగా లేచి కూర్చున్నాడు— "అలా [illegible] యితే మీకు ప్రేమతో పరిచయమే కలగలేదు. ఆ పదార్థము [illegible] ఎంత భయంకరంగా [illegible] దాని అనివార్య ఫలితం— మత్తు— ఎంతవరకు ప్రాణాంతకమైందో, తెలిసి వున్నట్టయితే [illegible] అవిశ్వాసం [illegible]!—అంటే [illegible]?" అన్నాడు.

[illegible] నేను [illegible]. [illegible] శశిభూషుడు [illegible] —"[illegible]."

"[illegible]—" [illegible]! [illegible] మంచి [illegible] భాగ్యం అనుకోండి"— తర్వాత నావైపు చూచి అన్నాడు—"[illegible] బల్లుచూచావు [illegible] పీట్స్ [illegible] వున్న మేజా. ఈ గల్లీకి చివరవున్న దే—"

అందరమూ ఎరుగుదుము అన్నట్లుగా తలలు

ఊహాము. భవకాంతదా మరల సాగించాడు—"సరే! వినండి. ఇరవై సంవత్సరాల క్రిందట సంగతి. మా అమ్మా నాయనా, ఈసంసారిక ఝంఝాటాలకు రాజీనామా యిచ్చి కాశీవాసం చేస్తున్నారు. నేను ఒంటరిగా నౌకరునూ వంటబ్రాహ్మణ్ణీ పెట్టుకొని కలకత్తాలో సంసారం సాగించాను. మీ మొదటి వదినె అప్పుడు 'వస్తాను, వస్తాను' అంటోవుంది. పరీక్ష తప్పుతాననే భయంతో శాస్త్రరీత్యా క్రతువు జరిపి తీసుకురాలేదు. వైశాఖమాసం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాను.—సరిగ్గా ఎదురు చూస్తున్నా నంటానికికూడా వీలులేదు—అప్పుడు పెళ్ళి చేసుకోవాలనే కోరికకూడా అంతగాలేదు నాకు! మూడో అంతస్తులో కూర్చుని అభిజ్ఞాన శాకుంతలమూ, మేక్‌బెత్తూ, పేరడైజ్‌లాస్టుల తోనే కాలం గడుపుతున్నాను. ఈరకం జీవితానికే నేను అలవాటైపోయాను. ఇంకో క్రొత్తప్రాణివచ్చి నామీద కొంచెం జాగ్రత్త తీసుకుంటుందని ఊహిస్తేనే—సహించలేకుండా వుండేవాడిని.

ఒకరోజున నౌకరువచ్చి నన్ను క్రిందకు రమ్మని పిలిచాడు. ఎవరో ఇల్లు అద్దెకు కావాలని వచ్చారట. [illegible] చేస్తుంది. క్రిందకెళ్ళి [illegible] లో వున్న చైరులో ఒక స్త్రీ కూర్చుని [illegible] ఆమెకే ఇల్లు కావాలట.

"పరివారంతో [illegible] వుంటారా?" నేను ప్రశ్నించాను.

ఆ పెద్దమనిషి చాలా వినయంగా జవాబిచ్చాడు—"పరివారం ఎక్కువలేదు. నేనూ, నా చెల్లెలూ, నా—"

నేను మధ్యలోనే అడిగాను—"ఎన్నాళ్లుంటారు?"

పెద్దమనిషి అన్నాడు—"ఇందులోనే వుండిపోవాలని మా ఉద్దేశము."

"అద్రి ముష్కి!" నేనన్నాను

పెద్దమనిషి జేబులో నుంచి పది రూపాయల కాగితాలు మూడు తీసి మేజాబల్ల మీద పెట్టి అన్నాడు—"మణిమోహన్ చౌధరి పేరుతో జమ కట్టుకొంకి ఎల్లుండి వస్తాము"

అద్దెవాళ్ళు ఏడో నంబరు ఇంటికి ఎల్లుండి వచ్చారో ఏడు రోజులున్నాక వచ్చారో నేను గమనించ లేదు. ఒక రోజున నేను మిద్దె మీద పచారు చేస్తూ వుండగా హఠాత్తుగా గానం వినపడింది ఏడో నంబరు మిద్దె వైపుకు చూచాను—మూడడుగుల ఎత్తు పిట్టగోడ—నాకేమీ కనిపించలేదు. కాని నేను ఆ పాడేది స్త్రీ అనీ, చాలా అందంగా వుండవచ్చుననీ ఊహించాను

నాకు సంశయము కలిగి అడిగాను—"మీరిలా ఆధారం లేకుండా ఊహించటానికి కారణం ఏమిటి భవకాంతదా?"

భవకాంతదా ఉత్తేజితుడై అన్నాడు—"మృత్యు

వుకు కూడా కారణం ఏమీ వుండదు! మీకెం దుకు వినండి.—అంత చక్కని స్వరము నా జీవిత ములో ఎప్పుడూ వినలేను. నేను అనలానే స్తంభించి పోయాను. కాసేపటికి గానము ఆగిపోయింది. నేను మాత్రం అక్కడ నుంచి కదలలేక పోయాను. నోరు తెరచుకొని అలాగే ఏడో నంబరు మిద్దెవైపుకు చూస్తున్నాను. అయిదారు నిముషాలు గడిచాక ఒక మాదూ, పిమ్మట నొక్కుల నొక్కుల వెంట్రుకలూ, తర్వాత తలతో సహా ముఖమూ కనపడింది.—స్వరం మాదిరిగా రూపం కూడా అద్భుతమైనది. దాన్ని నేను వర్ణించను! ఆ రూపసి మునివేళ్ళ మీద భారం మోపి పిట్టగోడ మీదకు వంగి మా మిద్దె వంక చూచింది—మా మిద్దెల మధ్య ఎక్కువ దూరం కూడా లేదు, చాకలి మాధాయి వెంకటి కొంప మాత్రం వుంది.—ఇద్దరి దృష్టులూ కలిసినవి.

నేను లజ్జచే ముఖము త్రిప్పుకొని క్రీగంటితో ఒక సారి చూచాను. అవతల మిద్దెమీద లజ్జ నామమాత్రానికి కూడా లేదు. నేను అడిగాను—"క్రొత్తగా వచ్చారా?—పేరేమిటి?"

అతి మధురస్వరంతో జవాబు వచ్చింది—"నళిని."

నాకు ఇక ఎక్కువ వివరాలు అడగటానికి ధైర్యం లేకపోయింది. రెండుమూడు మాటలు అయినట్టూ పోయినట్టూ మాట్లాడి గదిలోకివచ్చి మాక్‌బెత్ తెరిచాను. ఒక్క పేజీకూడా చదవటానికి మనస్సు

పోలేను. గొగ్గులగొగ్గుల వెంద్రుకలూ, నోరు పూరిం చేముఖమూ కళ్ళముందు నృత్యముచేయ సాగాయి.

ఈసమయంలో కన్నాయి కిసుక్కున నవ్వి శశ ధరుని గిల్లాడు. నేనిది కనిపెట్టి కన్నాయివంక కోపం తో చూచాను. వాడు మరల గంభీరంగా కూర్చు న్నాడు. ఈమధ్యలో భవకాంతదా సిగిరెట్టుకు అగ్నిసంస్కారం చేశాడు. బాగాపీల్చి ముక్కుగుండా పొగవదలుతూ మరల చెప్పటం సాగించాడు—"పరి చయ్యం కావటానికి ఎక్కువరోజులు పట్టలేదు. మరుదినం మధ్యాహ్నం నేను క్రిందిహాల్లో కూర్చొని వుండగా, పదహారేళ్ళ కుర్రవాడొకడు షెల్లర్ సూటు వేసి, చంక పుస్తకాలు పెట్టుకొని—బడినుంచి తిరిగివస్తున్నాడు కాబోలు—రోడ్డుమీదుగా వెళ్లు తున్నాడు. కిటికీగుండా అతనిని చూచి చకితుడ నయ్యాను. నెత్తిమీద స్ట్రాహేట్ వుండటంవల్ల జుట్టు కనబడటంలేదు. కాని ముఖంమాత్రం అచ్చంగా నళినివలే వుంది! పిలిచాను. ఆతడు ఇంట్లోకి రాగానే చేయిపట్టుకొని దగ్గరకులాగి అడిగాను—"నీవు మా పడో నంబరు ఇంట్లోకాదూ వుండేది?"

కుర్రవాడు ఏమీ తొణకకుండా అన్నాడు— "ఔను. ఎందుకో చెప్పండి."

నేనుకాస్తె నవ్వి అన్నాను—"మేడమీద పాడే ఆవిడ—" ప్రశ్న. పూర్తిచేయటానికి సిగ్గుఅడ్డువచ్చింది. కుర్రవానిముఖం కందగడ్డ అయింది. అన్నాడు—

"అక్కయ్యా. మేము కవలలం." నేనుకొంచెం సాహసించి అన్నాను—"మీ అక్కయ్యతో చెప్పూ—ఆమెగానం నాకు చాలా బాగుంటుందని."

కుర్రవాడు తలవంచుకొని నవ్వుతూ అన్నాడు "అలాగే."

*   *   *

గానము విన్నతరువాత సంభాషణా, అటుతరువాత నాప్రేమనివేదనమూ, నళినికౌతుక హాస్యంతో నాప్రేమను గ్రహించడమూ, ఇత్యాది చొరవ గలిగించే విషయాలు ఒకవారంలో జరిగిపోయాయి. మధ్యాహ్నం నళిని కనపడేదికాదు.—నళినికి పిన్నో ఎవరో వున్నారట, ఆమె ఉదయంవచ్చి వంటా గింటా వండి మధ్యాహ్నంఅంతా ఇంట్లోనేవుండి సాయంత్రం వెళ్ళుతుందట. అందువల్లనే మధ్యాహ్నం మిద్దెమీదకు రావటానికి వీలుకావటంలేదని నళిని చెప్పింది. ఒక్క సాయంకాలముతప్ప, మాయిద్దరకూ, కలుసుకోవటానికి వీలుచిక్కేదికాదు. నేను ఉదయంమొదలుకొని సాయంకాలం వరకూ—దీర్ఘరోగి పథ్యంకోసం ఎదురుచూస్తున్నట్టుగా—చూచేవాణ్ణి. ఆప్రతీక్షలో ఎంత తీవ్రత వుందో చెప్పి నేను ఇప్పుడు మిమ్ములను నమ్మించలేను! పగలంతా మేడమీద పండుకొని, ఇంకో మేడమీది పదధ్వని వింటంకోసం చెవులు రిక్కించి వుంటం, చాకలి మాధాయి మా

రేడువృక్షంనుంచి కాయ క్రిందపడితే ఎగిరిపడిలేవటం, అదీ ఒకటీ రెండూ రోజులుకావు— నిండు అయిదు మాసాలు! ఇటువంటి సంగతులన్నీ అనుభవం మీాద తెలుసుకోవలసిందే కాని, చెప్పితే అర్ధంకావు.

ఈసమయంలోనే శశధరుడు దీర్ఘనిశ్వాసం ఒకటి విడిచాడు. వీళ్ళ ప్రక్క ఇంట్లో అద్దెకున్న ఒకావిడ కృపవలన, వీడు మూాడుసారులు బి. ఏ. తప్పాడని విన్నాను. శశధరునికి మళ్లీ రోగం తిరగబెట్టిందని గ్రహించాను. భవకాంతదా తన ప్రథమ ప్రేమాను భూతిని ఇలా రసవత్తరంగా చెప్పుకుపోతే, పాపం, శశధరుడు విపత్తులో పడతాడని యోచించి అన్నాను—"సమూవేశానికి ఇంకా ఎంత వ్యవధి వుంది, భవకాంతదా?"

భవకాంతదా సిగరెట్టును మండించ ప్రయత్నిస్తున్నట్టుగా పీల్చి అన్నాడు—"దగ్గరకు వచ్చేసింది, వినండి!—నేను మాటలతో ప్రేమను నివేదించటం, ఆమె గ్రహించటంతో నాకు తృప్తికలగలేదు. మంచి మంచి తినుబండారాలూ, ఫలాలూ, మిఠాయిలూ నేనెప్పుడూ ఒంటరిగా తినేవాడినికాను. నా వంతులో పన్నెండణాల భాగంతీసి రుమాలులో కట్టి యథాస్థానానికి విసిరివేసేవాడిని. నళిని అన్న ఒకరోజున అదె పైకంయిచ్చాడు.. నాకు బొత్తుగా యిష్టంలేక పోయినా—అతను సందేహిస్తాడన్న భయంతో— తీసుకున్నాను. కాని ఆసాయంత్రమే చక్కని జేబు

రుమాలులో కట్టి నళిని మీద్దైవెపుకు విసరి అన్నాను "మీ అన్న అద్దె పైకంయిచ్చి పోయాడు. ఇవి తీసుకొని నీదగ్గర అట్టేపెట్టుకో!"

నళిని కొంచెంసేపు అక్కడే స్తంభించిపోయి—ఏమి ఆలోచించుకొన్నదో—తర్వాత డబ్బు తీసుకొన్నది. ఈవిధంగా నాలుగు మాసాలు గడిచాయి. ఆఖరుకు ఒకరోజున— ఇప్పుడెందుకు ఆగోల — పోనివ్వండి.

కన్నాయీ శశధరుడూ ఆఁ, ఆఁ, అంటూ లేచారు. నేను అడిగాను—"మిగతాది కూడా పూర్తిచేయి భవకాంతదా!"

భవకాంతదా అత్యంత కరుణస్వరంతో చెప్పసాగాడు—"సరే!—ఒకరోజున ఉదయం గోలగా మాట్లాడటం విని హఠాత్తుగా నిద్రనుంచి లేచాను. గల్లీనిండా ఎర్రబుట్టలు! నళిని ఇంటికి సరిగ్గా ముందు అరడజను సార్జెంట్లు. క్రిందకు దిగివచ్చాను నళిని వుండే ఇంటి తలుపుకు తాళంవేసివుంది. ఇన్‌స్పెక్టరు అడిగాడు—''ఇది మీసొంత ఇల్లేకదూ?''

"ఆఁ. ఎందుకూ?"

"సర్చి చేయాలి."

సంగతేమిటో నాకు అర్థంకాలేదు. అప్పుడు నాకు పంథొమ్మిదోయేడు— పోలీసులను చూస్తే కొంచెం భయంకూడా వుండేది. ఇక విధిలేక అన్నాను—"చేయండి."

ఇటు నళిని ఇంట్లోవుండి పోతుందేమోనని భగవంతుని ప్రార్థించసాగాను. తాళం పగలగొట్టి ఇన్స్పెక్టరు లోన ప్రవేశించాడు. ఇల్లు కాళీ—ఎవ్వరూ లేరు ! పైపుదగ్గర మాత్రం నాలుగైదు పగిలిపోయిన కుండలూ, పిడతలూ పడివున్నై.

ఇన్స్పెక్టరు నావైపు తిరిగి అడిగాడు— "వీళ్ళు ఎక్కడికి వెళ్ళారు ?"

నా ముఖం వాడిపోయింది. అన్నాను—"ఎవరూ?"

"నీరద ఖాస్తగీర్, వినోద చౌధరీ ?"

ఆశ్చర్యంతో అన్నాను—"వారిని ఎరగనే !"

ఇన్స్పెక్టరూ తీవ్రంగా నా వంకచూచి అన్నాడు—"ఇల్లు మీదీ—"

"మా ఇంట్లో అద్దెకు వున్నాయన పేరు మణిమోహన చౌధరి."

"ఇంట్లో ఎంతమంది వుండేవారు ?"

అనాయాసంగా అబద్ధం చెప్పాను—"ఒక్కరే !"

తర్వాత సి. ఐ. డి. ఆఫీసుకు వెళ్ళవలసి వచ్చింది. దొర నన్ను ఎంత క్రాసుచేసినా నా నోటినుంచి నళిని పేరు బయటికి లాగలేక పోయాడు.

కన్నాయి అడిగాడు— "ఆ నీరద ఖాస్తగీర్ ఏమయ్యాడు ?"

శశధరుడు వాణ్ణి బెదరిస్తూ అన్నాడు—" నోరు మూయ్యి ! నీ కుంటిప్రశ్న లెందుకూ మధ్యని?— మీరు చెప్పండి, భవకాంతదా !"

భవకాంతదా మరల చెప్పనారంభించాడు.—"ఆ పగలు నేను పడ్డబాధ చెప్పతరముకాదు ! నళిని ఏమయిపోయిందోననే చింతతో ఆలోచిస్తూ ఆలోచిస్తూ అలానే నిద్రపోయాను. దీపాలు పెట్టేవేళకు మెలకువవచ్చింది. కళ్లు తెరవగానే టేబిలుమీద పెద్ద కవరు ఒకటి పడివుండటంచూచాను. తెరిస్తినిగదా— నళిని వ్రాసింది! ఉత్తరం చదవకుండానే హృదయానికి హత్తుకొని నిట్టూర్చి— రక్షించావు భగవంతుడా అనుకున్నాను.

తర్వాత దీపంవెలిగించి ఉత్తరంచదువ మొదలెట్టాను. పెద్దపెద్ద అయిదు చాకపు కాగితాలమీద వ్రాసివుంది. మొదటి నాలుగు కాగితాలు చదువుతూవుండగా అయిదారుసార్లయినా కళ్ళు తుడుచుకోవలసివచ్చింది. నళినికి నేనుచూపిన ప్రేమను వర్ణిస్తూ పదిపన్నెండుచోట్ల నాకు ధన్యవాదాలు అర్పించింది. ఉత్తరాన్ని రెండు మూడు సారులు—పోసీండి! ఆఖరుపుటమీద దృష్టిపడగానే చకితుడనయాను. ఇది సంభవమేనా—? నళిని—? ఇక ఆలోచించలేక పోయాను.—తలతిరిగి అచేతనుడనై పడిపోయాను.

కన్నాయీ శశధరుడూ ఏకకంఠంతో చీత్కారం చేశారు—"ఆఖరుపేజీలో ఏముంది?"

"నోటితో చెప్పలేను. జీవితంలో ఎప్పుడైనా అక్కరకు వస్తుందని ఆపేజీని అట్టేపెట్టాను. మీరే

చదువుకోండి!" అని భవకాంతదా డ్రాయరు సొరుగు తీసి ప్రేములోకట్టి పుస్తకాగితాన్ని యిచ్చాడు.

శశధరుడు చదవసాగాడు. 'కాని ఒక్క సంగతి చెప్పలేకపోయాను. మీ అగాధమైన ప్రేమ మీ చూపుల్లోనే గ్రహించాను. అందుచేతనే తమను కొంచెం మేల్కొలపాలని ఇలా చేశాను. మీరు చాలా అమాయకులు. మనిషిని మీరు బొత్తుగా గుర్తించలేరు!—నేను ఆలీపూరు దోపిడి కేసులో పరారు ముద్దాయిని. నా వెనక సి. ఐ. డీ., లు ఎల్లప్పుడూ తిరుగుతూ వుంటారు.— లేకపోతే స్వయంగా వచ్చి నా నోటితోనే చెప్పేవాడిని. నేను పురుషుణ్ణి—మీరు పుస్తకాలు చంకను పెట్టుకొని పోతూన్న కుర్రవాడిని చూస్తిరే, అతను నా సోదరుడు కాడు—నేనే! పోలీసుల కళ్ళు కప్పటానికి ఆడవేషం వేసుకొని ఇంట్లో వుండేవాడిని. ఉదయం ఆంగ్లో ఇండియనుల వేషం వేసుకొని కాన్వెంటుస్కూలు వైపుకు వెళ్ళేవాణ్ణి—అందువల్లనే మీరు నన్నెప్పుడూ మధ్యాహ్నం చూడలేక పోయారు. ఇప్పటికీ చింతించవలసిన విషయ మేమీ లేదు! బ్రతికివుంటే ఎప్పుడో ఒకమాటు మిమ్ము తప్పకుండా చూస్తాను. అయినా ఒక మాట— నిజమైన మాట— చెప్తున్నాను. మిమ్ములను చూచిన తర్వాత నేను స్త్రీనై పుట్టినా నా కేఆటంకమూ లేదని అనిపించింది.'

శశధరుడు ఉత్తరం చదివి ఒక దీర్ఘ నిశ్వాసం

విడిచి అన్నాడు—"ట్రాజెడీ!"

కన్నాయి చిరునవ్వు నవ్వి అన్నాడు—"చాలా గమ్మత్తుగా వుందే!"

"తర్వాత ఏంచేశారు?" నే నడిగాను.

భవకాంతదా అన్నాడు—"ఏది చేయదగు ఉచితమో, అంటే ఏది చేసుకోకపోతే జరగదో అదే—నివాహం! నళినిని మర్చిపోవటంకోసం బాగ్‌బజారులో వుండే ముఖర్జీల కన్య విధుముఖిని శరణుజొచ్చాను! పాపం ఆవిడా మరో సంవత్సరమే అనంతశయనం ఎక్కింది. ఈ సంగతి మీకు కూడా తెలుసుగా. తర్వాత విధుముఖిని మరచిపోవటానికి భవానీ పూర్‌లో వుండే షులతిని."

"నీవేమన్నా చెప్పు భవకాంతదా! మాలతి నగిన్నె చనిపోయాక మూడోసారి పెళ్ళి చేసుకోవడం బాగుండలేదు." నేను అన్నాను.

భవకాందా అన్నాడు—"మరో ఉపాయం లేదు భాయీ! ప్రేమ ఒక నిషా అని ఇదివరకే చెప్పాను కదూ? ఇక వివాహముకూడా ఒక ద్రవ్యదోషము—ఒకసారి గనుక అభ్యాసం అయేటట్లయితే, దాన్ని వదిలించుకునేటందుకు ఉపాయం లేదు!—ఉపాయం లేదు!!—లేదు!!!"

తర్వాత వెనకవైపున తెరచివున్న దరవాజావంక చూచి భవకాంతదా తారస్వరంలో కేకవేశాడు—"ఇదిగో! నాలుగు కప్పులు టీ పంపించూ!"

యువకార్యాలయు ప్రచురణాలు.

1. కారుణ్యం

కొడవటిగంటి కుటుంబరావు

2. పాపం!!!

గుడిపాటి వెంకటచలం

3. "రూమ్ టు లెట్"

పిల్లలమఱ్ఱి బాలకృష్ణశాస్త్రి

4. కాంతం కైఫీయతు

మునిమాణిక్యం నరసింహారావు

5. స్వగతం

కొడవటిగంటి కుటుంబరావు

6. కలిక

బొడ్డు బాపిరాజు

7. బ్రాహ్మణీకం

గుడిపాటి వెంకటచలం

(అచ్చులో ఉంది)

యువ కార్యాలయ ప్రచురణాలను గురించి

అభిప్రాయాలు

ప్రచురణాలు

"ఒకే సారి ఒక్క గంటలో చదవడానికి వీలుగా మళ్లీ మళ్లీ చదవాలని బుద్ధి పుట్టించే కథలను, పావలా ఖరీదుకే అచ్చువేయించి యిస్తూ వున్న యువ కార్యాలయంవారు, ఆంధ్రపాఠకుల కృతజ్ఞతకు పాత్రులు."

—ప్రజామిత్ర

1. కారుణ్యం

"......The stories are well written and reveal considerable mastery of techniqe......"

—The Hindu

2. పాపం

"తెలుగు వాఙ్మయం అభివృద్ధి చెందాలని ఆశ పెట్టుకున్న ప్రతి ఆంధ్రుడూ వెంకటచలం గారి 'పాపం!!!' అన్న కథల సంపుటి చదవకతీరదు."

—భారతి

3. రూ పా టు లె ట్

"ఈ పుస్తకములో ఉన్న రవు కధలున్నూ అవు రత్నాలు."

—ప్రజామిత్ర

4. కాంతం కైఫీయతు

"మునిమాణిక్యంగారి రచనలు సజీవమైనవి."

—భారతి

5. స్వగతం

"మునిమాణిక్యంగారి హాస్యపూరితాలైన రచనలను చదివి ఆనందించని ఆంధ్రుడు ఉండడు."

—ప్రజామిత్ర